ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

**

గురువారం, 1 మార్చి, 2001
వాల్యూం -- II నంబరు -- 6
శకసంవత్సరము - 1922, ఫాల్గుణ -10

THURSDAY, THE 1st MARCH, 2001
VOL-- II No. 6
10 - PHALGUN , 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము ః పన్నెండవ రోజు )

# గురువారము, 1మార్చి, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
7. ప్రభుత్వ బిల్లులు
   1. 2001 ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనములు (రెండవ సవరణ) బిల్లు
   2. 2001 ఆంధ్ర ప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

ప్రపంచ బ్యాంకు మరియు నాబార్డు నిధులతో చేపట్టిన రాష్ట్ర రహదారులు జాతీయ రహదారులు వేయడంలో ఆవకతవకలను గురించి

9. సభా కార్యక్రమము

10. 2001 – 2002 సం. నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం.XXXVIII – వ్యవసాయం
అభ్యర్థన నెం.XXXIX – ఉద్యానవనములు
అభ్యర్థన నెం.XLIV – అడవులు
అభ్యర్థన నెం.LIV – పౌరసరఫరాలు
అభ్యర్థన నెం.XLIII – సహకారం
అభ్యర్థన నెం.XL – పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి
అభ్యర్థన నెం.XLI – మత్స్యాగారములు (ప్రతిపాదించబడినవి)

--------

## సభాకార్యక్రమము
## వాయిదాతీర్మానముల అనుమతి గురించి

**శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి (బాల్కొండ)** : అధ్యక్షా, బడ్జెట్ పెట్టారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మేయాలని చూస్తున్నారు.

**శ్రీ నోముల నరసింహయ్య (నక్రేకల్)** : మేడమ్ స్పీకర్, ప్రభుత్వ ఆస్తులను అమ్మేస్తున్నారు. కనీసం ప్రజల ఆస్తులనైనా అమ్మకుండా వదిలేస్తారా? చరిత్రాత్మకమైన, ప్రాచీన కట్టడాలను, సంస్థలను, ఫ్యాక్టరీలను అన్నింటినీ అమ్మేయాలని చూస్తున్నారు. ఇలా చేస్తే ఎలా అధ్యక్షా?

**శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి**: మేడమ్ స్పీకర్, హెరిటేజ్ ఇండస్ట్రీ ఐనటువంటి, దేశంలోనే పెద్దదైనటువంటి నిజామ్ సుగర్స్‌ను అమ్మేస్తున్నారు.

**శ్రీ ఎస్.రఘువీరా రెడ్డి (మడకశిర)** : ఇలా ఒక్కొక్కటి అమ్మేస్తుంటే ఎలా మేడమ్?ఇందుకేనా ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది?

**డా. పి. శంకర రావు (షాద్‌నగర్)** : ముషీరాబాదు జైలును అమ్మేస్తున్నారు.అసెంబ్లీని, సెక్రటేరియట్‌ను కూడా అమ్మేస్తారా అధ్యక్షా?

(అధికార సభ్యుల నుండి అభ్యంతరాలు )

**జె.సి.దివాకర రెడ్డి (తాడిపత్రి) :** ఇలా ప్రభుత్వ ఆస్తులను ఒక్కొక్కటి అమ్మేసుకుంటూ పోతే ఎలా అధ్యక్షా?

**శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః** ప్రజాస్వామ్యాన్ని కూడా అమ్మేస్తారా? చూస్తూవుంటే పార్లమెంటరీ పార్ట్నర్‌షిప్ సమిట్‌ను కూడా ఇదే అసెంబ్లీలో జరుపుతారేమో మేడమ్.

**మేడమ్ స్పీకర్ః** దయచేసి అందరూ కూర్చోండి. క్వశ్చన్ నెం .1641, మినిస్టర్ ఫర్ -------

**శ్రీ నోముల నరసింహయ్యః** మేడమ్ స్పీకర్, మేము అడ్జర్న్‌మెట్ మోషన్స్ ఇచ్చాము. కనీసం వాటిని అలౌ చేశారో డిజలౌ చేశారో కూడా చెప్పకుండా క్వశ్చన్ అవర్ తీసుకుంటే ఎలా మేడమ్?

**మేడమ్ స్పీకర్ః** చూడండి, ఎనిమిదిన్నరకు కరెక్ట్‌గా క్వశ్చన్ అవర్ తీసుకోబడుతుంది.

**శ్రీ జె.సి.దివాకర రెడ్డిః** ఈ ప్రభుత్వానికి ఏమి అన్నా ఏమీ లేవు. ఏమన్నా చీమకుట్టినట్లు కూడా ఉండదు కాబట్టి అందరం కూర్చుందాము ( అంటూ కాంగ్రెస్ సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చున్నారు)

(అధికార సభ్యుల నుండి అంతరాయం)

**శ్రీ నోముల నరసింహయ్యః** మేమిచ్చిన అడ్జర్న్‌మెట్ మోషన్ల గురించి చెప్పండి మేడమ్. అలౌ చేశారా, డిజలౌ చేశారా? ఏదో ఒకటి చెప్పాలి కదా.

**మేడమ్ స్పీకర్ః** మీరంతా నన్ను చెప్పనిస్తేనా? అవకాశమిస్తే కదా చెప్పడానికి.మీ పంథా మీది. అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసులిచ్చారు. వేగ్‌గా ఇస్తే చదవడానికి కూడా లేదు. స్పెసిఫిక్‌గా ఇచ్చినట్లయితేనే చదవడం జరుగుతుంది.

First Adjournment Motion Notice given notice of by Sri Y. S. Rajasekhar Reddy and others regarding selling away of Nizam Sugar Factory and also other Government properties in the State and

Second Adjournment Notice given notice of by Sri N. Narsimhaiah and others regarding selling away of Government properties without considering the value, without examining and without any vision for which the public are very much agitating.

Both the Adjournment Motion Notices are disallowed.

Now let us go to the Question Hour.

**SRI K.R. SURESH REDDY**: Madam Speaker, it is a very important subject and it needs the immediate attention of the Government.
ఉ 8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మున్సిఫ్ కోర్టులను నెలకొల్పుట

**ప్రశ్న నెం .101(1641-డబ్ల్యు)**

సర్వశ్రీ సంకినేని వెంకటేశ్వరరావు (తుంగతుర్తి) , పి.రాములు (అచ్చంపేట), డి.ఉమామహేశ్వరరావు (నందిగామ) , కె.దేవేందర్‌రావు (కరీంనగర్) , కొండబాల కోటేశ్వరరావు (మధిర) ః గౌరవనీయులైన న్యాయ, కోర్టులు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) హైకోర్టు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు సిఫారసు చేసిన మున్సిఫ్ కోర్టులకుగాను ప్రభుత్వం వద్ద ఎన్ని మున్సిఫ్ కోర్టులు పెండింగులో వున్నాయి?

ఆ) తగినన్ని మున్సిఫ్ కోర్టులు లేనందువల్ల గత పది సంవత్సరాల నుండి అనేక కేసులు పెండింగులో వున్న విషయం వాస్తవమేనా?

ఇ) నల్గొండ జిల్లా, తుంగతుర్తిలో మున్సిఫ్ కోర్టును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా పెండింగులో వున్న విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, పెండింగులో వున్న మున్సిఫ్ కోర్టులను ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

**న్యాయ, కోర్టులు శాఖ మంత్రి(శ్రీ పి.చంద్రశేఖర్)ః**

అ) అవునండీ. 79 జూనియరు సివిలు జడ్జీల కోర్టులను(జిల్లా మున్సిఫ్ కోర్టులు) ఏర్పాటు చేసేందుకోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చేసిన సిఫారసుల పరిశీలన రాష్ట్రప్రభుత్వం వద్ద పెండింగులో వుంది.

ఆ) లేదండీ . 31.12.1999 తేదీ నాటికి 4687 సివిలు, క్రిమినలు కేసులు మాత్రమే జూనియరు సివిలు జడ్జీల కోర్టులు (జిల్లా మున్సిఫ్ కోర్టులు) వద్ద గత పది సంవత్సరాల నుంచి పెండింగులో వున్నాయి.

ఇ) అవునండీ. నల్గొండ జిల్లా, తుంగతుర్తి వద్ద ఒక జూనియరు సివిలు జడ్జీ కోర్టు(జిల్లా మున్సిఫ్ కోర్టు)ను ఏర్పాటు చేసే ప్రతిపాదన పెండింగులో వున్నది. ఈ విషయంలో తమ అభిప్రాయాలనుం తెలియజేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టును కోరడమైనది. ఈవిషయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పరిశీలనలో వుంది.

ఈ) రాష్ట్ర ప్రభుత్వం వద్ద పరిశీలన పెండింగులో వున్న జూనియరు సివిలు జడ్జీల కోర్టులు (జిల్లా మున్సిఫ్ కోర్టులు) ఏర్పాటు చేసేందుకు ఎంత సమయం పడుతుందో తెలియజేయడం సాధ్యపడదు.

శ్రీ యస్. వెంకటేశ్వరరావుః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు. తుంగతుర్తి నియోజకవర్గానికి 60కి.మీ. దూరంలో గల సూర్యాపేటలో ఒక మున్సిఫ్ కోర్టు వుంది. వెళ్లడానికి మున్సిఫ్ కోర్టు దూరంగా వుండడమే కాకుండా, అక్కడ అనేక కేసులు సంవత్సరాల కొద్దీ పెండింగులో వున్నందున తుంగతుర్తిలో మున్సిఫ్ కోర్టును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వపరంగా ప్రతిపాదనలు పంపడం జరిగింది. తుంగతుర్తిలో మున్సిఫ్ కోర్టు కోసం బిల్డింగ్, స్థలం కూడా చూడడం జరిగింది. ఈవిషయం న్యాయశాఖామంత్రిద్వారా ఫైనాన్స్ డిపార్టుమెంటుకు పంపిస్తే, అది ఇప్పటివరకు ఫైనాన్స్ డిపార్టుమెంటు వద్ద పెండింగులో వున్న మాట వాస్తవమా? ఎప్పటిలోగా తుంగతుర్తిలో మున్సిఫ్ కోర్టును ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారు? మంత్రిగారు సమాధానం చెబుతూ, ప్రభుత్వం వద్ద పరిశీలనలో పెండింగులో వున్న జిల్లా మున్సిఫ్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు ఎంత సమయం పడుతుందో చెప్పడం సాధ్యం కాదని చెప్పారు, అది సమంజసం కాదు. వీలైనంత త్వరలో తుంగతుర్తిలో మున్సిఫ్ కోర్టును ఏర్పాటు చేయాలని మీద్వారా న్యాయ శాఖా మంత్రిని కోరుతున్నాను.

**శ్రీ పి.చంద్రశేఖర్:** అధ్యక్షా, కొత్త కోర్టులు ఏర్పాటు చేయాలంటే హైకోర్టు అనుమతి అవసరం. వారు ఒప్పుకున్న తర్వాత, మన ఫైనాన్షియల్ పొజిషన్ చూసుకుని కోర్టులను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**శ్రీ యస్. వెంకటేశ్వరరావు:** మంత్రిగారూ, హైకోర్టు వారు ఒప్పుకోవడం జరిగింది.

**శ్రీ పి.చంద్రశేఖర్:** ఆవిషయం మా దృష్టికి రాలేదు.

**శ్రీ పి.రాములు:** అధ్యక్షా, మన రాష్ట్రంలో మొత్తం ఎన్ని మున్సిఫ్ కోర్టులున్నాయి? 79 మున్సిఫ్ కోర్టులను మంజూరుచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని మంత్రిగారు చెప్పారు. అయితే ఈ మున్సిఫ కోర్టులను ఏ ప్రాతిపదికన మంజూరు చేస్తున్నారు? కేసుల సంఖ్యను బట్టి మంజూరు చేస్తున్నారా? లేక జనాభా ప్రాతిపదికన ఇస్తున్నారా? దయచేసి మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను. అదేవిధంగా అవసరమైనన్ని కోర్టులు లేని కారణంగా కేసుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్నటువంటి విషయం వాస్తవమా? కాదా? వాస్తవం అయినచో, ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో గౌరవ మంత్రివర్యులు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ పి. చంద్రశేఖర్:** అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం 434 మున్సిఫ్ కోర్టులున్నాయి. కేసులు పెండింగులో వుండడానికి కోర్టులు ఒక్కటే కారణం కాదు. క్లైయింట్స్, అడ్వకేట్స్ కూడా సహకరించాలి. చాలావరకు కేసులు పెండింగులో వున్నాయి గనుక కోర్టుల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. కోర్టుల ఏర్పాటు అన్నది కేసులను బట్టి, వాటి స్వరూపాలను బట్టి, తర్వాత హైకోర్టు కాన్‌సెంటుతో జరుగుతుంది.

**శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) :** అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, 79 జిల్లా మున్సిఫ్ కోర్టుల ఏర్పాటు విషయం ప్రభుత్వం వద్ద పెండింగులో వుందని చెప్పారు. ఇవి ఏ ఏ ప్రాంతాలకు సంబంధించి వున్నాయి? వాటిని ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తారు? శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం, పొందూరు లలో మున్సిఫ్ కోర్టులను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఇంతకు ముందు ఉన్నాయి. 79 జిల్లా మున్సిఫ్ కోర్టులో ఈరెండు కూడా వున్నాయా? లేవా? లేకపోతే ఏర్పాటు చేస్తారా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ డి. ఉమామహేశ్వరరావు:** అధ్యక్షా, ఈ జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టుల్లో 30శాతం వరకు సెక్షన్ 498-ఎ ఐపిసి(భార్యాభర్తల వివాదాలు) కి సంబంధించినవే. సెక్షన్ 320 సిఆర్.పి.సి. కి కొన్ని చిన్నచిన్న అమెండ్‌మెంట్స్ స్టేట్ గవర్నమెంట్ చేయగలిగితే ఇటువంటి కేసులను త్వరగా పరిష్కారం చేయడానికి అవకాశం వుంటుంది. అదేవిధంగా చెక్ బౌన్సెస్‌కు సంబంధించి సెక్షన్ 138 విషయంలో కూడా రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సవరణలకై ప్రతిపాదనలు చేస్తుందా? 79జిల్లా మున్సిఫ్ కోర్టులలో, కృష్ణా జిల్లాలో ఎక్కడెక్కడ ప్రతిపాదనలు ఉన్నాయో చెప్పాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎ. విఠల్‌రెడ్డి (రామాయంపేట) : అధ్యక్షా, మాదగ్గర రామాయంపేటలో ఒక మున్సిఫ్ కోర్టు ఆరు సంవత్సరాల క్రితం శాంక్షన్ అయినట్లు చెప్పడం జరిగింది. దానికి హైకోర్టు క్లియరెన్స్ కూడా ఇచ్చింది. నిధులు లేని కారణంగా ప్రభుత్వం ఆ పనిని టేకప్ చేయడం లేదనే మాట మాకు తెలిసింది. ఎప్పటిలోగా నిధులు సమకూర్చి మా దగ్గర మున్సిఫ్ కోర్టును ఓపెన్ చేస్తారు? మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) :  అధ్యక్షా,  జస్టిస్ డిలే అయితే చాలా ప్రమాదం .  ఇటువంటి పరిస్థితుల్లో టెంపొరరీ కోర్టులను ఎస్టాబ్లిష్ చేయండని ఇటీవల 11వ ఫైనాన్స్ కమిషన్ నుంచి  ఒక ప్రతిపాదన వచ్చింది.  సెంట్రల్ గవర్నమెంట్ వారు కూడా దీనికి సహకరిస్తామన్నారు. ఎక్కడైనా సరే  కోర్టులు లేని చోట్ల  టెంపరరీ కోర్టులను ఏర్పాటు చేసి, దాన్ని ఇంప్లిమెంటు చేయడానికి ప్రభుత్వం పయత్నం చేస్తుందా?  ఇటీవల లోక్ అదాలత్ అనే ఒక మంచి జుడీషియల్  ఇన్‌స్టిట్యూషన్‌ను పెట్టారు. దీని వల్ల డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జీలు కూడా గ్రామాలకు వెళుతున్నారు,  అక్కడ కేసులను పరిశీలించి పార్టీలను కాంప్రొమైజ్ చేస్తున్నారు. ఇది చాలా మంచి ప్రక్రియ . కావున  ఈ డైరెక్షన్‌లో  ఎక్కువ చర్యలు తీసుకుంటారా?   కోర్టులపై నమ్మకం పెరగాలంటే కేసులు సత్వరమే పరిష్కారం కావలసిన అవసరం వుంది.  ఈ డైరెక్షన్‌లో చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తారా?  ఈవిషయానికి సంబంధించి సెంట్రల్ గవర్నమెంటు మీద ఏమైనా ప్రెజర్స్ తీసుకొస్తారా?  దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:  అధ్యక్షా, మొతం మున్సిఫ్ కోర్టుల్లో ఎంతమంది ఎపిపిఓ లున్నారు?  వీరి సంఖ్య తక్కువగా వున్నందు వల్ల  నేరస్తులకు సంబంధించి తగినటువంటి తీర్పులు రాకుండా వున్నటువంటి  విషయం వాస్తవమా? ఈవిషయం గురించి మంత్రిగారు  క్లియర్‌గా చెప్పవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

శ్రీ మాతంగి నర్సయ్య (మైడారం) :  అధ్యక్షా, ఇదే ప్రశ్నను నేను ఇంతకు ముందు కూడా వేశాను .  కాని నాకు అవకాశం రాలేదు.  ఇప్పుడు అవకాశం ఇస్తున్నందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.   నా మైడారం నియోజకవర్గానిది ఒక డిఫరెంట్ కేసు.  మాదంతా పారిశ్రామిక ప్రాంతం, ఆ ప్రాంతంలో నాలుగైదు లక్షల మంది కార్మికులుంటారు.   కరీంనగర్ జిల్లాలోని ఎస్.సి. రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో  నా నియోజకవర్గం అతి పెద్దది.  ఇక్కడ సుమారు 2.60 లక్షల వోటర్లు వుంటారు. మాకు మున్సిఫ్ కోర్టు కావాలని చాలా రోజుల నుంచి నేను ప్రయత్నం చేస్తుంటే, మంత్రిగారు  వస్తుంది, వస్తుందని అంటున్నారు. మంథని-గోదావరిఖనికి సంబంధించి అక్కడ ఒక మోబైల్ కోర్టు వుంది.   మంథనిలో రెండు కోర్టులున్నాయి, పెద్దపల్లిలో రెండు కోర్టులున్నాయి, అక్కడికి పది కిలోమీటర్ల దూరంలో గల సుల్తానాబాదులో ఒక కోర్టు వుంది .  కాని మా ఎస్.సి. రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో  ఒక్క కోర్టు కూడా లేదు.  రామగుండం మున్సిపాలిటీలో వుండే కేవలం  నాలుగువేల కేసుల కోసం మంథనికి, పెద్దపల్లికి పోవలసి వస్తోంది.   కేసులకు సంబంధించి కార్మికులు డ్యూటీలను వదలి పెట్టి అక్కడి పోవలసి వస్తుండడం వల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గుతోంది, దాని మూలంగా రాష్ట్రానికి నష్టం కలుగుతోంది.   మన సింగరేణి కాలరీస్ వారు కోర్టు బిల్డింగు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు.
ఉ. 8.50

అక్కడ సింగరేణి వాళ్లు  కోర్టు బిల్డింగు, ఫర్నిచర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.  మొబైల్‌కోర్టును షిఫ్ట్ చేయడంతోపాటు, ఒకటి, రెండు పోస్టులు  ఎక్కువ కావడానికి ప్రభుత్వం  ఎంతో భారం అవుతుందని ఇవ్వడం లేదు.  ఒక్క రెండు పోస్టులు ఎక్కువ చేసి, మొబైల్ కోర్టును పర్మినెంట్ మున్సిఫ్ కోర్టు చేస్తే బాగుంటుంది.  దీని గురించి మంత్రిగారికి కూడా తెలుసు.  మంత్రిగారు చేస్తాం, చేస్తాం అంటున్నారు.  దాదాపు ఐదు సంవత్సరాలనుంచి జరగడం లేదు.  దీనిని ఎప్పుడు చేస్తారు?  ఎంత త్వరగా చేస్తే అక్కడ కార్మికులకు లాభం చేసిన వారవుతారు.

శ్రీ పి.చంద్రశేఖర్: గద్దె బాబురావుగారు అడిగినట్లుగా  శ్రీకాకుళం జిల్లాలో నాలుగు చోట్ల మున్సిఫ్ కోర్టులు ప్రతిపాదనలో ఉన్నాయి.అవి హైకోర్టు పరిశీలనలో ఉన్నాయి.  అలాగే రమణగారు అడిగారు.  సెక్షన్ 438 ఐపిసి, 320 ఐపిసి  క్రింద అడగడం జరిగింది.  అది ఆల్‌రెడీ కేంద్రానికి ప్రపోజల్ పంపించాము. మ్యారేజ్ అఫెన్స్, డౌరీ అఫెన్స్ కేసుల గురించి  కాంపౌండబుల్ చేయమని అడిగారు.  కేంద్రం నుండి ప్రెసిడెంట్‌గారి కాన్‌సెంట్ వచ్చిన తరువాత చేంజ్ అవుతుంది.  దానిలో ఇబ్బంది లేదు.

విఠల్ రెడ్డిగారు రామాయం పేట కోర్టు విషయంలో అడిగారు. అది కూడా ప్రపోజల్ పెండింగ్‌లో ఉంది. 79 కోర్టులు హైకోర్టు పరిశీలనలో ఉన్నాయి. అది వచ్చిన తరువాత చేయడం జరుగుతుంది. అప్పల సూర్యనారాయణగారు స్పీడీ డిస్పోజల్ గురించి చెప్పారు. మున్సిఫ్‌కోర్టుకు సంబంధించి 11వ ఫైనాన్సు కమిషన్ పర్వ్యూలో లేదు. సెషన్స్ కోర్టు , సబ్ కోర్ట్సు వరకు మాత్రమే ఉంది. దాని గురించి ఏప్రిల్‌లో మొదలవుతుంది. మన రాష్ట్రానికి రు.86 కోట్లు కొత్తగా శాంక్షన్ ఇచ్చారు. లోక్ అదాలత్ జరుగుతుంది. దీని ద్వారా కేసులు జరుగుతున్నాయి. దీనిలో ఇబ్బంది లేదు. నోముల నర్సింహయ్యగారు ఎపిపిఒల గురించి అడిగారు. 62 ఎపిపిఒ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 434 కోర్టులున్నాయి. వాటిని త్వరగా ఫిలప్ చేయాలని చూస్తున్నాము. మాతంగి నర్సయగారు అడిగిన ప్రశ్నకు మొన్ననే సమాధానం చెప్పారు, అప్పుడు వారు సభలో లేరు. మంతెనలో ఇది మొబైల్ కోర్టు క్రిమినల్ కేసులు చూస్తుంది. వీరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు గురించి అడిగారు. అంటే అక్కడ సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు చూడవలసిన అవసరం ఉంది. దానికి సంబంధించి హైకోర్టుకు ప్రపోజల్ వ్రాయగా, సివిల్ కోర్ట్సుకు సంబంధించిన స్టాఫ్‌ను ఇస్తే కోర్టు పెట్టటానికి ఒప్పుకుంటామని అన్నారు. దాని గురించి డిస్కస్ చేస్తున్నాము. ప్రస్తుతానికి క్రిమినల్ కోర్టు రన్ చేయమని అన్నాము. దానికి సంబంధించి ప్రపోజల్ రాగానే చేస్తామని తెలియచేస్తున్నాము.

## నెల్లూరు జిల్లా, వెంకటగిరి నియోజకవర్గంలో లింకు రోడ్లు వేయుట

ప్రశ్న నెం .102(1668)

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి (వెంకటగిరి) : గౌరవనీయులైన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. నెల్లూరు జిల్లా, వెంకటగిరి నియోజకవర్గం, వెంకటగిరి మండలంలోని యాతలూరు నుండి కమ్మపల్లి గ్రామం వరకు, కమ్మపల్లి నుండి పాంజం గ్రామం, చింతగుంట గ్రామం, తీర్థంపాడు రోడ్డు వరకు లింకు రోడ్లను వేసే ప్రతిపాదనలు ఏవైన ప్రభుత్వం వద్ద ఉన్నాయా?

ఆ. అయితే ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉంది? ఆ పనిని ఎప్పుడు చేపట్టి పూర్తి చేస్తారు?

**పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ పి.శ్రీనివాసరెడ్డి)**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: అధ్యక్షా, మంత్రిగారు ఈ ప్రపోజల్స్ ఏమైనా ఉన్నాయా అంటే లేదని సమాధానం చెప్పారు. ఇటీవల నాలుగు రోజుల క్రితం నా నియోజక వర్గంలో వేరొక మండలం గురించి మెన్షన్ చేయడం జరిగింది. లింకు రోడ్లు ఎంత అవసరమో అందరికి తెలుసు. సామాన్య ప్రజలకు రహదారి సౌకర్యం కావాలని, వాటి అవసరం ఎంత ఉందో అందరికీ తెలిసిన విషయం . అందుకని మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలు తెస్తున్నాను. వెంకటగిరి, నాయుడుపేట రోడ్డు తొమ్మిదవ కిలోమీటరు నుంచి పాంజ౦ , కమ్మపల్లి వరకు మట్టి రోడ్డు ఉంది. ఈ రెండు గ్రామాల పరిధిలో ప్రవహించే తెలుగుగంగ కాలువపై బ్రిడ్జ్ నిర్మించబడి ఉంది. కాని కమ్మపల్లి నుంచి వయా యాతలూరు, కె.ఉప్పరపల్లి వరకు అసలు రోడ్ ఫార్మేషన్ అనేది లేదు. వీటి మధ్య దూరం రెండు కిలోమీటర్లు . కాబట్టి దీనికి దారి లేకపోవడం వల్ల ప్రజలందరూ చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ రెండు కిలోమీటర్లు రోడ్డు వేసినట్లయితే కె.ఉప్పరపల్లి నుండి కలవలపూడి, చిన్నపురెడ్డిపల్లి గ్రామాలను కలుపుతూ ఏర్పరచబడ్డ కాళహస్తి, తిరుపతి రోడ్డుతో లింకు రోడ్డు ఏర్పడుతుంది. మెయిన్ రోడ్డుతో చిన్న చిన్న గ్రామాలకు లింకు ఏర్పడుతుంది. దీని ఫలితంగా

కమ్మపల్లి, యాతలూరు, పాంజం ప్రజలు వెంకటగిరి, కాళహస్తి, తిరుపతి, నాయుడుపేట గ్రామాలకు వెళ్లేందుకు చాలా సౌకర్యంగా ఉంటుందని తెలియచేస్తున్నాను. ఇవి చిన్న చిన్న లింకు రోడ్సు అందువల్ల స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. చింతగుంట జనాభా వెయ్యివరకు ఉంటుంది. ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు. తీర్థంపాడు రోడ్డు నుండి మూడు కిలోమీటర్లు దూరం ఉంది. రోడ్డు ఏర్పాటు చేస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుందని, పోయినసారి ఈ లింక్ రోడ్సు గురించి అడిగినప్పుడు ప్రపోజల్స్ లేవన్నారు. ప్రపోజల్స్ పంపిస్తే చూస్తామన్నారు. కాని జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. జవాబు కాని, అకనాలెడ్జ్‌మెంట్‌కాని లేదు. మంత్రిగారు మంచి మనస్సుతో చూస్తామనకుండా, చేస్తామని మాట ఇస్తే మా ప్రజలు అందరూ సంతోషిస్తారు. కాబట్టి మంత్రిగారిని మంచి సమాధానం చెప్పమని కోరుకుంటున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డిః వెంకటగిరి నియోజక వర్గ ంలోని వెంకటగిరి మండలం యొక్క సమస్య. గౌరవసభ్యురాలు చెప్పినట్లుగా యాతలూరు గ్రామానికి తొమ్మిది కిలోమీటర్లు ఆర్ అండ్ బి రోడ్డు ఉంది. యాతలూరు నుంచి కమ్మపల్లికి లింక్ రోడ్డు లేదు. కాని కమ్మపల్లి గ్రామానికి అవతల రోడ్డు రాపూరు, నాయుడుపేట రోడ్డు నుంచి పాంజం వరకు 1.6 కి.మీ. మెటల్ రోడ్డు ఉంది. పాంజం నుంచి కమ్మపల్లి వరకు గ్రావెల్ రోడ్డు ఉంది. అయితే కమపల్లికి యాతలూరు మధ్య లింక్ రోడ్డును వారు అడుగుతున్నారు. కమ్మపల్లి గ్రామానికి ,నాయుడుపేట రోడ్డు ఆర్ అండ్ బి రోడ్డుకు వెళ్లడానికి వయా పాంజం నుండి 1.6కి.మీ. డబ్లుపిఎమ్ రోడ్డు ఉంది. రెండు కి.మీ. గ్రావెల్ రోడ్డు ఉంది. కమ్మపల్లి , యాతలూరు మధ్యలో మూడు కి.మీ. లింక్ రోడ్ వారు అడుగుతున్నారు. ఇంతవరకు ఇన్ని సంవత్సరాలుగా కావలసి ఉంది. కాని కాలేదు. గౌరవ శాసనసభ్యురాలు చెప్పినట్లుగా ఇంకో రోడ్డు అడిగారు. చింతగుంట, వెంకటగిరి, తీర్థం పాడు మెయిన్ రోడ్డు నుంచి .6 కి.మీ. అప్రోచ్ రోడ్డు ఉంది. దానిలో .1కి.మి. మెటల్ రోడ్డు వేశారు. .5కి.మీ. గ్రావెల్ రోడ్డు ఉంది. ఈ రెండు వారు అడిగారు.. దీనిని 2000-2001లో చేయడానికి వీలు పడదు. కాబట్టి రాబోయే సంవత్సరాలలో వీటి ప్రాధాన్యత గురించి పరిశీలించి ఆలోచన చేయడం జరుగుతుంది.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః అధ్యక్షా, చిన్న లింకు రోడ్లు అవసరాన్ని బట్టి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా చేయించాలని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా గౌరవ సభ్యురాలు గ్రామానికి కనెక్టివిటీ కావాలని అడిగారు. కమ్మపల్లి జనాభా 108 మంది మాత్రమే. ఆ గ్రామానికి పాంజం నుంచి, నాయుడుపేట నుంచి రోడ్డు ఉంది. యాతలూరు, కమ్మపల్లి లింకు రోడ్డు అడుగుతున్నారు. కమ్మపల్లి గ్రామానికి ఇతర ప్రదేశం నుంచి లింక్ రోడ్డు ఉంది. కాబట్టి మూడు కి.మీ. రోడ్డు అడుగుతున్నారు. దాని అవసరాన్ని బట్టి పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

## రాష్ట్రంలోని బి.సి.ల కోసం ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పుట

ప్రశ్న నెం .103(2064)

సర్వశ్రీ పి.బ్రహ్మయ్య (రాజంపేట) , రమేష్ రాథోడ్ (ఖానాపూర్) ః గౌరవనీయులైన వెనుకబడిన తరుగతుల సంక్షేమం, మత్స్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారి కోసం ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా?
ఆ. ఆశ్రమ పాఠశాలలు లేని నియోజక వర్గాలలో కొత్తగా ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి వుందా?
ఇ. 2000-2001 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త ఆశ్రమ పాఠశాలల సంఖ్య ఎంత?

## వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య శాఖామంత్రి ( శ్రీ ఎన్.నర్సింహరావు)

అ. లేదండీ.
ఆ. ఆశ్రమ పాఠశాలలకు బదులుగా నైవాసిక పాఠశాలలను ప్రారంభించాలనేది ప్రభుత్వ విధానం .
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఉ. 9 .00

శ్రీ పి . బ్రహ్మయ్య : మేడమ్ స్పీకర్, బలహీన వర్గాలకు ఆశ్రమ పాఠశాలలను ప్రారంభించేటటువంటి ఉద్దేశ్యం వుందా లేదాయని అడిగాము . 61 నియోజకవర్గాలలో బిసి . నివాసిత పాఠశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన వుందా? వుంటె, ఎప్పుడు చేయగలుగుతారు?

శ్రీ రమేష్ రాథోడ్ : అధ్యక్షా, అదిలాబాదు జిల్లాలో ఎన్ని బిసి ఆశ్రమ పాఠశాలలు వున్నాయి . జిల్లాలో బిసి ఆశ్రమ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుకోవడం జరుగుతున్నది . అదిలాబాదు జిల్లాలో ఖానాపూర్ నియోజకవర్గంలో 25 శాతం బిసిల జనాబ కలదు . గిరిజనులతో, మారుమూల ప్రాంతంలో బిసిలు కూడా నివసించడం జరుగుతా వుంది . వారికి ఆశ్రమ పాఠశాలలు లేనందువల్ల బిసి విద్యార్థులు నష్టపోతున్నారు . అంతేకాకుండా, ఖానపూర్ నియోజకవర్గంలో బిసి విద్యార్థుల కొరకు బిసి ఆశ్రమ పాఠశాలలు ఇవ్వాలని మీద్వారా మంజూరు చేయాలని కోరుచున్నాను .

శ్రీ ఎన్ . నర్సింహారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ పి . బ్రహ్మయ్యగారు, రాజంపేటలో రెసిడెన్షియల్ స్కూల్సు ప్రారంభిస్తున్నారా యని అడిగారు . ఈరోజు రెసిడెన్షియల్ స్కూల్సులో ఉత్తీర్ణతా శాతం ఎక్కువగా వుండడం వల్ల రాబోయే రోజుల్లో రెసిడెన్షియల్ స్కూల్సు ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో వుంది . అది ప్రభుత్వం పరిశీలనలో వుంది . రాబోయే రోజుల్లో రాజంపేటలో కూడా ఒక రెసిడెన్షియల్ స్కూలు పెట్టాలని ప్రపోజల్ వుంది . ప్రభుత్వం దానిని పరిశీలించిన వెంటనే ప్రారంభించడానికి అవకాశం వుంటుంది . శ్రీ రమేష్ రాథోడ్‌గారు అడిగినటువంటి దానికి అక్కడ అవసరమైన పాఠశాలలు, గాని రెసిడెన్షియల్ స్కూల్సుగాని ప్రారంభించడానికి ఆయనతో మాట్లాడి అక్కడ ఏర్పాటు చేసే అవకాశం వుంటె పరిశీలిస్తాము .

శ్రీ కోళ్ల అప్పల నాయుడు (ఉత్తరపల్లి) : అధ్యక్షా, కొత్త వలస పట్టణంలో, వియ్యంపేటలో ఆశ్రమ పాఠశాలను నెలకొల్పుతారన్న విషయం వాస్తవం . నెలకొల్పేటట్లయితే అది ఎప్పుడు ప్రారంభిస్తారు? ముఖ్యంగా అక్కడ దానికి సంబంధించి 10 ఎకరాల స్థలం వుంది . ఇంచుమించు అరకోటి రూపాయల విలువ వుంది . త్వరగా ఆశ్రమ పాఠశాలను నిర్మించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్ . నర్సింహారావు : అధ్యక్షా, విజయనగరం జిల్లాలో ఫిషర్‌మెన్ రెసిడెన్షియల్ స్కూల్సు – ఆశ్రమ స్కూల్సు 4 వున్నాయి . బర్రిపేట, పెద్దూరు, కొనాడ, ముక్కాల అనేచోట్ల వున్నాయి . నెల్లిమర్ల లో ఒకటి వుంది .

శ్రీ కోళ్ల అప్పలనాయుడు : వేపాడు మండలంలో కొత్త వలస మండలంలో రెసిడెన్షియల్ స్కూల్సు శాంక్షన్ అయింది అని పేపర్లో వచ్చింది . రెసిడెన్షియల్ స్కూల్సులాగా ఆశ్రమ పాఠశాలలు శాంక్షన్ అయ్యాయి . ప్రారంభించాలని కోరుచున్నాను .

శ్రీ ఎన్ . నర్సింహారావు : రాబోయే రోజుల్లో ఆశ్రమ పాఠశాలలు వుండవు . వాటికి బదులు రెసిడెన్షియల్ స్కూల్సుని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పరిశీలనలో వుంది . కాబట్టి, అక్కడ కూడా రెసిడెన్షియల్ స్కూల్సును ఏర్పాటు కు ప్రయత్నం చేస్తాము .

శ్రీమతి సునితా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : నర్సాపూర్ కాన్స్టిట్యుయెన్సిలో ఎస్టి, ఎస్సి రెసిడెన్షియల్ స్కూలు వున్నాయి . వాటిలో కొంతమంది బిసిలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు . దాని వల్ల మిగిలి బిసి విద్యార్థులకు కూడా దొరుకని పరిస్థితి వుంది . కాబట్టి, బిసి . రెసిడెన్షియల్ స్కూల్సును పెట్టే ప్రతిపాదన వుంది . వుంటె ఎంతలోపల కంప్లిట్ చేస్తారు అని మంత్రిగారిని అడుగుతున్నాను .

డా .కె . లక్ష్మణ్ (ముషీరాబాద్) : మంత్రిగారు మొదటి ప్రశ్నకు నో సార్ అని జవాబు చెప్పారు . వాస్తవింగా సమాజంలో వున్న ఆర్థికంగా , సామాజికంగా వెనుకబడిన మత్స్యకారులు, వడ్డెర, గొర్రెల కాపయల పిల్లలు గురించి కూడా ప్రభుత్వం ఊహ పత్రంలో చెప్పారు . 62 ఆశ్రమ పాఠశాలలు మత్స్యకారుల పిల్లల కోసం నడిపిస్తామని, గొర్రెల కాపరుల పిల్లలకు 22 పాఠశాలలను, ఇప్పటివరకు 6528 పిల్లలు ఈ పాఠశాలలో చదువుతున్నారని కూడా ఆ ఊహా పత్రంలో స్పష్టంగా చెప్పారు . ఇక్కడ ఏమో మంత్రిగారి స్టేటుమెంటు ఇలా వుంది . నడిపే ఆలోచన లేదని చెప్పుతున్నారు . దాని కొరకు ఇప్పటివరకు ప్రభుత్వం దాదాపు 3 . 64 కోట్లు ఖర్చుచేసింది . గత సంవత్సరం స్పష్టంగా చెప్పారు . ఇంకా ఏఏ ప్రాంతాలలో నెలకొల్పబోతున్నారు? గొర్రెల కాపరుల పిల్లలు, వడ్డెర పిల్లలు, మత్స్యకారుల పిల్లలు వున్నటువంటి ప్రాంతాలలో అదనంగా ఆశ్రమ పాఠశాలలను నడిపే ప్రపోల్స్ వున్నాయని మంత్రిగారు స్పష్టం చేయాలని కోరుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, రాష్ట్రంలో వెనుకబడిన విద్యార్థులు, బిసిలకు ఎన్ని నైవాసికి పాఠశాలలు నెలకొల్పుతున్నారు, ఆ ప్రతిపాదన వుందా? నియోజకవర్గాలన్నింటిలో ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పే ప్రతిపాదన వుందా? నకిరేకల్ నియోజకవర్గంలోగాని, భద్రాచలం నా నియోజకవర్గలో ఎస్సిలు, ఎస్టిలు, బిసిలు వున్నారు . అక్కడ ఆశ్రమ పాఠశాలలు పెడతారా?

శ్రీ కె . అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : కొత్త ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్సు మంజూరు చేయడం ఒకటి అయితే, ఇప్పుడు రాష్ట్రంలో వున్న బిసి హాస్టల్స్గాని, రెసిడెన్షియల్ స్కూల్సులోగాని, విద్యార్థులకు సరైన వసతి, సౌకర్యాలు, భోజన సౌకర్యాలు లేవు . ఎందుకంటె, మేము కమిటి ద్వారా వెళ్లినప్పుడు చాలా హాస్టల్సను చూశాము . వాటిని ఇంప్రూవ్ చేయడానికి , హాస్టల్సను మెయిన్టెయిన్ చేయడానికి , భోజన సౌకర్యాలు కల్పించడానికి ఏదైనా చర్య తీసుకుంటున్నారా? మంత్రిగారు తమ సమాధానంలో ఆశ్రమ పాఠశాలలు కంటె, రెసిడెన్షియల్ స్కూల్సులో ఉత్తీర్ణతా శాతం ఎక్కువిగా వుందని అంటున్నారు . కాబట్టి, రాష్ట్రంలో వున్న ఆశ్రమ పాఠశాలలను రెసిడెన్షియల్ స్కూలుగా మార్చే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఏదైనా వుందా?

శ్రీమతి పి . వరలక్ష్మి (విశాఖపట్నం) : విశాఖపట్నం జిల్లాలో ఎన్ని మత్స్యకారులకు సంబంధించిన ఆశ్రమ పాఠశాలలు వున్నాయి . అలాగే, విశాఖపట్నంలో మత్స్య కారుల సంఖ్య ఎక్కువగా వుంది . అక్కడ మత్స్యకారుల

పిల్లలకు ఒకే ఒక స్కూలు అక్కడ వుంది . అది చాలా ధీన స్థితిలో వుంది . కనీస సదుపాయాలు , సౌకర్యాలు లేవు . దానిని రెసిడెన్షియల్ స్కూలుగా మార్చే ప్రతిపాదన వుందా?

శ్రీ ఎం . వెంకటరమణారావు (కూచినపూడి) : బిసి ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి, కొత్తగా శాంక్షన్ అయి వుండి ఇంతవరకు ప్రారంభానికి నోచుకోని ఆశ్రమ పాఠశాలలున్నాయా? ఒవున్నట్లయితే ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? ఎక్కడైనా మత్స్యకారులు అధికంగా వున్న చోట్ల ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటుచేయాలని ప్రపోజల్స్ వున్నాయా? వాటికి సంబంధించి వివరాలు చెప్పాలి?

శ్రీమతి ఆర్ . శోభ (మదనపల్లె) : నా నియోజకవర్గంలో బిసి పాపులేషన్ అధికంగా వుంది . అక్కడ బిసి రెసిడెన్షియల్ స్కూలును కట్టాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగింది . ఎప్పటిలోగా మంజూరు అవుతుందని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . అలాగే, ఈ బిసి రెసిడెన్షియల్ స్కూల్సును జూనియర్ కాలేజెస్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నారా? ఇంతకు ముందు పేపర్లో చదవడం జరిగింది . అట్లాంటి ప్రపోజల్స్ వున్నాయా?
ఉ. 9-10

శ్రీ ఎన్. నర్సింహారావు:- అధ్యక్షా, సునీతారెడిగారు రెసిడెన్షియల్ స్కూల్స్ అవసరం గురించి చెప్పారు. యాక్చువల్‌గా రాష్ట్రం అంతా ఈ రోజున రెసిడెన్షియల్ స్కూల్స్ మీద వున్న ఇంప్రెషన్ వలన కానీ, అక్కడ వుండే విద్యాబోధన వలన కానీ రెసిడెన్షియల్ స్కూల్స్ కావాలనే డిమాండ్ ఎక్కువగా వున్నది. దీని మీదట ప్రభుత్వం కూడా రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఎక్కువ ప్రిఫరెన్స్ ఇవ్వాలనే ధ్యేయంతో పరిశీలన చేస్తున్నది. తప్పనిసరిగా వెనుకబడిన వర్గాలు వున్న ప్రాంతాలలో విద్యార్థతలు తక్కువగా వున్న చోట ఇవ్వడానికి ప్రయత్నం జరుగుతున్నది.

ఫిషర్‌మెన్, మరియు వడ్డెరలకు ఆశ్రమ స్కూల్స్ గురించి డా. లక్ష్మన్‌గారు అడిగారు. రాష్ట్ర మొత్తం మీద 62 ఆశ్రమ పాఠశాలలు, అదే విధంగా వడ్డెరలకు, గొర్రెల కాపరులకు, ఊరూర తిరిగే సంచార తెగల వారికి కలిసి 22, మొత్తం 84 ఆశ్రమ పాఠశాలలు వున్నాయి. అదే విధంగా రెసిడెన్షియల్ స్కూల్స్ 24 వున్నాయి. అవసరమైన చోట రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించే దానికి ఫేజ్డ్ మేనర్‌లో కొన్ని నిర్ణయాలు తీసుకుని చేయడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. రాజయ్యగారు మాట్లాడుతూ, నకిరేకల్‌లో రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు గురించి ప్రపోజల్ ఇచ్చి వున్నారన్నారు. అది ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

అచ్చన్నాయుడుగారు మాట్లాడుతూ, క్రొత్తగా మంజూరు అయ్యే రెసిడెన్షియల్ స్కూల్స్ ఏవని అడిగారు. రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి ఇప్పటి వరకు చెప్పడం జరిగింది. అదే విధంగా హాస్టల్స్‌లో కానీ, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కానీ గత సంవత్సరం నుంచీ ప్రతి జిల్లాలో ఒక మోడల్ హాస్టల్‌ను తయారు చేసి ఆ జిల్లాలో వార్డెన్ కానీ, ఎ.ఎస్.డబ్లు.ఓ. కానీ, డి.ఎస్.డబ్లు.ఓ. కానీ అక్కడి పిల్లలకు న్యూట్రీషన్ ఫుడ్ ఏ రకంగా పెట్టాలని, హాస్టల్స్‌లో ఏ వసతులు వుండాలనే విషయాల మీద కామాటీలకు, కుక్స్‌కు ట్రైనింగ్ ఇవ్వడం కూడా జరిగింది. ఆ జిల్లాలోని స్థానిక శాసన సభ్యులను పిలిపించి వాళ్లందరిని మోటివేట్ చేసి అక్కడ ఏర్పాట్లు జరిగాయి. అక్కడ హాస్టల్స్‌లో మినిష్టర్, కమీషనర్ మరియు అధికారుల అడ్రసులు తెలుగులో వ్రాయడం వలన పిల్లలు అక్కడ జరుగుతున్న అవకతవకల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారు కాబట్టి తప్పనిసరిగా అక్కడ మేము చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంటున్నది.

వరలక్ష్మిగారు విశాఖపట్టణంలో ఎన్ని ఆశ్రమ పాఠశాలలు వున్నాయని అడగడం జరిగింది. అక్కడ ఒక బి.సి. రెసిడెన్షియల్ స్కూల్ వున్నది. 62 ఆశ్రమ పాఠశాలలు వున్నాయి కాబటి, అవన్నీ చదవాలంటే సమయం ఎక్కువ అవుతుంది కాబట్టి తప్పనిసరిగా వారికి లిస్ట్ పంపిస్తాను.

కొని రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఆర్డర్స్ అయితే ఇవ్వడం జరిగింది కానీ మొదలు పెట్టకపోవడానికి కారణం ఏమిటని వెంకటరమణగారు అడిగారు. మేము రెండు రెసిడెన్షియల్ స్కూల్స్‌కు జి.ఓ.లు ఇవ్వడం జరిగింది. అది రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ ఎలాట్ చేయాలి. వాళ్లు టీచింగ్ స్టాఫ్‌ను ఎలాట్ చేయాలి. వాళ్లు చేసిన వెంటనే తప్పనిసరిగా ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

మదనపల్లిలో బి.సి. రెసిడెన్షియల్ స్కూల్ గురించి శోభగారు అడిగారు. తప్పనిసరిగా దానిని కూడా కన్‌స్ట్రక్ట్ చేసి, ఏర్పాటు చేయడానికి పరిశీలన చేస్తామని తెలియజేస్తున్నాను.

## మహబూబ్‌నగర్ జిల్లాలో మునిగిపోయిన దేవాలయాలు

ప్రశ్న నెం.104 (1518)

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్), శ్రీ జి. రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి)ః గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మహబూబ్‌నగర్ జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్‌వాల్స్‌లో ఎన్ని దేవాలయాలు ముంపుకు గురయ్యాయి.
ఆ) ఇందు నిమిత్తం నష్టపరిహారం క్రింద ఎంత మొత్తాన్ని డిపాజిటు చేశారు?
ఇ) అయితే, దేవాదాయశాఖ, పునరావాసిత గ్రామాలలో కొత్త దేవాలయాల నిర్మాణాన్ని ఎప్పటికి చేపడుతుంది?

**దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ డి. శివరామరాజు )**

అ) శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెంక్టును నిర్మించిన ఫలితంగా 58 దేవాలయాలు ముంపుకు గురయ్యాయి.
ఆ) అవునండి. సాంప్రదాయక విలువలుగల 27 పెద్ద దేవాలయాలను తిరిగి ప్రతి స్థాపించడానికి రూ.330.60 లక్షలు మంజూరు చేయడమయింది. ఈ పునర్ ప్రతిస్థాపన పనులను దేవాదాయ శాఖ 1989లో పూర్తి చేసింది. మిగిలిన 31 దేవాలయాలకు రూ. 9,41,598.63 ల మొత్తం నష్టపరిహారంగా అందింది.
ఇ) పునరావాసిత, గ్రామాలలో కొత్త దేవాలయాల నిర్మాణాన్ని చేపట్టడానికి ఈ 31 దేవాలయాల కోసం మంజూరైన నష్టపరిహారం తక్కువగా ఉన్నది. అయినప్పటికీ, పునరావాస అధికారులు గుర్తించి, అప్పగించే స్థలాలలో ఒక్కొక్క దేవాలయానకి రూ. 30,000 ల ఖర్చుతో, 31 రామాలయాలను నిర్మించాలని ప్రతిపాదించడమయింది.

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి:- అధ్యక్షా, 31 దేవాలయాలు శ్రీ శైలం ప్రాజెక్టులో మునిగిపోయాయి. ఆ దేవతలకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వలన వకీలును ఎంగేజ్ చేసుకోలేకపోయారు. అందుకని వాళ్లకు మీగర్‌గా రూ. 9,40,000 పై చిలుకు మాత్రమే రావడం జరిగింది. మునిగిపోయిన గ్రామాలకు సానుభూతిగా అక్కడ కనీసం ఎన్నో మంచి శుభ కార్యాలు

జరుపుకోడానికి కనీస సౌకర్యాలు కల్పించాలి. దేవాలయాల ముందు వివాహాలు కానీ, మిగతా శుభ కార్యాలు కానీ చేసుకోడానికి ఇప్పటి వరకు దేవాలయాలు లేని గ్రామాలు చాలా వున్నాయి. ఎందుకంటే విలువైన భూములు శ్రీ శైలం ప్రాజెక్టులో మునిగిపోయాయి. ఒక ఆర్డినరీ సిటిజన్ కోర్టుకు వెళ్లి లిటిగేషన్ పెడితే వాటికి నష్టపరిహారం లక్షలలో వచ్చింది. కానీ ఈ దేవాలయాల భూములకు నష్టపరిహారం సరిగ్గా రాలేదు, గనుక ఏ, ఏ గ్రామాలలో ఇంతకు ముందు దేవాలయాలు వున్నవో వాటిని కట్టించడానికి ప్రభుత్వం సంసిద్ధత ప్రకటిస్తుందా? 31 గ్రామాలలో ఒక్కొక్క దేవాలయానికి రూ.30,000 చొప్పున 31 రామాలయాలు కట్టిస్తామని అన్నారు. ఎందుకు? అందరిని రామభక్తులుగా తయారు చేయాలని వారి ఇష్టమా? ఆ గ్రామాలలో మిగతా దేవతలను పూజించే వాళ్లు వుంటారు, కాబట్టి ఆ ప్రజల కోరిక మేరకు ఏ దేవాలయాలు కట్టవలయునో వాటిని నిర్మాణం చేయండి. అదీ గాక వారు రూ. 30,000 వరకు సీలింగ్ పెట్టారు. కామన్‌గుడ్‌ఫండ్ నుంచి కొంత డబ్బు దీనికి జమ చేయండి. జమ చేసి ఎంత అవసరం వున్నదో అంతవరకే కట్ చేయండి. ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణం చేపడతారా? రామాలయం అని అనుకోకుండా ఆ గ్రామ ప్రజల ఇష్ట దేవత గుడి నిర్మాణం చేస్తారా? రూ. 30,000 అనే సీలింగ్ పెట్టకుండా ఎంత అవసరం వున్నదో అంతవరకే నిధులు కేటాయించి ఆ నిర్మాణం చేపడతారా?

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, అక్కడ ముంపుకు గురైన 27 దేవాలయాలను అదే షేప్‌లో నెంబర్లు వేసి ఆ రాళ్లు తీసుకుపోయి పూర్వం ఏ స్థితిలో ఆ దేవాలయాలున్నవో అలాగే వారు చూపించిన ప్రదేశాలలో కట్టాము (ఫోటోలు చూపిస్తూ మాట్లాడడం జరిగింది.)

డా. పి. శంకర్రావు:- అధ్యక్షా, జవాబు అడిగితే ఫోటోలు చూపిస్తారేమిటి? సమాధానం చెప్పే పద్ధతి ఇదేనా?

మేడమ్ స్పీకర్:- నేను పర్మిషన్ ఇవ్వకున్నా మీరు ఎలా మాట్లాడుతున్నారో అలాగే ఆయన కూడా ఫోటోలు చూపిస్తూ మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, మంత్రిగారు చాలా శ్రద్ధ తోటి శ్రీశైలం ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన దేవాలయాలకు ఉపయోగించే రాయి ఒక్కొక్కటికి నెంబర్లు వేసి అదే రకమైన దేవాలయాలు కట్టామని ఫోటోలు చూపిస్తున్నారు. ఫోటోలు చూపిస్తే మాకు ఏమి అర్థం అవుతుంది. మమ్ములను తీసుకువెళ్లి ఒకసారి చూపిస్తే నమ్ముతాము.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, ఈ 27 దేవాలయాలు పెద్ద దేవాలయాలు. ఏ దేవాలయాలు ముంపుకు గురయ్యాయో వాటిని 1989వ సంవత్సరములో కట్టడం జరిగింది. అన్ని ఫోటోలు తీసి భద్రపరిచాము. వాటిని తమరి సముక్షంలో చూపిస్తూ వుంటే ఇలా మాట్లాడుతారేమిటి? 31 దేవాలయాలకు రూ. 9,00,000 ల చిల్లర ఇస్తే, ఒక్కొక్క దేవాలయానికి రూ. 30,000 ల కన్నా ఎక్కువ రావడం లేదు. వాళ్లు స్థలం చూపించిన వెంటనే వారి కోరిక ప్రకారం అవసరమైతే సి.జి.ఎఫ్. నుంచి కొంత మేరకు డబ్బు తీసి అదే షేప్‌లో అన్ని దేవాలయాలు కట్టబడతాయి.

శ్రీ కె. దయాకరరెడ్డి (అమరచింత):- అధ్యక్షా, మునిగిపోయిన 58 దేవాలయాలలో 31 దేవాలయాలకు రూ. 9,00,000 వరకు నష్టపరిహారం వచ్చిందంటున్నారు. ఇప్పటి వరకు దాని ఇంటరెస్ట్ ఎంతో చెప్పమనండి. రెండవది అలంపూర్ ప్రాంతం అష్టాదశ పీఠాలలో ఒకటైన జోగులాంబ వున్న ప్రాంతం. మూడు మండలాల్లో వున్న దేవాలయాలన్నీ మునిగిపోవడంతో ఆ ప్రాంత వాసులు ఏదైనా శుభకార్యాలయాలు చేసుకోవడానికి వీలు లేకుండా వున్నది. అక్కడ కళ్యాణ మండపాలను కట్టే ఆలోచన ఏమైనా వున్నదా? అలాగే జూరాల ప్రాజెక్టు క్రింద గ్రామాలు మునిగిపోయాయి. నిర్వాసిత ప్రాంతాలలో ఇప్పటి వరకు

దేవాలయాలు కట్టలేదు. గ్రామాలలో కట్టుకున్న దేవాలయాలు మునిగిపోతే ఇప్పటి వరకు ఒక్క దేవాలయముకూడా నిర్మించలేదు. ఆ ప్రాంతాలలో పునరావాస కార్యక్రమం క్రింద ఏమైనా కట్టే యోచన వున్నదా?
ఉ. 9-20

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, ఈ ప్రశ్న ఏమో మహబూబ్‌నగర్ జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టులో నీటి ముంపుకు గురైన దేవాలయాలకు సంబంధించి వేశారు. వారు వేరే చోట మునిగిపోయిన దేవాలయాలు కడతారా అని సప్లిమెంటరీ క్వశ్చన్ వేశారు. తప్పనిసరిగా కడతాము. మా దగ్గర సి.జి.ఎఫ్.లో డబ్బు వున్నది. వారు కూడా కొంచెము కృషి చేసి పబ్లిక్ కాంట్రిబ్యూషన్ సేకరిస్తే అందమైన దేవాలయాలు కట్టడానికి దేవాదాయ శాఖ సిద్ధంగా వున్నది. నష్ట పరిహారం క్రింద వచ్చిన మొత్తాన్ని డిపాజిట్ చేశాము. దానికి రూ. 1,80,000 వరకు ఇంటరెస్ట్ వచ్చింది. అది కూడా చాలదు కాబట్టి సి.జి.ఎఫ్. నుంచైనా తీసుకువచ్చి లోగడ వున్న షేప్‌లోనే క్రొత్తగా దేవాలయాలను కడతాము.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో అనేకమైన గ్రామాలు ముంపుకు గురి అవుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అనేక గ్రామాలు, దేవాలయాలు ముంపుకు గురైన సమయంలో కొంత నష్టపరిహారం వచ్చింది. ఆ దేవాలయాల నిర్మాణం విషయంలో ప్రభుత్వం తరపునుంచి వారు ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితులలో ఆ వచ్చిన ఎమౌంట్‌తోనే దేవాలయాలను నిర్మాణం చేస్తామనే మాట అంటున్నారు. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యొక్క కాస్ట్ పెరుగుతున్నది కాబట్టి వచ్చిన కాంపెన్జేషన్ ఎమౌంట్‌తో అదే దేవాలయాలను నిర్మించడానికి ఇబ్బందికరంగా వుంటుంది కాబట్టి అక్కడ వచ్చిన ఎమౌంట్‌ను సి.జి.ఎఫ్. కాంట్రిబ్యూషన్‌గా భావించి బ్యాలెన్స్ ఎమౌంట్ 80 శాతం ప్రభుత్వం తరపునుంచి ఇచ్చి ఆ విధంగా ఈ మందిరాలను చేపట్టే ఆలోచన వున్నదా? ఇంత సమయం లోపల ఆ రీహాబిలిటేషన్ అయిన గ్రామాలలో ఈ మందిరాలు నిర్మించే కార్యక్రమం టైమ్ బౌండ్ పోగ్రామ్‌లాంటిది ఏదైనా వున్నదా? శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం సుమారు 10 సంవత్సరాలు దాటితే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం 25 సంవత్సరాలు దాటినా ఇంతవరకు ఒక్క దేవాలయం కూడా నిర్మించలేదు కాబట్టి ఈ భారీ ప్రాజెక్టుల వలన ముంపుకు గురైన దేవాలయాలను చేపట్టే కార్యక్రమం ఏమైనా వున్నదా? రెండవది ఈ భారీ ప్రాజెక్టులు ఏవైనా వుంటే ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం పది సంవత్సరాలు అయినా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం 25 సంవత్సరాలు అయినా మరి ఇంతకాలం ప్రశ్న వేయకుండా ఇప్పుడు మాత్రం సప్లిమెంటరీ అడుగుతున్నారు. క్వశ్చన్ ఏమో శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు సంబంధించి. సప్లిమెంటరీ ఏమో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ముంపుకు గురైన చోట మందిరాలు కట్టే విషయం కాబట్టి వేరే ప్రశ్న వేస్తే సమాధానం వస్తుంది. వారు అడిగారు కాబట్టి మర్యాద కోసం చెప్పడానికి ఏదో కొంత మెటీరియల్ నా దగ్గర వుంటే చెబుదామనుకుంటే అది కూడా చెప్పడానికి ఏలా చేయడం లేదు.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ముంపుకు గురైన మందిరాలకు ఇంతవరకు కాంపెన్జేషన్ ఎందుకు ఇవ్వలేదంటే 25 సంవత్సరాల నుంచీ ఎందుకు ప్రశ్న వేయలేదన్నారు. నేను మంత్రిగారిని ప్రశ్నించేది, ప్రతి ఒక్క కార్యక్రమం విషయంలో శాసన సభలో వారిని ప్రశ్నిస్తేనే చేస్తారా? లేకుంటే ప్రభుత్వం తరపున వారు చేసే కార్యక్రమాలు ఏమీ లేవా? ప్రతిసారి ప్రతిపక్షం వారిని పట్టి అడుగుతేనే పనులు చేస్తారా?

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్):- అధ్యక్షా, చాలా దేవాలయాలు శిథిలావస్థలో వున్నాయి. వాటిని ఏమైన కడతారా? రెండవది కోర్టులో చాలా కేసులు వున్నాయి. దానికి సరైన సమయంలో డిపార్ట్‌మెంట్ ద్వారా జవాబు రావడం లేదు. దానివల్ల కేసులన్నీ ఎక్స్‌పార్టె ఆర్డర్స్ అయిపోతున్నాయి, దీన్ని విచారణ జరిపించి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ డి. శివరామరాజు: శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ముంపుకు గురైన మందిరాల విషయం గురించి సప్లిమెంటరీ అడిగారు. 21 దేవాలయాలు ముంపుకు గురయ్యాయి, కాని మాకు చెల్లించిన డబ్బు రూ.11, 21, 140 లు మాత్రమే . దానికి జోడించిన అమౌంట్ రూ.7.36 లక్షలు సిజిఎఫ్ నుంచి కలిపి మేము కొన్ని దేవాలయాలు కట్టడం మొదలు పెట్టాం . దేవాలయాలకు సంబంధించి కరీంనగర్‌లో ఆరు, నిజామాబాదులో ఆరు, ఆదిలాబాదులో ఐదు, రామాలయాల నిర్మాణానికి సంబంధించి కరీంనగర్, ఆదిలాబాదు, నిజాంబాదులలో 14 మొదలుపెట్టడం జరిగింది. అయినా డబ్బు సరిపోదు . దేవాదాయ ఆస్తిపాస్తులన్నీ కబ్జాకు గురైన విషయం అందరికీ తెలుసు . సిజిఎఫ్ కు వచ్చే ఆదాయం కేవలం మూడు శాతం మాత్రమే. ఆ మూడు శాతం ఆదాయంలోంచే వారు అడిగిన పునరుద్ధరణ కార్యక్రమాలకు డబ్బులు ఇవ్వాలి . అందలోంచే రామాలయాలకు కూడా ఇవ్వాలి. మాదగ్గర వున్నది మాత్రము రూ. 3కోట్లు , కాని ప్రతిపాదనలు మాత్రం రూ.6కోట్లకు వచ్చాయి. కాబట్టి ఎక్కడా నిర్లక్ష్యం చేయడం లేదు. కబ్జా అయిన ఆస్తిపాస్తులను రకిపంచడానికి మీరు కూడా ప్రయత్నం చేయండి. మీరు అనుకున్న కోర్కెల ప్రకారం అన్ని దేవాలయాలను పునరుద్ధరణ చేయడానికి ప్రయత్నం చేస్తాం .

డా . ఆర్ .రవీంద్రనాథ్‌రెడ్డి: అధ్యక్షా, 1985 నుంచి ఈ ప్రశ్న వేస్తూనే వున్నాను, ఎటువంటి మార్పు లేకుండా ఇదే సమాధానం వస్తోంది, కావలసింది అడగలేదని మంత్రిగారు అన్నారు, కాని కావలసింది అడిగాము. కడుతున్నామని అంటున్నారు, సైట్ చూపించమని అంటున్నారు, సైట్ రెడీగా వున్నది, వారు కట్టడానికి సిద్ధం అయితే వెంటనే మేము దాన్ని హ్యాండోవర్ చేస్తామని చెప్పడం కూడా జరుగుతున్నది. కాని ఈనాటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎంతసేపూ వారు రామాలయాల గురించే మాట్లాడుతున్నారు. వారు ప్రజలయొక్క అంగీకారం తీసుకుని కట్టడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ డి .శివరామరాజు: ఈ 31 దేవాలయాలకు ఇంతవరకు మాకు స్థలం కేటాయించలేదు. ఈరోజు వారు స్థలం కేటాయిస్తే రేపే పనులు మొదలుపెడతామని తెలియజేస్తున్నాను.

ఉ.9.30

మేడమ్ స్పీకర్: సింగిల్ సప్లిమెంటరీస్ మాత్రమే. క్వశ్చన్ నెం.1613

## ప్రతి మండల కేంద్రంలోను సాంఘిక సంక్షేమ ఆవాస పాఠశాల

ప్రశ్న నెం105 (1613)

శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు) : గౌరవనీయులైన సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని ప్రతి మండల ప్రధాన కార్యస్థానాలలో ఒక సాంఘిక సంక్షేమ నైవాసిక పాఠశాలను ఏర్పాటు చెయ్యాలనే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) అయితే, దానిని ఎప్పటి లోగా అమలు పరుస్తారు?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి : ( శ్రీమతి కె. పుష్పలీల)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. స్వామిదాస్ః అధ్యక్షా, ఇప్పటి వరకు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఈ సొసైటీ ఆధ్వర్యంలో 204 ఉన్నాయి. ఎన్ని సోషల్ వెల్ఫేర్ హాస్టల్సను రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చే ఆలోచన ఉంది? షెడ్యూల్ ఏరియాలో తప్ప ప్రతి మండలంలోను, మైదాన ప్రాంతాలలో, కొన్ని కొన్ని మండలాలలో 37 శాతం వరకు ఎస్. సి పాపులేషన్ ఉంది. రెసిడెన్షియల్ స్కూల్సను ఏర్పాటు చేస్తే మంచిది. గతంలో ప్రపోజల్స్ ఉన్నట్లు తెలిసింది. ఇప్పుడేమయినా క్రొత్తగా స్కూల్స్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందా అంటే లేదు అని చెప్పారు. 1998-99లో 38 స్కూల్స్ ఇచ్చారు. ఆ తరువాత 5 బి.సి.ఎ కాలేజీలను ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌గా కన్వర్ట్ చేసే ఆలోచన ఉందా?

శ్రీమతి కె. పుష్పలీలః ఇంతకు ముందు ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటే, దానికి సభలో వ్యతిరేకత వచ్చింది. దాంతో ఆ ప్రతిపాదన విరమించుకోవడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయి. ఎస్.సి బాల బాలికల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, వారిని విద్యావంతులుగా చెయ్యడానికి చేస్తున్న కృషి వల్ల బెస్ట్ రిజల్ట్స్ వస్తున్న సమయంలో , ఎక్కడ నిరక్షరాస్యత ఎక్కువగా ఉందో, ఎక్కడ అడల్ట్ లిటరసీ రేటు తక్కువగా ఉందో, వాటిని ఎంపిక చేసుకుని ప్రారంభించాలని అనుకునానము. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ ఎన్. స్వామిదాస్ః ఎంత మంది పిల్లలు రెసిడెన్షియల్ పాఠశాలలలో చదువుతున్నారు? వారి రిజల్ట్స్ ఎట్లా ఉన్నాయి?

శ్రీమతి కె. పుష్పలీలః ఈ విద్యా సంస్థల విషయానికి వస్తే, తెలుగుదేశం ప్రభుత్వం మొదట అధికారంలోకి వచ్చినప్పుడు,విద్యాలయాలను ఎస్.సి పిల్లల కోసం ప్రారంభించాలని ఎన్.టి.రామారావుగారు గొప్ప దూరదృష్టితో పెట్టడం జరిగింది. చంద్రబాబునాయుడు గారి హయాంలో మరింత పెంచడం జరుగుతోంది. రోజు రోజుకు విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది. 8.3.84లో విద్యార్థుల సంఖ్య 4,803 ఉంటే, ప్రస్తుతం వారి సంఖ్య 92 వేలకు చేరింది. ఫలితాల విషయం చూస్తే, రాష్ట్రంలో జనరల్ రిజల్ట్స్ కంటే సొసైటీ స్కూల్స్‌లోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. ఎస్.ఎస్.సిలో 1998-99లో స్టేట్ ఏవరేజ్ 48 శాతం కాగా, సొసైటీలకు సంబంధించిన ఫలితాలు 73.2 శాతం ఉంది. 1999-2000లో స్టేట్ ఏవరేజ్ 54.48 శాతం కాగా, సొసైటీల రిజల్ట్స్ మొత్తం 80 శాతం ఉంది. ఇంటర్మీడియెట్‌లో చూస్తే, స్టేట్ ఏవరేజ్ 1998-99లో 45 శాతం కాగా, సొసైటీలది 58 శాతం ఉంది. 1999-2000 సంవత్సరంలో స్టేట్ ఏవరేజ్ 49శాతం కాగా, సొసైటీల ఫలితాలు 62 శాతం ఉంది. ఈ విధంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ, రోజు రోజు మెరుగయిన పద్ధతులలో రెసిడెన్షియల్ స్కూల్స్ చేరడం, వాటి రిజల్ట్స్ పర్సంటేజి పెరగడం జరిగింది. ఇంతకు ముందు బాలుర పాఠశాలలు 82 -ఉండేవి. బాలికల పాఠశాలలు 86 ఉండేవి. బాలికల జూనియర్ కాలేజీలు సెపరేట్‌గా 3, బాలుర జూనియర్ కాలేజీలు సెపరేట్‌గా 3 ఉండేవి. లిటరసీ రేటు చూస్తే జనరల్‌గా 44.9 శాతం ఉంటే, ఎస్.సిలది 38 శాతం ఉంది. ఈ సొసైటీకి సంబంధించినంత వరకు చాలా వరకూ పాఠశాలలలో అడ్మిషన్స్ విషయంలో ఎస్.సిలకు 75 శాతం ఉంటే, ఎస్.టిలకు 6 శాతం, బి.సిలకు 5 శాతం, ఎస్.సి ల నుంచి క్రిస్టియన్స్‌గా మారిన వారికి 12 శాతం, ఒ.సిలకు 2 శాతం ఉంది. సాధించిన అభివృద్ధి ప్రకారం నూతన స్కూల్స్ 1994-95లో 25 ఉంటే, 1995-96లో 14, 1996-97లో 38, అదే విధంగా 1998-99లో 17 ఉంది. మొత్తం 1994-2000 మధ్యన 91 నూతన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశాము. 1997-98, 1998-99లో 4 ఐ.టి.ఐలు, 3 జూనియర్ కాలేజీలు, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేశాము. మొత్తం 203 పాఠశాలలు ఉన్నాయి. అందులో బడ్జెట్ రు. 120 కోట్లు.

శ్రీ ఎన్. స్వామిదాస్ః ఇంత మంచి రిజల్ట్స్ వస్తుంటే, సాంఘిక సంక్షేమ హాస్టల్సను రెసిడెన్షియల్ స్కూల్స్‌గా ఎందుకు మార్చకూడదు? వ్యతిరేకత వచ్చిందంటున్నారు? ఎందుకు వచ్చింది?

శ్రీమతి కె. పుష్పలీలః ఆ ప్రతిపాదన అప్పుడు ప్రభుత్వ దృష్టిలో ఉంది. దానిని విద్యార్థుల సంఘాలు కానీ, రాజకీయ నాయకులు కానీ వ్యతిరేకంగా అర్థం చేసుకోవడం వల్ల విరమించుకున్నాము. ఇప్పుడు ఆ ప్రతిపాదన లేదు.

## ఉస్మానియా జనరల్ ఆసుపత్రి కోసం ఆటోమేటిక్ గామా కౌంట ర్

ప్రశ్న నెం. 106(1362)

సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందల), పి. శంకర్ రావు, ఎన్. రఘువీరా రెడ్డి, జి. వెంకట్ రెడ్డి (దుగ్గిరాల) , డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) ః గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో ఎండోక్రైనాలజీ శాఖకు బ్లడ్ హార్మోన్స్ అంచనాల కోసం ఆటోమేటిక్ గామా కౌంటర్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఏవయినా ఉన్నాయా?
ఆ) ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోని బయో–కెమిస్ట్ పోస్టును మూడు సంవత్సరాల నుంచీ భర్తీ చెయ్యలేదన్న మాట కూడా వాస్తవమేనా?
ఇ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( డా. ఎస్. అరుణ)**

అ) అవునండీ
ఆ) అవునండీ
ఇ) ఈ విషయం పరిశీలనలో ఉంది

డా. పి. శంకర్ రావుః మేడమ్, సమాధానం వేగ్‌గా ఇచ్చారు. మొదటి ప్రశ్నకు అవును అని చెప్పారు. ఇది చాలా ముఖ్యమైన డిపార్ట్‌మెంట్. ఇది ప్రజలకు చాలా ఉపయోగపడేది. బయట చేయించుకోవాలంటే భారంగా ఉంటుంది. గవర్నమెంట్‌కు ప్రొవైడ్ చెయ్యవలసిన బాధ్యత ఉంది. ఇటువంటి ముఖ్యమైన దానికి సంబంధించి వేగ్ ఆన్సర్ ఇవ్వడం బాగా లేదు. స్పెసిఫిక్‌గా ఎప్పటి వరకూ చేస్తారు? హామీ ఇవ్వాలి. రెండవ దానికి బయో కెమిస్ట్ లేరు అనే దానిపై అవును అన్నారు. గత మూడు సంవత్సరాల నుంచీ లేరు. 2000 ఎ.డి నాటికి హెల్త్ ఫర్ ఆల్ అనేది లక్ష్యం. ఇప్పుడు 2001కి వచ్చాము. ఎప్పటికి ఆ పోస్టును ఫిలప్ చేస్తారు? ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది. వారుంటే, ఇంటర్‌ఫియర్ అయి చెప్పేవారు. ఇటువంటి ముఖ్యమైన డిపార్ట్‌మెంట్ విషయంలో గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పినా, ఇంప్లిమెంట్ కాలేదు. ఇప్పుడు మంత్రిగారు చెప్పినా ఏమవుతుందో తెలియదు. కానీ స్పెసిఫిక్‌గా వారు చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎస్. అరుణః గౌరవ సభ్యులు ఆటోమేటిక్ గామా సెంటర్‌ను ఎప్పుడు ఏర్పాటు చేస్తారని అడిగారు. ఆల్‌రెడీ ఒక మెషీన్ వర్క్ చేస్తున్నది. జనవరిలో దానిని బాగు చేస్తే, క్రొత్త మిషన్‌ను రీప్లేస్ చెయ్యాలని ఉస్మానియా డెవలప్‌మెంటల్ సొసైటీ వారు ఒక నిర్ణయం తీసుకున్నారు. దానికి రు. 4 లక్షలు మంజూరు చేశారు. దానిని అతి త్వరలోనే మంజూరు చేసి క్రొత్తది పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించి, చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, ప్రశ్న చాలా ముఖ్యమైనది, దీనిని వాయిదా వెయ్యండి.

మేడమ్ స్పీకర్ః సభ్యుల కోరిక మీద ప్రశ్న వాయిదా వేస్తున్నాను.

ఉ.9.40

## ఉపాధ్యాయుల నియామకంలో వికలాంగులకు నియమాల సడలింపు

ప్రశ్న నెం. 107(1082 )

సర్వశ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి (సర్వేపల్లి) , జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి), జి. బాబురావు, సి. ముత్యం రెడ్డి (దొమ్మేట), పి. రఘునాథ రెడ్డి (నల్లమడ), కె. కోటేశ్వర రావు, రమేష్ రాథోడ్, శ్రీమతి పి. వరలక్ష్మి ః గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) పాఠశాల టీచర్ల రిక్రూట్‌మెంట్‌లో షెడ్యూల్ తెగల అభ్యర్థులతో సమానంగా వికలాంగులకు విద్యార్హతల సడలింపు చేయవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ వికలాంగుల సంఘం నుండి ప్రభుత్వానికి 2000 మే నెల మొదటి వారంలో ఏదేని విజ్ఞాపన ప్రభుత్వానికి అందిందా?
ఆ) అయితే, సదరు విజ్ఞాపనపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి)ః**

అ) అవునండీ, ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ వికలాంగుల సంక్షేమ సంఘం టీచర్ల రిక్రూట్‌మెంట్ విషయంలో శిక్షణ అర్హతలను సడలింపు చెయ్యవలసిందిగా ఒక విజ్ఞాపన ఇచ్చింది.
ఆ) అర్హతలు గల వికలాంగులైన అభ్యర్థులు అందుబాటులో ఉన్నందున విద్యా ప్రమాణాలను పాటించడానికి వీలుగా వారి విజ్ఞాపనను అంగీకరించలేదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, రాష్ట్రంలోని లక్షలాది మంది హ్యాండీక్యాప్డ్ పర్సన్స్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో రిజిస్టర్ చేసుకుని ఉన్నారు. మానవతా దృక్పధంతో నిర్ణయం తీసుకోవాలి. ప్రపంచంలోని అన్ని దేశాలలోను వారికి ప్రత్యేక సౌకర్యాలను కలిగిస్తున్నారు. కానీ మన దేశంలో వారి పట్ల సరైన శ్రద్ధ లేదు. డి.ఎస్.సి 2000లో ప్రత్యేకంగా ఎస్.టిలకు రిలాక్సేషన్ ఇచ్చారు. బి.ఇడి., టి.టి.సి అర్హతలు లేకపోయినా వారిని ఉద్యోగాలలో నియామకం చేసుకోవాలని చెప్పారు. వికలాంగులు తమలో అర్హతలు ఉన్న వారు తక్కువగా ఉన్నా, వారికి సరైన ఉద్యోగం ఉపాధ్యాయుల ఉద్యోగమే కనుక కొంత రిలాక్సేషన్ ఇచ్చి అవకాశం కలించాలని కోరారు. 3 శాతం రిజర్వేషన్ వారికి ఉన్నా, అది సక్రమంగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో వివిధ పోస్టులలో 300 వరకూ వీరికి సంబంధించి ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా? వాటిని భర్తీ చెయ్యడానికి ఎప్పటి లోగా కార్యక్రమం తీసుకుంటారు?

శ్రీ కడియం శ్రీహరిః  వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్  విధానం కల్పించబడింది. అందులో ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ వారికి 1 శాతం, ఆర్తోపెడిక్ డిసెబిలిటీ ఉండే వారికి 1 శాతం, వినికిడి సమస్య గల వారికి 1 శాతం రిజర్వేషన్ ఉంది. దానిని అమలుపరుస్తున్నాము. డి.ఎస్.సి 2000లో 1449 పోస్టులను నోటిఫై చేస్తే, 1106 పోస్టులు ఫిలప్ అయినాయి, 343 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వికలాంగులు అర్హత గల వారు అందుబాటులోనే ఉన్నారు. వీటిని నింపే ప్రయత్నం చేస్తాము.

## పాలిటెక్నిక్ ఆధ్యాపకులకు ఎ.ఐ.సి.టి.ఇ. వేతన స్కేళ్ల అమలు

**Question No.108(2246)**

Sarvasri Asaduddin Owaisi (Charminar) , Akberuddin Owaisi (Chandrayanagutta) , Mumtaz Ahmed Khan (Yakutpura) and Syed Sajjad (Karwan) , Will the Minister for Technical Education be pleased to state:

a) Whether it is a fact that AICTE Pay Scales are not being implemented to the Lecturers working in various Polytechnics in the State, and

b) if so, steps taken by the Government in this regard?

**MINISTER FOR TECHNICAL EDUCATION (SRI A. RAJENDRA PRASAD):**

(a) and (b): All India Council for Technical Education (AICTE) Pay Scales of 1986 are being implemented to the Lecturers of Polytechnics in the State.

Implementation of All India Council for Technical Education (AICTE) Pay Scales of 1996 is under consideration of the Government.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, through you I would like to know from the Hon'ble Minister whether All India Council of Technical Education has been established by an Act of Parliament or not.

Secondly, is it a fact that AICTE has formulated revision of Pay Scales and service conditions of polytechnics in the country and the Government has examined and approved the recommendations suggested way back in December,1998 that the Pay Scales may be implemented by the State Governments?

Madam Speaker, one more point. While extending AICTE Scales of 1986, the Government has ordered that teachers covered under the above Scales will not be covered until AICTE revised the Scales. The AICTE revised Scales from 1996 onwards. Why has the same Government implemented AICTE Revises Scales for the teachers of Regional Engineering College, Warangal and U.G.C.Scales for teachers working in the Universities? Am I wrong to say that even the Commissioner of Technical Education has recommended their case for the implementation of Revised Pay Scales of 1986?

Madam Speaker, I want a categorical assurance from the Hon'ble Minister as to when this Government is going to implement the Revised Pay Scales of 1996?

These teachers have even agreed for implementation of Revised Scales from 1999 onwards. The Government can implement from 1999. Let the Hon'ble Minister give a specific reply.

SRI A. RAJENDRA PRASAD: Madam Speaker, the Act is enacted by the Parliament. The All India Council for Technical Education has made it mandatory for all the Government and private institutions to extend these Scales to their teaching staff.

Madam Speaker, there is a long history about this. Previously in 1961, the AICTE Pay Scales were implemented w.e.from 22.3.1960 to the teaching staff of the polytechnics, i.e., from the date prescribed by AICTE and the Government of India. Government of India agreed to bear the entire additional expenditure involved on account of the implementation of AICTE Scales for a period of five years. After that the entire financial burden would devolve on the State Government. The AICTE Scales were continued up to April,1975. The staff requested the Government to implement the Scales since the State Government revised the Scales twice and the AICTE has not revised them. According to the request of the employees, the State's Scales were extended to the polytechnic staff. Madam Speaker, again the AICTE Pay Scales were implemented in 1986 and also in 1989 the Government of India has stated that no financial assistance will be given further in this aspect. Then the State Government kept quite.

SRI ASADUDDIN OWAISI: Kept quiet?

SRI A. RAJENDRA PRASAD: Because already the polytechnic teaching staff adopted the State Revised Pay Scales. That is the reason why the State Government on this issue have not mentioned anything. The Governmnent of India has stated in this aspect that no financial assistance will be given to the State to implement the AICTE Scales of 1986. Basing on this issue, during the year 1985 the polytechnic teachers' association went on a strike. A Cabinet Sub-Committee was appointed on 18-8-1986, which had recommended for extension of AICTE Scales of 1986. The issue was placed in the Cabinet Meeting also on 15-10-1987 and orders for implementation of Pay Scales were issued on 1-1-1986 notionally with monetary benefit w.e.from 1-4-1987. These Scales were also extended to the Physical Director's staff as well as Librarians, apart from the teaching staff.

ఉ.9.50

Apart from the teaching staff, the scales were extended to the Physical Directors as well as to the Librarians also. The A.I.C.T.E. issued notification in the year 1999 for implementation of A.I.C.T.E. pay scales with effect from 01-01-1996. The teaching staff association has requested for implementation of the A.I.C.T.E. pay scales and the same is under consideration of the Government.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, various State Governments like Tamilnadu, Karnataka, Kerala and Maharashtra have implemented the 1996 revised pay scales from the year 1999 onwards. Can the Minister give a specific time frame for the implementation of 1996 revised pay scales in our state? The teachers are not asking to implement the revised pay scales from 1996, they are only requesting the Government to extend the benefit from 1999 onwards. The other states have implemented the revised pay scales and the State Government had received Rs.137 crores from the World Bank for polytechnic higher education. There is a need to improve the technical education.

There are 30% of the teachers' posts lying vacant. If the Government do not implement it, what will be the quality of education in these institutions?

SRI A.RAJENDRA PRASAD: Already, the matter is under consideration of the Government. I am assuring this House that it will be implemented as early as possible.

MADAM SPEAKER: Question No.109(1957) is postponed at the request of the Member.

## జంతు ప్రదర్శన శాలలోని జంతువుల దత్తత

ప్రశ్న నంబర్:110(2454)

సర్వశ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరం), శీతంశెట్టి వెంకటేశ్వరరావు (యల్లవరం) , ఎన్.ఆంజనేయులు (యాల్లరెడ్డి), పి.రఘునాథరెడ్డి,కె. కోటేశ్వరరావు, శ్రీమతి ఎస్.హైమావతిదేవి (శృంగవరపుకోట) , శ్రీ టి.వేంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) : గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) హైదరాబాద్, విశాఖపట్టణం, తిరుపతిలలోని జంతు ప్రదర్శన శాలల్లో గల జంతువులను ప్రభుత్వం దత్తత ఇవ్వజూపుతున్న విషయం వాస్తమేనా?
(ఆ) అయినచో, అందుకు గల కారణములెవ్వి?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు)**

(అ) అవునండీ
(ఆ) వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలకు ప్రమేయం కల్పించడానికి వీలుగా, ప్రభుత్వం దత్తత స్వీకార పథకాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీనివల్ల, ఫిలాంత్రోఫిస్టులు, యానిమల్ లవర్స్, నేచరలిస్టులు, ఇండస్ట్రియలిస్టులు మొదలగు వారు వారికి ఇష్టమైన జంతువులను పక్షులను స్పాన్సరు చేయడానికి అవకాశం కలుగుతున్నది. ఆ జంతువులు, పక్షుల నిర్వహణకు అయ్యే మొత్తం వ్యయాన్ని వారే భరించవలసి ఉంటుంది. ఈ నిర్ణయం వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల ప్రమేయాన్ని ప్రోత్సహించడమే కాకుండా జంతుప్రదర్శనశాలలను మరింత మెరుగ్గా నిర్వహించేందుకు దోహదపడుతుంది.

శ్రీ కాగిత వెంకట్రావు : అధ్యక్షా, రాష్ట్రంలోని హైదరాబాద్, విశాఖపట్టణం, తిరుపతిల్లో గల జంతుప్రదర్శనశాలల్లోని జంతువుల సంరక్షణ కొరకు ప్రయివేట్ వ్యక్తులకు దత్తతకు ఇవ్వడానికి కారణం, వాటిని ప్రభుత్వం మేయిన్‌టేయిన్ చేయలేని పరిస్థితుల్లో ఉండటం వల్ల అటువంటి నిర్ణయం తీసుకొన్నారా? లేక ప్రయివేట్ వ్యక్తులు ముందుకు వచ్చి జంతువులను మేము పోషిస్తామని ముందుకు రావడం వల్ల ఈ విధంగా దత్తత స్వీకారం పథకం ప్రవేశపెట్టారా? దీనికి గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, రాష్ట్రంలోని హైదరాబాద్, విశాఖపట్టణం, తిరుపతిల్లో గల జంతుప్రదర్శనశాలల్లోని జంతువుల సంరక్షణ కొరకు ప్రతి సంవత్సరం నాలుగు కోట్ల రూ.ల బడ్జెట్‌ను కేటాయించడం జరుగుతుంది. అయితే, జంతుప్రదర్శనశాలల యొక్క ఆర్థిక వనరులను పెంచుకోవడం కొరకు జంతువుల దత్తత స్వీకారాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతూ, ప్రభుత్వం ఒక జి.ఓ. జారీ చేసింది. ఇండస్ట్రిలియస్ట్స్, ఎన్.జి.ఓ.లు ఎవరు ముందుకు వచ్చినా, వారికి జంతువులను దత్తతకు ఇవ్వడం జరగుతుంది. జంతువుల్లో టైగర్‌కు, లైన్‌కు ఇలా ఒక్కొక్క జంతు సంరక్షణకు ఎంత ఖర్చు అవుతుందో క్యాటగిరైజ్ లెక్క వేసి అమౌంట్ కలెక్టు చేయడం జరుగుతంది. ముఖ్యంగా ఒక్కొక్క టైగర్ సంరక్షణకు

సంవత్సరానికి ఒక లక్ష రూ.ల వరకు ఖర్చు అవుతుంది. ఆ లక్ష రూ.లను భరించడానికి ముందుకు వచ్చే వారికి దత్తత ఇవ్వడం జరుగుతుంది. ఇలా ముందుకు వచ్చి దత్తత తసుకొనే వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ ఎంగ్జంప్షన్ ఇవ్వవలసందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

శ్రీ. కాగిత వెంకట్రావు : ఇప్పటి వరకు ఎన్ని జంతువులను దత్తతకు ఇచ్చారు? ఎంత అమౌంట్ ఈ పథకం ద్వారా వచ్చింది?

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు : జి.ఓ.ను గత నవంబర్ నెలలోనే ఇష్యూ చేయడం అయింది. ఇంతవరకు ఎవరికి ఇవ్వలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ ఎంగ్జంప్షన్ వచ్చిన తరువాత మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం .

## మదనపల్లి నియోజకవర్గంలోని కురుబలకోట, బి.కొత్తకోట మండలాలలో త్రాగు నీటి కొరత

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.110-A( 2783- పై)

శ్రీమతి ఆర్ శోభః గౌరవనీయులైన పంచాయిత్‌రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) మదనపల్లి నియోజకవర్గంలోని కురుబలకోట మండలం, బి.కొత్తకోట మండలాలల్లో తీవ్రమైన త్రాగునీటి కొరత ఉన్ననూట వాస్తవమేనా?
(ఆ) అయితే, నీటి సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన చర్యలేమిటి?

**పంచాయత్‌రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి.శ్రీనివాస్ రెడ్డి):**

(అ) లేదండీ
(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

SMT.R.SHOBHA: Esteemed Madam Speaker, just now our Hon'ble Minister for Panchayat Raj and Rural Water Supply replied that there is no scarcity of drinking water at B.Kothakota and Kurubalakotal mandals in Madanapally constituency. Some how, the Hon'ble Minister has received incorrect information. Truly speaking, there is very much scarcity of drinking water in Madanapally constituency for the past four years due to low rain fall. The Madanapally constituency is facing lot of scarcity of drinking water, particularly in Kurubalakotal, B.Kothakota mandals and parts of Madanapally rural mandal. This is mainly due to meagre rainfall than the normal rainfall, resulting in the depletion of ground water table. The water discharge from many of the bore-wells has decreased and a majority of the bore-wells have dried up in many villages of these mandals.

I request the Hon'ble Minister to take up adequate measures for solving the scarcity of drinking water problem so that the hardships for the villagers will come down.

శ్రీ కె. ప్రభాకర్‌రెడ్డి (తంబళ్లపల్లి) : అధ్యక్షా, కురుబలకోట, బి.కొత్తకోట మండలాల్లోని కొన్ని గ్రామాలు నా నియోజకవర్గమైన తంబళ్లపల్లి సెగ్మెంట్‌లో కూడ చేరి ఉన్నాయి. ముదిపేట వంటి ఇతర గ్రామాల్లో ఏడెనిమిది సంవత్సరాలుగా త్రాగునీటి సౌకర్యం లేదు. పంచాయితీరాజ్ డిపార్టుమెంట్ మంచినీటిని సప్లయ్ చేయలేని పరిస్థితిలో ఉంది. అనేకసార్లు డిపార్టుమెంట్ దృష్టికి తీసుకొని పోయినా కాని ఎటువంటిచర్య తీసుకోలేదు. అదే విధంగా మా ఏరియాలోని వాటర్ టేబుల్ ప్రతి సంవత్సరం పడిపోతూ ఉన్నది. దాని వల్ల మొత్తం దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. నీటి సమస్య చాల ఎక్కువుగా ఉంది...

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ వేయండి.

శ్రీ కె.ప్రభాకర్‌రెడ్డి : గత శుక్రవారం జిల్లా కలెక్టరు ఇతర అధికారులు ఆ ఏరియాలో నెలకొని ఉన్న కరవు పరిస్థితులను అధ్యయనం చేసి వెళ్లారు. కొత్త బోర్లు అవసరం చాల ఎక్కువుగా ఉంది. ఫేయిల్ అయిన బోర్లను తిరిగి ఆగ్‌మెంట్ చేయడం కాని, వేసిన పైప్‌లైన్లను ఎక్స్‌టెండ్ చేయడం కాని, కాలిపోయిన మోటార్ల రీప్లేస్‌మెంట్ చేయడం గాని ఈ స్కీమ్స్ అన్నింటిని లోకల్ బాడీస్‌కు అప్పగించారు. లోకల్ బాడీస్ దగ్గర ఫండ్స్ లేవు. సర్పంచ్‌లు సరిగ్గా పనిచేయడం లేదు. డిపార్టుమెంట్ వారిని అడిగితే, వారి దగ్గర కూడ ఫండ్స్ లేవంటున్నారు.....

మేడమ్ స్పీకర్ ; ఇది మదనపల్లి నియోజకవర్గానికి సంబంధించినది.

శ్రీ కె.ప్రభాకర్‌రెడ్డి : ఇది మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాల జాయింట్ వెంచర్. ఇంకొక విషయం ఏమిటంటే, ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాల్లో మంచినీటిని సప్లయ్ చేసే క్రాష్ ప్రోగ్రామ్ క్రింద 12 కోట్ల రూ.లు ఖర్చు పెట్టారు. ఆ పథకం ద్వారా ఎన్ని గ్రామాలకుమంచి నీటిని సప్లయ్ చేశారు. ఎంతవరకు ఆ డబ్బు ప్రజలకు ఉపయోగపడింది?
ఉ.10.00

ఆ రూ.12 కోట్లు ప్రజలకు ఎంతవరకూ ఉపయోగపడ్డాయి? నీరు ఎంతవరకూ ఇవ్వగలిగేరు? అప్పులు తెచ్చి, ఖర్చు చేస్తూ వుంటే, ప్రజలకు ఉపయోగపడనప్పుడు ఎందుకు? నీరు ఎంతవరకూ ఇవ్వగలుగుతున్నారు? ఆ సబ్జెక్టు మీద వివరాలు ఇవ్వాలి. ఈ సమ్మర్‌లోనైనా నీళ్లు సప్లయి చేయడానికి ఆ స్కీము ఉపయోగపడాలని కోరుతున్నాను.

డా.ఎం.ఎస్. పార్థసారధి (కదిరి) :- అధ్యక్షా, మదనపల్లికి 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న కురుబలకోటకి గతంలో నీళ్లు, వనరులు బాగా ఉన్న కారణంగా చైతన్యవంతంగా ఎక్కువమంది ఉండేవారు. ఈరోజు రెండు మూడు బజార్లు ఖాళీ అయిపోయాయి. నీళ్లు లేనందువల్ల మదనపల్లికి ట్రాన్స్‌ఫర్ అయిపోతున్నారు. కాబట్టి దీనిని యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యురాలు శోభగారు వారి నియోజకవర్గంలో ప్రత్యేకంగా రెండు మండలాల గురించి ప్రశ్నించారు. మేము 15వ తేదీ నుంచి నెలాఖరు వరకు బోరువెల్సు రిపేరు కార్యక్రమాన్ని క్రాష్ ప్రోగ్రాముగా చేపట్టాము. దీని తర్వాత కూడా బోరువెల్సు, సీజనల్ వెల్సును గుర్తించడం జరిగింది. మిగతావి వారు చెప్పిన గ్రామాలున్న రెండు మండలాల్లో, మండల్ హెడ్ క్వార్టర్సులో 4 మినీ పి.డబ్ల్యు.డి. స్కీమ్సు పని చేస్తున్నాయి. వారు చెప్పినవి పరిశీలించి నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటాము. అలాగే తంబళ్లపల్లి నియోజకవర్గం గురించి అడిగేరు. సబ్మిషన్ ప్రాజెక్టు కింద బహుశా వారు అడిగేరనుకుంటాను. ఆల్‌రెడీ ఆ స్కీము పూర్తి చేయడం జరిగింది. 98 గ్రామాలకు ఈ స్కీము నిర్ధారించారు. 98 గ్రామాలకు నీరు సరఫరా చేయడం జరుగుతోంది. బోరువెల్సు గురించి కూడా చెప్పారు. కేవలం మదనపల్లి కాకుండా అన్ని

నియోజకవర్గాలలో, అన్ని ప్రాంతాలలో ఫిబ్రవరి నెల 15 వతేదీ నుంచి నిన్నటి వరకూ అనగా 28వ తేదీ వరకూ క్రాష్ ప్రోగ్రాం కింద రిపేర్లు చేయడం జరిగింది. వర్షపాతం తక్కువ ఉన్నచోట్ల కొన్ని ప్రాంతాలలో బోర్లు ఎండిపోయాయి. అటువంటి ప్రాంతాలలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం తగు ఆలోచన చేస్తోంది.

## రాష్ట్రంలో పొదుపు గ్రూపుల (స్వయం సహాయ గ్రూపులు)కు చక్ర నిధుల (రివాల్వింగ్ ఫండ్)ను విడుదల చేయుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.110-బి( 2783 - ఓ.)

సర్వశ్రీ ఎన్. నరసింహయ్య, ఎస్. రాజయ్య: గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలో ఎన్ని స్వయం ఉపాధి గ్రూపులను (పొదుపు గ్రూపులు) ఏర్పాటు చేశారు?
ఆ. ఈ గ్రూపుల ద్వారా జమ అయిన మొత్తాల వివరాలను జిల్లాల వారీగా తెలియజేస్తారా?
ఇ. ప్రభుత్వం రివాల్వింగు నిధులను సమకూర్చినట్టి గ్రూపులను జిల్లావారీగా తెలియజేస్తారా?

**శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :-**

అ. 3,65, 849 . డ్వాక్రా గ్రూపులు 1,50,467 , ఎస్.హెచ్.జి.లు 2,15,382.
ఆ. ఇ. వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది. (అనుబంధము - 1)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఇచ్చిన స్టేట్మెంట్సు ప్రకారం మొత్తం గ్రూపులు 3 లక్షల 65 వేల 849 అయితే, అసిస్టెన్సు ఇచ్చినవి మాత్రం 1,97,779. సుమారుగా సగం గ్రూపులకు సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్సు గాని, డ్వాక్రా గాని అసిస్టెన్సుకి నోచుకోలేదు. ప్రతి కార్యక్రమానికి వీళ్లు తిరుగుతున్నది నిజం కాదా? వీరికి ఎప్పటిలోగా అసిస్టెన్సు ఇస్తారు? గతంలో రూ.25 వేలు ఇచ్చారు. అది తర్వాత రూ.10 వేలు అయింది, ఆ తర్వాత ఇప్పుడు రూ.5 వేలయింది. ఈ రకంగా తగ్గడానికి కారణం ఏమిటి? చిన్న మొత్తాల గ్రూపుల ద్వారా గ్రామోదయం అవుతుందని, మహిళలు అభివృద్ధి చెందుతారని అంటే, వీటిలో ఎస్‌సి మహిళల శాతం, బిసి మహిళల శాతం, ఎస్‌టి మహిళల శాతం ఎంత? ఎంత శాతం లబ్ధి పొందుతున్నారు? ఒకప్పుడు మంజూరు చేసిన సభ్యులకు సంబంధించి మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చేక బ్యాంకులలో వారి భర్తనో లేక వారి కుటుంబ సభ్యులో అప్పులున్నారని చెప్పి, వారికి ఇవ్వకుండా ఆపుతున్నారు. గతంలో అనేక సార్లు కలెక్టర్లకు, అధికార్లకు చెప్పాము. ఇంతవరకూ ఎటువంటి చర్య తీసుకోలేదు. గత బడ్జెటులో రూ.44 కోట్లు కేటాయించారు. ఈసారి బడ్జెటులో లేదు.

ఇంకొకటి ఏమిటంటే, ఇది కేంద్రానికి సంబంధించినది, మరి దీనికి మ్యాచింగ్ గ్రాంట్ ఎంత? ఇప్పటివరకూ ఎంత అసిస్టెన్సు క్రింద ఇచ్చారు? మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఎంత డబ్బు గ్రాంటు ఇచ్చారు? దయచేసి వివరంగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :- అధ్యక్షా, 3,65,849 గ్రూపులని ఇంతకు ముందు చెప్పాను. అందులో ఇప్పటివరకూ 1,97,779 గ్రూపులకు గాను రివాల్వింగ్ ఫండ్ కింద రూ.274 కోట్లు ఇవ్వడం జరిగింది. అందులో కూడా రిజర్వేషను బిలో పావర్టీలైన్ ఉన్న ఫ్యామిలీస్‌కి 30 శాతం ఈ స్కీము కింద ఎస్‌సిలను, 5 శాతం ఎస్‌టిలను కవర్ చేయడం జరిగింది. మిగతాది బలహీనవర్గాల

వారు.  గౌరవసభ్యులు కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం ఎవరెవరు ఎంతెంత ఇచ్చారని అడుగుతున్నారు.  1998-99 వరకూ ఒక లక్షా 97 వేల గ్రూపులలో 1,03,461 గ్రూపులకు కేంద్ర ప్రభుత్వం షేర్ చేసుకుని రూ.191 కోట్లు ఇవ్వడం జరిగింది.  అదే విధంగా 1998-99, 99-2000, 2000-2001 ఈ 3 సంవత్సరాలకు కలుపుకుని 79 వేల గ్రూపులకు గాను రూ.67 కోట్లు రాష్ట్రప్రభుత్వం ఇవ్వడం జరిగింది.  అదే కాకుండా ఎస్‌జిఎస్‌వై కింద 15,300 గ్రూపులకు రూ.16 కోట్లు ఇవ్వడం జరిగింది.  ఈ మూడు పథకాల కింద 1 లక్షా 97 వేల గ్రూపులకు గాను రూ.274 కోట్లు రివాల్వింగ్ ఫండ్స్ ఇవ్వడం జరిగింది.  బ్యాంకుల గురించి అడిగేరు.  బ్యాంకు లింకేజి కింద 6 మాసాలు పూర్తి చేసుకున్న గ్రూపులన్నింటికి ఇంతవరకూ 1 లక్షా 22 వేల 362 గ్రూపులకు రూ.215 కోట్లు బ్యాంకు లింకేజీ కింద వారికి అప్పు సౌకర్యం కల్పించడం జరిగింది.

డా. కె. లక్ష్మణ్ :-  మేడమ్ స్పీకర్, మంత్రి గారు జవాబు చెబుతూ 3 లక్షల పైచిలుకు డ్వాక్రా గ్రూపులకు, ఒక లక్ష పై చిలుకు సభ్యులకు మాత్రమే ఈ యొక్క రివాల్వింగ్ ఫండ్ అందజేయడం జరిగిందని చెబుతున్నారు. వాస్తవానికి ఒక ఏడాది పూర్తి చేసుకుని దాదాపు 15 నెలలు, ఒకటిన్నర సంవత్సరాలైన గ్రూప్పు అనేకం ఈరోజు రివాల్వింగ్ ఫండ్సు కోసం ఎదురు చూస్తున్నారు. ఎప్పటిలోగా ఈ రివాల్వింగ్ ఫండు అందజేస్తారు?  దాదాపు 49 లక్షల సభ్యత్వం ఉందని,  3 సంవత్సరాలలో 80 లక్షల సభ్వత్వం కావడానికి ప్రణాళిక రూపొందించామని ఇటీవల మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది.

ఉ. 10.10

ఈ యొక్క పథకం ఏ విధంగా ఉంటుంది ? 80 లక్షల గ్రూపులకు ఏవిధంగా చేస్తారు ? దీనితోపాటు చంద్రకాంతి పేరుమీద సౌరశక్తి లాంతర్లు డ్వాక్రా మహిళాగ్రూపులకు రు 1600 ల చొప్పున అమ్ముతున్నారనేది వాస్తవమా ? వారికి అవసరం ఉన్నా లేకపోయినా గ్రామీణ ప్రాంతాలలో ఉండేవారికి సౌరశక్తితో తయారుచేసిన లాంతర్లు అమ్ముతున్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ? ఎంతమందికి ఈ విధంగా ఇవ్వడం జరిగింది . కేంద్రప్రభుత్వం స్ప్రెసిస్ గోల్డ్ పేరుమీద రు 4 కోట్లు వి మెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు ఇవ్వడం జరిగింది . డ్వాక్రా గ్రూపు మహిళలకు శిక్షణ ఇవ్వడానికి గుంటూరు, నిజామాబాదు, వరంగల్, ఖమ్మం నాలుగుజిల్లాల్లో మొదటిదశ టేకప్ చేయాలని మిరపగాయలు, పసుపు తయారుచేయడానికి శిక్షణ నిమిత్తం ప్రభుత్వం ద్వారా రు 4 కోట్లు ఇవ్వడం జరిగింది . ఎంతమందికి శిక్షణ మన ప్రభుత్వం ఇచ్చింది ? ఇంకా ఎన్ని జిల్లాల్లో అమలుచేయాల్సి ఉంది ? మహిళా జన్మభూమి సందర్భంగా ముఖ్యమంత్రిగారు రు 45 కోట్లు ప్రత్యేకంగా డ్వాక్రా రివాల్వింగ్ ఫండ్ నిమిత్తం విడుదల చేస్తారని అన్నారు . దీనిని ఎప్పటిలోగా విడుదల చేస్తారు ? మంత్రిగారు స్పష్టమైన జవాబు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ టి . వెంకటరమణా రెడ్డి : అధ్యక్షా, మ్యాచింగ్ గ్రాంటు రూపంలో వచ్చిన డబ్బును ఖర్చుచేసేందుకు అధికారులకు ఏవయినా సూచనలు ఇచ్చారా ? డ్వాక్రా గ్రూపు సభ్యులకు నెలవారీ జీతాలు ఇస్తూ ఇతర వస్తువులు అమ్మడానికి ప్రభుత్వం ఏదయినా సూచన చేసిందా ?

శ్రీ కె . ఆర్ సురేష్‌రెడ్డి : అధ్యక్షా, గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు డ్వాక్రా గ్రూపుల ద్వారా వారు చేసున్న ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ చేయడానికి ప్రత్యేకంగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామనే మాట చెప్పారు . ప్రతి సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఈ సౌకర్యం ఉండడానికి, ప్రతిగ్రామంలో వారు తమ కార్యక్రమాలు చేసుకోడానికి వారు తమకు ఒక గది కావాలని అడుగుతున్నారు . ఇటువంటి సదుపాయం కల్పించడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ? గౌరవ మంత్రివర్యులు గత మూడు సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న డబ్బు గురించి బ్రేకప్ ఇవ్వడం జరిగింది .

ఇంతకుముందు సుమారు రు . 270 కోట్లు వచ్చిందనే మాట చెప్పారు . ఇందులో రాష్ట్రప్రభుత్వం వాటా ఎంత ? కేంద్రప్రభుత్వం వాటా ఎంత ఆ సమాచారం ఇవ్వాలని మనవిచేస్తున్నాను .

శ్రీమతి బి . శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ) ః అధ్యక్షా, మంత్రిగారు ట్రైనింగ్ సెంటర్లు, డ్వాక్రా బజార్లు జిల్లా కేంద్రానికి ఒకటి ఏర్పాటుచేస్తామని చెప్పారు . ఇప్పటికి ఎన్ని జిల్లాలు కంప్లీట్ చేశారు ? ఇంకా చేయాల్సినవి ఎన్ని ఉన్నాయి ? ఇంతేకాకుండా తాలుకా హెడ్‌క్వార్టరుకు ఒకటి చొప్పున ఏర్పాటుచేస్తే వారు తయారుచేసిన వస్తువులు మార్కెటింగ్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది . అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉందా ? ఇది కాకుండా డ్వాక్రా మహిళల కుటుంబానికి చెందినవారు ఎవరయినా అప్పుచేస్తే దానిని డ్వాక్రా మహిళల లోన్ల నుండి బ్యాంకులు పట్టుకుంటున్న మాట వాస్తవమేనా ? దానికి, దీనికి ఎటువంటి సంబంధం లేదు కాబట్టి మీరు ఈ విషయమై బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తారా ? ఇది కాకుండా మండలానికి ఒక మహిళా బ్యాంకు ఏర్పాటు చేస్తామని అన్నారు . ఇప్పటికి ఎన్ని మండలాల్లో ఉన్నాయి ? ఇంకా ఎన్ని మండలాల్లో ఏర్పాటుచేయవలసి ఉంది ?

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు సంబంధించి ముఖ్యంగా ఎస్‌సి, బిసి, ఎస్‌టి లకు ఎవరెవరికి ఎంతలాభం జరిగిందని తమద్వారా అడిగితే సమాధానం చెప్పలేదు . ప్రతిదానికీ విరు రోలింగ్ పబ్లిక్ క్రింద ఉపయోగపడుతున్నారు . ఈ క్రింది స్థాయి మహిళలకు ఉపయోగం ఉందా లేదా ? చెప్పండి .

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి ః అధ్యక్షా, లక్ష్మణ్‌గారు అసలు ఎన్ని గ్రూపులు వున్నాయని అడిగారు ఇప్పటికి 50 లక్షల మంది సభ్యులున్నారు . రాబోయేరోజుల్లో బిపిఎల్ ఫ్యామిలీస్ వారిని ఈ స్కీము క్రింద కవర్‌చేసి మహిళలకు స్వయం ఆర్థిక పరిపుష్టి కలిగించడానికి వారి కాళ్లమీద వారు నిలబడి కుటుంబ పోషణ జరుపుకునేందుకు మరీ ప్రత్యేకించి, రాష్ట్రప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత దీనిని స్ట్రెంగ్తెన్ చేయడం జరిగింది . 1994 వరకు ఈ రాష్ట్రంలో కేవలం 10వేల గ్రూపులు మాత్రమే ఉంటే 1994 తరువాత నేటి వరకు 3 లక్షల 55 వేల గ్రూపులను అదనంగా ఫాం చేయడం జరిగింది . మిగిలిన బిపిఎల్ ఫ్యామిలీలను అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వారందరికీ సౌకర్యం కలిగించడం జరిగింది . రివాల్వింగ్ ఫండ్ ఎప్పటిలోగా ఇస్తారు ? అన్నదానికి 3 లక్షల 65 గ్రూపులకు గాను 1 లక్ష 97 గ్రూపులకు ఇవ్వడం జరిగింది . మిగిలిన గ్రూపులలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నవారికి వచ్చే మహిళా జన్మభూమిలో ఎలిజిబిలిటి వున్న గ్రూపులు, ప్రతినిత్యం పొదుపు చేసుకుని , ఎకౌంట్లు రాసుకుని మీటింగులు పెట్టుకుని లెండింగ్ చేసుకున్నవారిని ఎలిజిబుల్ సం ఘాలుగా పరిగణనలోకి తీసుకుని వచ్చే మహిళా జన్మభూమిలో వారికి రివాల్వింగ్ ఫండ్ ఇవ్వడం జరుగుతుంది . సురేష్‌రెడ్డిగారు ఎవరెవరికి ఇచ్చారు అని అడిగారు . 98-99 వరకు 1 లక్ష గ్రూపులకు రు . 191 కోట్లు ఇచ్చాము . అందులో 80 శాతం కేంద్రప్రభుత్వం, 20 శాతం రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది . ఇది కాక 100 శాతం 79 వల గ్రూపులకు రు 66 కోట్లు రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది . మిగిలిన ఎస్‌జెఎస్‌పై ఎమౌంట్‌లో జిల్లావారీగా కేటాయించబడిన డబ్బులో 10 శాతం రివాల్వింగ్ ఫండ్ ఇవ్వవచ్చు . దీనికి గాను 75 శాతం సెంట్రల్ 25 శాతం స్లేట్ గవర్నమెంట్ ఇవ్వడం జరిగింది . ఇందులో భాగంగానే మన స్టేట్ గవర్నమెంట్ 25 శాతం ఇవ్వడం జరిగింది . ల్యాంపులు బలవంతంగా ఎవరికీ ఇవ్వడంలేదు . కరీంనగర్ జిల్లాలో దీనిని అమలుచేశారు తప్ప ఇతర జిల్లాల్లో ఎక్కడా చేయలేదు . అదేవిధంగా డ్వాక్రా బజార్ల గురించి అడిగారు . టిటిసి ట్రైనింగ్ సెంటర్లు రాష్ట్రవ్యాప్తంగా 22 ఏర్పాటు చేయబోతున్నాము . ఇప్పటికి 20 పూర్తి చేశాము ఇంకా 2 చేయవలసి ఉంది . డ్వాక్రా బజార్లు 22 జిల్లాల్లో పూర్తి చేయడం జరిగింది . ఇప్పటికి 7 పూర్తి అయినాయి, 5 నిర్మాణదశలో వున్నాయి, 2 ల్యాండ్ డిస్‌ప్యూట్‌లో వుండగా, 7 రెంటెడ్ భవనాలలో నడుస్తున్నాయి . తాలుకా హెడ్‌క్వార్టర్స్‌కు వీటిని

విస్తరిస్తారా అని అడిగారు .    తరువాత ఫేజులో  అవసరం అయినచోట తాలుకా కేంద్రాలలో వీటిని విస్తరించడం జరుగుతుందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .
ఉ.10.20

శ్రీ నోముల నర్సింహయ్య ః  అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.  మహిళలను సెల్ఫ్–హెల్ప్ గ్రూప్స్ పేరుతో రోలింగ్ స్టాక్ లాగ అటూ, ఇటూ తిప్పుతున్నారు.  ఎస్.సి, ఎస్.టి., బి.సి. మహిళలు ఎంతమంది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా లాభం పొందారో చెప్పమంటే చెప్పలేని పరిస్థితి వుంది.    ఎవరైనా మహిళలు, వారు ఎక్కడ నుంచి వచ్చినా సరే, వారిని మొబైల్ పబ్లిక్‌లాగ వాడుకుంటున్నారు, ఇది చాలా దారుణమైన విషయం.  ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బును మాత్రమే చూపించి, తాము డబ్బు ఇవ్వకుండా అన్ని రకాలుగా మహిళలకు అన్యాయం చేస్తోంది, వారిని దోపిడీ చేస్తోంది.  అందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ–ఎం పార్టీ సభ్యులు వాకౌట్ చేసారు)

మేడమ్ స్పీకర్ ః  నొ, జీరో అవర్,  దివాకరరావు గారూ, మాట్లాడండి.

(బి.జె..పి. సభ్యులచే అంతరాయం)

మీరు కావాలంటే మరొక నోటీసు ఇవ్వండి, then I will allow you to speak on the subject. But, now, I will not allow anybody.

డా.  కె.లక్ష్మణ్ ః  అధ్యక్షా, గతంలో ప్రభుత్వం మహిళా గ్రూప్‌లకు  రు.1.00 లక్ష ఇస్తామని చెప్పింది.  ...

మేడమ్ స్పీకర్ ః  No, I will not allow anybody.

శ్రీ ఎన్.దివాకర రావు (లక్సెట్టిపేట) ః   గత ఆగస్టు నెలలో సంభవించిన భారీ వర్షాల మూలంగా ఎన్.హెచ్.16 పై, మంచిర్యాల పట్టణంలో గల  ..........

(తిరిగి అంతరాయం)

అధ్యక్షా, హౌజ్ ఆర్డర్‌లో లేదు, నన్ను ఏమి మాట్లాడమంటారు?

మేడమ్ స్పీకర్ ః మాట్లాడండి,

శ్రీ ఎన్.దివాకర రావు ః  నేను మాట్లాడేది అర్థం కావాలి కదా,

(శ్రీ టి.వెంకట రమణారెడ్డి చే తీవ్ర అంతరాయం)

MADAM SPEAKER: I am sorry I will not allow anybody. ఇదేమి పద్ధతండీ? No, I will not allow anybody. ఇంద్రసేనారెడ్డిగారూ, మీరు మీ సభ్యులకు చెప్పండి. What is this? You have to control your Members. మీరు బి.ఎ.సి.లో ఏమన్నారు, ఇక్కడకు వచ్చి ఏమి చేస్తున్నారు? ఆయా పార్టీలకు సంబంధించిన లీడర్స్ మీ సభ్యులను కంట్రోల్ చేసుకోలేరా? మీరు ఇంకొక ఫార్మ్‌లో వస్తే, నేను అలా చేస్తాను. ఇదేమి పద్ధతి?

శ్రీ టి.వెంకట రమణా రెడ్డి : ఇది మహిళలకు సంబంధించిన ఇంపార్టెంట్ ఇస్యూ. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : మీకు ఎంతసేపు కావాలంటే, అంతసేపు అవకాశం ఇస్తారా? దానికి ఒక టైమ్, ప్రొసీజర్, సిస్టమ్ వుంది. This is not advisable.

శ్రీ టి.వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలోని మహిళా గ్రూప్ సభ్యుల పరిస్థితి ఎలా వుందంటే, కాల్గేట్ టూత్ పేస్ట్, సబ్బులు, పౌడర్లు, ఫిలిప్స్ బల్బులు అమ్మే పరిస్థితి వుంది. ఈ విధంగా మహిళలను రోడ్లపై తిప్పుతున్నారు. మొన్న సిరికొండ గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ కొత్లాపూర్ మండల హెడ్‌క్వార్టర్స్‌లో నన్ను కలిసినపుడు, ఏమమ్మా, ఇక్కడ తిరుగుతున్నావని అడిగితే, కలెక్టర్ గారు సబ్బులు, పేస్ట్‌లు అమ్మమని తిప్పుతున్నారని చెప్పింది. నీ ఆలోచన ఏమిటంటే, ఈ విధంగా నాచేత సబ్బులు, పేస్ట్‌లు అమ్మిస్తున్నారు, జీపు కిరాయిలు, బస్సు ఛార్జీలు నా చేతినుంచి పెట్టుకుని తిరుగుతున్నాను, నేను ఇంటికి వెళ్లిన తరువాత పనిచేసే పరిస్థితి లేదు, ఏమైనా అంటే కలెక్టర్‌గారు కోప పడతారని తిరుగుతున్నానని చెప్పింది.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వానికి మహిళలపట్ల గౌరవ భావం వుంది. వారికి ఆర్థిక పరిపుష్టి కల్పించడానికి కావలసిన ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం కాని మహిళలను అగౌరవ పరచాలనే ఉద్దేశ్యం మా ప్రభుత్వానికి లేదు. వారికి అన్ని సౌకర్యాలూ కల్పిస్తాము కాని, ఏమైనా సమావేశాలకు పిలిపించే ఖర్మ ప్రభుత్వానికి లేదు. మహిళలలో చైతన్యం కలిగించి, వారి ఆర్థిక స్తోమత పెంచాలనేది ప్రభుత్వ లక్ష్యం. 1994 తరువాత వారి సంఖ్య ఎంత పెరిగిందో ఒకసారి పరిశీలిస్తే అర్థమవుతుంది. ఎక్కడైనా ఎవరైనా విమర్శించినా, అది రాజకీయ దురుద్దేశ్యంతో చేసిందే తప్ప వాస్తవం కాదు. తెలుగుదేశం ప్రభుత్వానికి మహిళలపట్ల పూర్తి గౌరవం వుంది. వారిని అన్ని రకాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

## జీరో అవర్

శ్రీ ఎన్.దివాకర రావు : అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే విషయం ఆర్ అండ్ బి శాఖకు సంబంధించింది. గత ఆగస్టు నెలలో రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంవల్ల మంచిర్యాల పట్టణంలోని ఎన్.హెచ్.16 వద్ద గల 113 మీటర్ల బ్రిడ్జ్, ప్రారంభించబడిన 12 సంవత్సరాలకే నామ రూపాలు లేకుండా పోయింది. ఆ సమయంలో ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతానికి రావడం జరిగింది. మంచిర్యాల పట్టణం చాలా పెద్ద పట్టణం. సింగరేణి కాలరీస్ కాలనీ, పైప్ ఇండస్ట్రీస్, ఇంజనీరింగ్ కాలేజీ, ఇంకా అనేక కాలేజీలు, 100 బెడెడ్ హాస్పిటల్, ఇంకా 100 మంది డాక్టర్లు వుండే ప్రాంతమది. ఆనాడు ఆ బ్రిడ్జ్ కొట్టుకుపోవడంవల్ల దాదాపు 7 రోజుల పాటు ఆ ప్రాంతానికి, ఇతర ప్రాంతాలతో రాకపోకలు బంద్ అయిపోయాయి. అప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతానికి వచ్చిన

సందర్భంలో, ఆ సమస్యను వారికి విన్నవించినప్పటికీ, ఆ బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి టెండర్లను పిలవలేదు. ఒకవేళ టెండర్లను పిలిచినట్లయితే, 2 సంవత్సరాల సమయం పడుతుందని సంబంధిత అధికారులు చెప్పడం జరిగింది. అందుచేత అక్కడ ఒక బెయిలీ బ్రిడ్జ్ అవసరం ఎంతైనా వుంది. అక్కడ ఏ మాత్రం వర్షం పడినా రాకపోకలు పూర్తిగా బంద్ అయిపోతాయి. రోజూ వేలాది వాహనాలు తిరిగే ప్రదేశం. అందుచేత ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని టెండర్లను ఎప్పుడు పిలుస్తారు, పనులను ఎప్పుడు చేపడతారు, ఎప్పుడు పూర్తి చేస్తారనేది వివరంగా చెప్పాలని, ఈలోగా బెయిలీ బ్రిడ్జిని అక్కడ ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఇది వరకే ముఖ్యమంత్రి గారికి ఆ విషయాన్ని విన్నవించాము కాబట్టి ఆ బ్రిడ్జిని ఎప్పుడు పూర్తి చేస్తారని స్థానిక ప్రజలు అడుగుతున్నారు. మంత్రిగారు సరిగ్గా సమాధానం చెప్పకపోయినట్లయితే ప్రభుత్వాన్ని, స్థానిక శాసన సభ్యుడినైన నన్ను పూర్తిగా అపార్థం చేసుకునే అవకాశం వుంది కాబట్టి, అక్కడి ప్రజలలో నిరుత్సాహాన్ని పోగొట్టి, హైటెక్ ప్రభుత్వం హైటెక్ పద్ధతులలో చర్యలను చేపట్టి, వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయవలసిందిగా వారిని కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు చక్కటి సమాధానం చెప్పాల్సిందిగా కూడా కోరుతున్నాను.

శ్రీ కె.విజయ రామారావు : అధ్యక్షా, దానికి పూర్తి సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నప్పటికీ, నేను నోట్ చేసుకున్నాను, తప్పకుండా వారికి తెలియజేస్తాను.

శ్రీ టి.వెంకట రమణారెడ్డి : ఇది మైనర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించింది. వృధాగా సముద్రం పాలవుతున్న గోదావరి నీటిని వినియోగించుకోవాలని ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు సంబంధించిన 10 గ్రామాలకు నీరందించడానికి

**جناب سید سجاد-** محترمہ اسپیکر صاحبہ میں آپ کی توجہہ شہر حیدر آباد میں جو اوقاف کی جائیدادیں تباہ و برباد ہو رہی ہیں کی جانب مبذول کروانا چاہتا ہوں- غنڈے اور لینڈ گرابرس اوقاف کی جائیدادوں کو قبضہ کرتے وقت حکومت کی جانب دیکھتے ہیں، لیکن یہ واقعہ ایک ایسا واقعہ ہے جسمیں پولیس آج سے آٹھ سال قبل گرین لینڈ گیسٹ ہوز کے بازو اوقاف کی اڑھائی ہزار گز زمین کو ٹاسک فورس آفس قائم کرنے کی غرض سے حاصل کیا اور آٹھ ہزار روپئے کرایہ فکس کیا، لیکن آج تک ایک پیسہ بھی وقف بورڈ کو نہیں دیا گیا اور ناجائز قبضہ وقف کی زمین پر آج تک قائم ہے- Road Winding کہ نام پر پانچ سو گز زمین چلی گئی جبکہ آج تک وہ وقف ہے- سنٹر وقف کہ تحت زمین کہ جگہ دوسری سرپلس لینڈ (Surplus Land) دی جائے- یہ کروڑوں روپیوں کی جائیداد ہے - یہاں پر ہوم منسٹر صاحب موجود ہیں میں آپ کے ذریعہ سے حکومت سے ناجائز قبضہ کی برخواستگی اور بقایا کرایہ کی ادائیگی کا پر زور مطالبہ کرتا ہوں- تاکہ بیناریٹی نوجوانوں کے لئے وہاں ہاسٹل قائم کیا جاسکے اور اس کی آمدنی بیناریٹی نوجوانوں کی تعلیم اور دوسرے اخراجات کے لئے استعمال ہو- بیناریٹی کے ساتھ ناانصافی ہو رہی ہے- پولیس اور غنڈوں میں کیا فرق ہے؟ جبکہ ایک ہزار کروڑ سے زیادہ پولیس کا بجٹ ہے آپ اس کا کرایہ تک نہیں دے رہے ہیں- فورا اس بلڈنگ کو خالی کرنے کی ہدایت دیجئے- تاکہ ہم بیناریٹی کے لئے ہاسٹل قائم کر سکیں- میں آپ سے مطالبہ کرتا ہوں کہ آپ یہاں پر ہم کو assurance (تیقن) دیجئے - تاکہ مسلم طلباء جو باہر سے آتے ہیں وہ ہاسٹل میں ٹہر سکیں -

**ٹی دیویندر گوڑ(وزیر داخلہ)** - ابھی جو آپ کرایہ کے بارے میں بولے ہیں اس پر proper action لیتا ہوں اور فوری تخلیہ کرواتا ہوں -

శ్రీ నోముల నర్సింహయ్య: మనము మొన్ననే నారాయణ్‌పూర్ మండలం, వాయల్పాడు గ్రామానికి చెందిన తండాలో ఆంబోతు లక్ష్మిని సిఆర్‌పిఎఫ్ పోలీసులు మూకుమ్మడిగా , సామూహిక మానభంగం చేసిన విషయంలో సుమారుగా మూడు గంటలసేపు సభలో చర్చించాము. నేను నిన్న నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి చూసాను. ఆమెను అక్కడికి తీసుకువచ్చారు. ఆ భాదితురాలికి ఇప్పటివరకూ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. నిన్నటి పరిస్థితి చూస్తే ఆమెకు ఇవ్వలేదు. మా వాళ్లను నిన్న అక్కడికి పంపించి రు.500/-, కొన్ని బట్టలు ఇప్పించడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితి చూసినట్లయితే 'బోలో బాస్'అని ఈ రోజు డెక్కన్ క్రానికల్ పేపర్లో వచ్చింది. పరిస్థితి తీవ్రంగా ఉంది. హోమ్ మినిస్టర్‌గారు ఒప్పుకుంటున్నారు. కాని చర్య మాత్రం లేదు. They are saying, " PWG behind the rape." ఇక్కడున్న పరిస్థితిని ఒక్కసారి గమనించినట్లయితే తెలుస్తుంది. డి.ఎన్.ఏ పరీక్షకు పంపించామనీ, అసలు వాస్తవ నేరస్థులను ఇంతవరకూ అరెస్ట్ చేయలేదు. మొన్ననే వైకేరియస్ లయబిలిటీగా అక్కడ ఉన్నారని ఆ సబ్ ఇన్స్‌పెక్టర్‌ని సస్పెండ్ చేశారు. వాస్తవంగా ఫోరెన్ సిక్ ల్యాబ్ కి పంపించడం మంచిదే, కానీ అది పోలీస్ డిపార్ట్‌మెంట్‌వారి కంట్రోల్‌లో ఉంది. ఆమెకు ఇప్పటివరకూ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయకపోవడం ఒక వైపు నుండి సామూహిక మానభంగాలు, మరొకవైపు నుండి ఎస్.ఐ ఎక్కడో ఒక అమ్మాయిని ఉంచుకొని అడిగింది ఇవ్వలేదనిచెప్పి నిప్పు పెట్టే ప్రయత్నం ........

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అన్‌పార్లమెంటరీ వర్డ్ వాడారు.........

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ విధంగా దళితుల మీద మానభంగాలు, అత్యాచారాలు ఈ పోలీసుల విజన్‌గా ఉందా? విజన్‌ని నిర్ణయించారా? ఒకవైపు చూస్తే ఆమెకు ఏ విధమయిన రక్షణ, ఆర్థిక సహాయం లేదు. వారు ప్రకటించిన ఆర్థిక సహాయం ఆమెకు చేరలేదు. జాయింట్ కలెక్టర్ వెంటనే డబ్బులు ఇస్తామని అన్నారు. డబ్బులు ఇవ్వలేదు. మంత్రిగారు ఈ విషయంలో సమాధానం తెలపాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: జీరో అవర్‌లో ......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అన్‌పార్లమెంటరీ ఉంటే తీయండి....

SRI NOMULA NARASIMHAIAH: What is unparliamentary?

MADAM SPEAKER: If it is unparliamentary, I will expunge from the records.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: గౌరవ సభ్యులకి జీరో అవర్‌అని తెలిసినా, ఇంత ఎలాబరేట్‌గా పోతే మాకు చెప్పడానికి ఇబ్బంది అవుతుంది. వారు రైజ్ చేసిన పాయింట్స్ వెరిఫై చేయిస్తాను. We will definitely look into the matter.

శ్రీ ఆర్.పి. భాంజ్‌దేవ్ (సాలూరు) : సాలూరు నియోజకవర్గంలో, రాంబద్రి మండలంలో కొండ క్రింది ప్రాంతంలో............

( అంతరాయం )

( సి.పి.ఐ(యం) పార్టీకి చెందిన శాసనసభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య పోడియం వద్దకు వచ్చారు. )

మేడమ్ స్పీకర్ః మీ పద్ధతి బాగా లేదు. మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రభుత్వ పద్ధతి బాగా లేదు

మేడమ్ స్పీకర్ః బిఏసిలో చర్చించింది అవసరం లేదా? ఇది ఏమి పద్ధతి

( గౌరవ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ డి. రాగ్యానాయక్, డా.పి. శంకరరావు, శ్రీ డి. నాగేందర్ పోడియం వద్దకు వచ్చారు )

మీరు ఇలాగే చేస్తే, నేను 304 అన్నీ పోస్ట్‌పోన్ చేస్తాను. అన్నీ పోస్ట్‌పోన్ చేస్తాను. మీరు ఇలాగే చేస్తే అన్నీ పోస్ట్‌పోన్ చేస్తాను. మీరు ఈ విధంగానే చేయండి. నేను అన్నీ పోస్ట్‌పోన్ చేస్తాను. You cannot expect answers from the Government during the zero hour.మెన్షన్ చేసేవరకు ఒక పద్ధతి ఉంది. మీరు ఇలాగే చేస్తే ఎలా?

ఉ.10.40

(అంతరాయం)

మెన్షన్ చేయడం వరకు ఒక పద్ధతి ఉంది. ఈ విధంగా చేస్తూ ఉంటే మిగిలిన బిజినెస్ అంతా పోస్ట్‌పోన్ చేస్తాను.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: This is not a new issue. They have not fulfilled the commitment. The issue is very important. Madam Speaker, assurance is given in this August House and it is not fulfilled.

(INTERRUPTIONS)

SRI NOMULA NARASIMHAIAH: Prima facie case is made out. What is the action taken?

MADAM SPEAKER: You cannot expect answers during the zero hour.

(INTERRUPTIONS)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, జీరో అవర్‌లో ఏదైన ఒక అంశాన్ని సభ్యులు అప్పటికప్పుడు చెపుతారు. దానికి సంబంధించిన సరైన సమాచారం ఒక్కో పర్యాయం సంబంధిత శాఖల మంత్రుల వద్ద ఉండకపోవచ్చు. అందువల్ల మంత్రులు నోట్ చేసుకొని తరువాత సమాధానం చెప్పే సాంప్రదాయం ఈ సభలో ఉంది. అందుకే వారడిగిన దానికి వెంటనే స్పందించలేకపోయాను. మా దగ్గర ఉన్న సమాచారం చెప్పమంటే నేను చెపుతాను.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) :- సోమవారానికి సమాచార సభలో పెడతానని మంత్రి గారు ఆ రోజు చెప్పారు. సభలో చెప్పిన విధంగా ఆయన ఎందుకు సమాచారం అందించడం లేదు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- జీరో అవర్‌ని పూర్తి చేయండి. నేను రెండు నిమిషాల్లో సమాచారాన్ని తెప్పించుకొని సభలో చెపుతాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :-మొన్న సభలో చెప్పిన విషయం ఏమైంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :-తప్పని సరిగా మొన్న చెప్పిన విషయానికి కట్టుబడి ఉన్నాము. I will verify and tell. Meanwhile you complete.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మేడమ్ స్పీకర్ :- జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి ? ఉంటుందా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఉంటుంది. నేను కోట్ చేస్తాను.

మేడమ్ స్పీకర్ :- కోట్ చేయండి. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ప్రవర్తిస్తే ఎట్లా అండీ.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- కోట్ చేస్తానండి. మనం కొన్ని రూల్స్‌ని పెట్టుకొన్నాము. దీంట్లో 'డి.ఎస్ ' సెక్షన్ ఉంది. అదే 'దబాయింపు సెక్షన్ ' ఇక్కడ ఎవరేది చెపితే అదే జరుగుతుంది.

మేడమ్ స్పీకర్ :- ఇప్పుడదే జరుగుతోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- ఆ సెక్షన్ ప్రకారంగానే నేను రెయిజ్ చేస్తున్నాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నర్శింహయ్య :- 304 లో చర్చకు వచ్చినప్పుడు రెండు రోజుల్లో సమాధానం చెపుతానని మంత్రి చెప్పారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- మీకు రెండే సంగతులు తెలుసు. గొడవ చేయడం, అవసరమైతే పోడియం దగ్గరకి రావడం, అల్లరి చేయడం.

శ్రీ ఆర్.పి.భంజ్‌దేవ్ :- అధ్యక్షా, సాలూరు నియోజకవర్గములో ఉన్న రామభద్ర మండలంలో కొండకుండి గ్రామములో మొన్న 15వ తేదీన గిరిజనులు, వెనుకబడిన వర్గాల వారికి సంబంధించిన 160 గుడిసెలు కాలిపోయాయి. ప్రాణ నష్టం

జరుగలేదు కానీ ఆస్థినష్టం అపారంగా జరిగింది. మా జిల్లా కలెక్టర్‌ని అడిగితే 2000-2001 సంవత్సరానికి సంబంధించిన ఐ.ఎ.వై. అలాట్‌మెంట్ అయిపోయిందని అంటున్నారు. మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని, హౌజింగ్ శాఖ మంత్రి గారిని కోరేదేమంటే స్టేట్ రిజర్వు కోటా నుండి శాశ్వత గృహాలను మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ప్రభాకరరెడ్డి :- అధ్యక్షా, నేను నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాము.

డా. కె. రేవతీపతి (టెక్కలి) :- అధ్యక్షా, ఇది పంచాయితీ రాజ్ శాఖ మంత్రి గారికి సంబంధించిన విషయం. టెక్కలి నియోజక వర్గంలో టెక్కలి మరియు కాశీబుగ్గ రెండు ప్రధాన పట్టణాలు ఉన్నాయి. ఇక్కడ త్రాగడానికి నీటి గురించి రెండు కి.మీ. దూరం వెళ్లినా బిందెడు నీరు దొరకని పరిస్థితి ఉంది. టెక్కలిలో దాదాపు 40 వేల మంది జనాభా ఉన్నారు. సుమారు 8 లక్షల లీటర్ల నీరు అన్ని సోర్సెస్ నుంచి అవేలబిలిటీ ఉంది. Whereas, the requirement is more than 30 lakh litres of water. దీనికి పంచాయితి రాజ్ శాఖ వారు వాటర్ సోర్సెస్‌ని గుర్తించి 80 లక్షల రూపాయల ఎస్టిమేట్‌తో ప్రభుత్వానికి ఆల్‌రెడీ ప్రపోజల్స్ పంపించడం జరిగింది. గ్రామ పంచాయితీ వారు 10 శాతం పబ్లిక్ కాంట్రిబ్యూషన్ క్రింది రిజొల్యూషన్ కూడా వ్రాసి పంపించడం జరిగింది. ప్రభుత్వం నుండి ఇంత వరకు ఎటువంటి యాక్షన్ లేదు. కాశీబుగ్గ పట్టణంలో 25 వేలకు పైగా జనాభా ఉన్నారు. రెండు సంవత్సరాల క్రిత ం ఉద్దానం వాటర్ సప్లయి క్రింద ట్యాంకులను నిర్మించడం జరిగింది. డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్స్ వేసినా నీటి సరఫరా జరగడం లేదు. నిర్మించిన ట్యాంకులు నిరుపయోగముగా ఉన్నాయి. ఆక్సిలరేటెడ్ అర్బన్ వాటర్ సప్లయి క్రింద గానీ, ఆర్.డబ్లు.ఎస్. క్రింద గానీ ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రెండు పట్టణాల్లో ఉన్న 70 వేల జనాభాకి నీటి సరఫరా చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి :- అధ్యక్షా, నేను నోట్ చేసుకొన్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, బషీర్‌బాగ్‌లోని చంద్రానగర్ అనే మురికి వాడలోని సర్వే నెం.7 లో ఉన్న వారిని కాదని అక్కడ ఉన్న ప్రయివేటు వారికి బిల్డింగ్ పర్మిషన్ ఇచ్చారు. వారు పిటీషన్ ఇచ్చారు. దీన్ని పిటీషన్ కమిటీకి పంపించండి.

( గౌ. సభాపతికి పిటీషన్‌ను సమర్పించారు )

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :- అధ్యక్షా, మనకు గూడు కట్టి నీడ నిచ్చే సాగరసంగము పిటీషన్. వారి ఆర్థిక పరిస్థితులు చూడడానికి అనంతరామన్ కమీషన్ 1968 లో వేశారు. వారు రిపోర్ట్ ఇచ్చారు.

మేడమ్ స్పీకర్ :- పిటీషన్‌ని మీరు పంపించండి. మెన్షన్ చేస్తే సరిపోతుంది. 5 నిమిషాలు చదువుతారా ?

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ బి. గోవర్ధన్ (ఆర్మూరు) :- ఆర్మూరు గవర్నమెంట్ జూనియర్ ఉర్దూ కాలేజీలో జూనియర్ లెక్చరర్ పోస్టులు 1994 నుండి ఖాళీగా ఉన్నాయి దయచేసి వాటిని భర్తీ చేయించాలి.

( గౌ. సభాపతికి పిటీషన్‌ను సమర్పించారు )

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All papers are deemed to have been laid on the Table of the House.

1. A copy in each of G.O.Ms.Nos.423 & 424, General Administration (SR) Department, dt.13-12-2000 with which amendments issued to Andhra Pradesh Legislators' Motor Car Advance Rules, 1988 and 1991 respectively, as required under Section 13(3) of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953.

2. A copy of the 39th Annual Administration Report of Andhra Pradesh State Road Transport Corporation for the year 1998-99, as required under Section 35(3) of the Road Transport Corporation Act, 1950.

3. A copy of the 22nd Annual Report of A.P.State Seeds Development Corporation Limited for the year 1998-99, in compliance with Section 619-A of the Companies Act, 1956.

4. A copy of the Report and Accounts of A.P.State Minorities Finance Corporation Limited for the year ending 31st March, 1997, in compliance with Section 619(A) of the Companies Act, 1956.

5. A copy of the Annual Report of A.P.State Minorities Commission for the year 1999-2000 as required under Section 13 of Andhra Pradesh State Minorities Commission Act, 1998.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2001 ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) బిల్లు

SRI B.V.MOHAN REDDY, (Deputising the Minister for Municipal Administration and Urban Development): Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2001."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2001 ఆంధ్ర ప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు

SRI B.V.MOHAN REDDY, (Deputising the Minister for Municipal Administration and Urban Development): Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2001."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

ఉ. 10.50

**2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)**

**గ్రాంట్లకొరకు అభ్యర్థన**

అభ్యర్థన నెం.**XXXVIII** – వ్యవసాయం

అభ్యర్థన నెం.**XXXIX** – ఉద్యానవనములు

అభ్యర్థన నెం.**XLIV** – అడవులు

అభ్యర్థన నెం.**LIV** – పౌరసరఫరాలు

అభ్యర్థన నెం.**XLIII** – సహకారం

అభ్యర్థన నెం.**XL** – పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి

అభ్యర్థన నెం.**XLI** – మత్స్యాగారములు (ప్రతిపాదించబడినవి)

SRI T. DEVENDER GOUD:(Deputising the Minister for Agriculture ) Madam, I beg to move:

> "That he Government be granted a sum not exceeding Rs.375,62,96,000/- under Demand No.XXXVIII-Agriculture."
>
> "That the Government be granted a sum not exceeding Rs.70,56,11,000/- under Demand No.XXXIX-Horticulture."

SRI CH. AYYANNAPATHRUDU: Madam, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs.246,84,47,000/- under Demand No.XLII - Forests.

SRI N. JANARDHAN REDDY: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.679,87,83,000/- under Demand No.LIV- Civil Supplies Administration.

SRI CHIKKALA RAMACHANDRA RAO: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.92,23,68,000/- under Demand No.XLIII - Co-operation."

SRI NIMMALA KISTAPPA: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.160,69,51,000/- under Demand No.XL - Animal Husbandry and Dairy Development."

SRI N. NARASIMHA RAO: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.21,70,46,000/- under Demand No.XLI - Fisheries."

MADAM SPEAKER: Demands moved. Cut-Motions from Sl.No.1 to 89 are deemed to have been moved.

Dr. G. CHINNA REDDY (Wanaparti) : Madam, I am on a Point of Order.

MADAM SPEAKER: What is your Point of Order?

Dr.G. CHINNA REDDY: A budget provision of Rs.372.14 crores is made during 2001-2002 under the Demand of Agriculture. వారు బడ్జెటు స్పీచ్‌లో అగ్రికల్చర్ బడ్జెటు ప్రొవిజను గూర్చి చెప్పడం జరిగింది. దాని తరువాత ఈరోజు గౌరవ మంత్రి గారు వ్యవసాయ శాఖ తరఫున మంత్రి వర్యులు హోమ్ శాఖ మంత్రి గారు మూవ్ చేసిన బడ్జెటులో రూ. 375 కోట్లు అన్నారు. ఇందులో రూ. 62లక్షల 96 వేలు వున్నాయి. మేము దేనిని నమ్మాలి. రూ. 372 కోట్లు కరెక్టా లేక రూ. 375 కరెక్టా? అదేవిధంగా హార్టీకల్చర్ , ఫైనాన్స్ మినిష్టర్ బడ్జెట్ స్పీచ్‌లో 2000-01 కి రూ. 70.56 కోట్లని చెప్పారు. ఇక్కడ మూవ్ చేసిన , మీరు మాకు సర్క్యులేట్ చేసిన డిమాండ్ పుస్తకంలోది కరెక్టా లేక మీరు చెప్పినది కరెక్టా అన్న విషయాన్ని మాకు మీరు క్లారిఫై చేయాలి. - - -

SRI T. DEVENDER GOUD: Madam, we will verify. If any deviation is there we will verify it.

MADAM SPEAKER: The House is adjourned for fifteen minutes for Tea.

(The House then adjourned at 10.55 A.M for Tea break.)

---

సభ తిరిగి 11.10 నిముషములకు సమావేశమైనది.
(గౌ. ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## (1) ప్రపంచ బ్యాంకు మరియు నాబార్డు నిధులతో చేపట్టిన రాష్ట్ర రహదారులు జాతీయ రహదారులు వేయడంలో ఆవకతవకలను గురించి

MR.DEPUTY SPEAKER: Now let us take matters under rule 304.

శ్రీ కె.విజయరామిరెడ్డి (ఉదయగిరి) : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఆర్ అండ్ బి రోడ్లు రమారమీ 2500 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. స్టేటు హైవే ప్రాజెక్టు క్రింద రమారమీ 1400 కోట్ల రూపాయల పైచిలుకు పనులు జరుగుతున్నాయి. హజార్డు మిడిగేషన్ క్రింద రమారమీ 200 కోట్ల రూపాయల పైచిలుకు పనులు జరుగుతున్నాయి.ఎపిఆర్ఇపి క్రింద 350 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. అదే విధంగా నాబార్డు క్రింద 450 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఉదేశ్యంతో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, జిరో అవర్లో మన వాళ్లు లేచి కొంతమంది అడిగినప్పుడు నేను కొంత సమాచారం తెప్పించాను. డబ్బులు ఏమీ ఇవ్వలేదని వాళ్లు చెప్పాడం జరిగింది. వి.ఎ.ఒ. నల్గొండ, బాబురావు అనే వ్యక్తి ఎస్.బి.హెచ్. బ్యాంక్ చెక్ నెం .9915141, నల్గొండ , 24వ తారీఖున 25 వేల రూపాయల చెక్ తీసుకొని పోయాడు. మాకు మొత్తం క్యాష్ తీసుకొని రండి అది కూడా మా లీడర్సును అడిగిన తరువాత నేను తీసుకుంటాను అని ఆవెడ చెప్పడం జరిగింది. ఆ కారణంతోటే నేను ఇవ్వలేదని చెప్పడం చాలా పొరపాటు. వెంటనే మా వాళ్లు వెళ్లారు. 24వ తేదీనే చెక్ నెంబరుతో సహా వెరిఫై చేయమని అన్నాను.

ఆ వ్యక్తి వెళ్లాడులే అని చెప్పి కూర్చొంటే కుదర్దు అని చెప్పాను. ఈ ఫ్లోర్ల్ మీద చెప్పిన తరువాత ఏ విధంగా ఇవ్వకుండా ఉంటాము. ఖచ్చితంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పి మీద్వారా గౌరవ శాసన సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ డి.ఎస్ .రెడ్యానాయక్:అధ్యక్షా, నల్గొండలో గిరిజన లక్ష్మీ అనే మహిళ మీద 5గురు సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్స్ రేప్ చేశారని చెప్పి రైజ్ చేయడం జరిగింది. ఆ విషయం మీద గౌరవ హోం మంత్రిగారు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా, ఇల్లు , జాగా ఇస్తామని చెప్పడం జరిగింది. దాని మీద మేము సంతృప్తి చెందలేదు. ఆ తరువాత గౌరవ ప్రతిపక్ష నాయకులు వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి సలహ అడిగారు వారు సలహా చెప్పారు. నేను, రాగ్యానాయక్‌గారు, గోవర్ధనరెడ్డిగారు మాట్లాడి డిసైడ్‌చేయమని చెప్పడం జరిగింది. కనీసం 2 లక్షల రూపాయలు ఇవ్వమని చెబుతూ మాట్లాడడం జరిగింది. హోం మంత్రిగారి చాంబర్సులో కూర్చొని నేను, నర సింహయ్యగారు,గోవర్ధనరెడ్డిగారు, రాగ్యానాయక్‌గారు మాట్లా డుకొని 2 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా, 2 ఎకరాల భూమి, ఇల్లు, హౌస్ సైట్ , అక్కడ కాకుండా వేరే చోట ఉంటే కొంత గౌరవం ఉంటుందని వేరే చోట ఇల్లు కట్టించి ఇవ్వమని చర్చించి ఒప్పించడం జరిగింది. పూర్తిగా ఎంక్వైరీ చేసిన తరువాత ఎస్.ఐ.ని సస్పెండు చేస్తామని చెప్పడం జరిగింది. పోయిన సోమవారం రోజున హోం మంత్రిగారు ఒక స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది. కాని ఇంతవరకు ఏమి జరగలేదు. దాని మీద వేరే భిన్న కథనాలు వినపించడం జరిగిందని ఈ రోజు పేపర్లో వచ్చింది. 25 వేల రూపాయలు తీసుకుపోవడం జరిగిందని హోం మంత్రిగారు అంటున్నారు. ముఖ్యమంత్రిగారికి ఒక మాట చెప్పి రెండు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి 25 వేల రూపాయలు తీసుకొనిపోతే ఎట్లా తీసుకొంటారండి? ఒప్పుకున్నారు కాబట్టి ఖచ్చితంగా చెల్లించండి. ఆమెకు ఇప్పటికి మూత్రం వెంబడే బ్లడ్ వస్తుంది. నిమ్స్‌లో ఆమె ట్రిట్‌మెంటు తీసుకొంటోంది. ఇంత అన్యాయం జరుగుతూవుంటే హోం మంత్రిగారు మేము పోతే ఆమె తీసుకోలేదని చెప్పడం ప్రజలను ప్రక్కదోవ పట్టించే కార్యక్రమం తప్ప వేరే కాదు. అందుకోసం గౌరవ హోం మంత్రిగారు వారి మాటకు స్టికాన్ అయి వెంటనే ఆమెకు ఎక్స్‌గ్రేషియా,ఇల్లు, జాగా , కావలసినవి వెంటనే చెల్లించి దోషుల మీద ఖటినంగా శిక్షించి ఈ హౌస్‌లో స్టేటుమెంటు ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:అధ్యక్షా, ఈ ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో ఏది అయితే కమిట్‌మెంటు చేశామో దానికి కట్టుబడి ఉంటాము. 24వ తారీఖున చెక్‌తో సహా వెళ్లిన తరువాత , వాళ్లు మా లీడర్సును అడుగుతాము మీరు కాష్ మొత్తం తీసుకొని రండి అని చెప్పిన తరువాత అధికారులు వెంటనే ఏమి చేస్తారు చెప్పండి దెఆర్ జస్టు వెయిటింగ్, మళ్లీ ఏమి కావాలో మాట్లాడి అరేంజిమెంటు చేస్తాము. దానిని డిగ్రేడ్ చేయాలని కాదు.

(అంతరాయం)

శాసన సభలో ఇంతమంది శాసన సభ్యులు ఉన్నారు. మేము ఈ రోజు ఒక ప్రామిస్ చేసిన తరువాత మేము నిలబెట్టుకుంటాము. చెప్పి ఇవ్వరు, ఏ విధంగా ఇస్తారు? అంటే ఇది కూడా ప్రొసీజర్, ప్రొసీజర్ కూడా మీరు డిస్‌కషన్‌కు పెడితే ఎట్లాగండీ? ప్రభుత్వం ఒప్పుకున్న దానికి కట్టుబడి ఉంటుంది. లేకపోతే మీరు ఊరుకుంటారా? మీరే కాదు మేము కూడా ఇది చేస్తాము అంటే , ఇస్తాము, వెంటనే ఫాలోఅప్ యాక్షన్ తీసుకున్నాము. ఫాలోఅప్ యాక్షన్‌లో చెక్ వద్దు అన్నారు అట కాష్ కావాలన్నారు ఇ వ్వాలని అన్నారు ఆ సమస్యను రిజాల్వు చేస్తాము. ఏమి, ఏమి యాక్షన్ తీసుకోవాలి అనేది మాత్రము నేను మీ దృ ష్టికి తీసుకొని వస్తాను. రెండవది, మీరు ఎప్పుడైతే హౌస్‌కి చెప్పమన్నారో ఐయామ్ వైటింగ్ ఫర్ ఫైనల్ రిపోర్టు .

(అంతరాయం)

శ్రీ కె.విజయరామిరెడ్డి:అధ్యక్షా, మన ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ రాష్ట్రంలో రహదారులు అన్నీ బాగుచేయడానికి రమారమీ 2500 కోట్ల రూపాయలు పనులు చేపట్టడంజరిగింది.

ఉ.11.20

అధ్యక్షా, కొన్ని పనులు లోప భూయిష్టంగా జరుగుతున్నట్లు పేపరులో చూస్తున్నాము. దీనికి కారణం కొంతమంది సబ్‌కాంట్రాక్టర్ల వ్యవస్థ ఉండడమే దీనికి కారణం . కొంతమంది రాజకీయ ఉద్దేశ్యంతోనో, వ్యాపార ఉద్దేశ్యంతోనో ఈ పనులు టేకప్ చేస్తున్నారు. సబ్ కాంట్రక్టర్ల వ్యవస్థ.............

## సభా కార్యక్రమము

(శ్రీ డి.రాగ్యానాయక్‌గారు, సున్నం రాజయ్యగారు పోడియం దగ్గరకు వెళ్లారు.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఇది మంచి పద్ధతి కాదు. డిసీజ్ నాట్ ది వే. గిరిజన మహిళ అని టైమ్ ఇచ్చాను. Please go back to your seat. Let them resume their seats.

శ్రీ నోముల నర్సింహయ్య: స్టేట్‌మెంట్ మీద మాట్లాడకుంటే ఎలా? ఏమి పద్ధతండి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: పర్మిషన్ తీసుకొని మాట్లాడండి. Please resume your seat Narsimhaiah garu. You should learn to hear the Chair also. ఒకటే రకంగా మాట్లాడితే ఎలా? మీరు కూర్చోండి.

(శ్రీ డి.రాగ్యానాయక్‌గారు, సున్నం రాజయ్యగారు పోడియం దగ్గరనుండి తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు.)

వారు టైమ్ అడిగితే గిరిజన మహిళ అని సానుభూతితో టైమ్ ఇచ్చాను. Hon'ble Home Minister sufficiently replied. He was very clear. How can you interrupt the Chair? ఇది పద్ధతి కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను వెళ్లి వచ్చానండి. మమ్మల్ని చెప్పనివ్వరా? మేము అక్కడికి రెండుసార్లు వెళ్లి వచ్చాము. అయామ్ వెరీ సారీ , సర్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఇది పద్ధతి కాదు. This is not a good Parliamentary practice. I am advising you. You should try to learn Parliamentary practices. ఇంత ఇంపల్సివ్‌గా రియాక్ట్ అయితే, సమస్య సొల్యూషన్ ఎలా చేస్తారండీ, మీరు? మైకు తీసుకొని గౌరవంగా మాట్లాడాలి. వీధి పోరాటమా ఇది? You try to become a good Parliamentarian. This is not the way. కొన్ని పద్ధతులున్నాయి. రన్నింగ్ కామెంటరీలాగ నిమిష, నిమిషానికి ఏమిటండీ? You are interrupting the Chair. You cannot do so. I am trying to convince the Members. హోమ్ మంత్రిగారు చెప్పారు . మీరు వినండి.

శ్రీ నోముల నర్సింహయ్య: మా వైపు చూడకుంటే ఎలా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: డిసీజ్ నాట్ ది వే. సభలో చాలామంది సభ్యులున్నారు. You are not the only member here. మీరు దయచేసి కూర్చోండి. The Hon'ble Home Minister, as I heard him, was abundantly clear.

హౌస్‌లో చెప్పిన దానికి వంద శాతం స్టిక్ అయి ఉంటామని అన్నారు. ఆ సహాయం అందించడంలో టెక్నికల్‌గా కొంచెం ఇబ్బంది ఉందని కూడా చెప్పారు. "Hundred per cent I will ensure that the help will be immediately given to her. వారికి అందచేస్తాము"ని చెప్పారు. ఇన్ఫర్మేషన్ గురించి, సిఆర్‌పిఎఫ్ జవాన్లు కాని .........

(అంతరాయం)

రాజశేఖర్ రెడ్డిగారు మీరే అడ్వయిజ్ చేయాలి. I appeal to the opposition. Is it the way to behave? వారే చెప్పారు ఎనుష్యూర్ చేశామని. రెడ్యానాయక్‌గారు రెయిజ్ చేశారు. దానికి సంబంధించికూడా రిపోర్టు అందచేస్తామని అన్నారు. What else do you want?

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి:అధ్యక్షా, మీరు చెప్పిన దానికి, వారు చెప్పిన దానికి ఉన్న బేసిక్ తేడా ఏమిటంటే, వారు హౌస్‌లో ఒప్పుకున్న ఎక్స్‌గ్రేషియా ను టోటల్‌గా ఒకేసారి ఇచ్చే ఏర్పాటు చేయాలని మా వాళ్లు అడుగుతున్నారు. కాని వారు రు.25వేలు చెక్ తీసుకువెళ్లి అకౌంట్‌లో ఉందన్నారట. బేసిక్‌గా ఒకటి ఆలోచించండి మంత్రిగారు. ఎక్స్‌గ్రేషియా తీసుకోవడమే కర్మకాలి తీసుకోవడం . అటువంటి పరిస్థితులలో ఇంతిస్తాము, 1/4వ వంతు ఇస్తామని అంటున్నారు. అలా కాకుండా హోమ్ మంత్రిగారు ఎంతిస్తామని చెప్పారో అంత ఒకేసారి ఇవ్వండి. మిగిలిన అస్యూరెన్సులు కూడా పూర్తి చేయండి. కేసును తప్పుదారి పట్టించకుండా, ఇవ్వండి. ఈ కేసు విషయమై రకరకాల వార్తలు వినవస్తున్నాయి. డిఎన్ఎ పరీక్ష రిపోర్టులు కూడా మార్చాలని చూస్తున్నారని అనుకుంటున్నారు. కాబట్టి తప్పు ఎవరు చేసినా తప్పు తప్పే. ఎస్ఐ సస్పెండ్ మాత్రం అయిపోయింది. యాక్చువల్ ఎక్యూజ్డ్‌ను మాత్రం అరెస్ట్ చేసిన పాపాన పోలేదు. ఆ పని ఎవరు చేశారో , వారిని అరెస్టు చేసి, ఆ కార్యక్రమాలు చేయించండి.

SRI NOMULA NARSIMHAIAH: Sir, a case was registgered under Section 376 IPC. నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే మీరు admitted that the Girijan woman was raped. సామూహిక అత్యాచారం జరిగిందనేది వాస్తవము. ఎందుకంటే ఆమె పరిస్థితిని బట్టి అర్థం అవుతుంది. తమరి ద్వారా హోమ్ మంత్రిగారిని కోరేది ఏమిటంటే, మీ రిపోర్ట్సు ఎప్పుడైనా రానివ్వండి. There is a clear Section read with Section 511. సెక్షన్376ను సెక్షన్ 511 క్రింద పెట్టండి. సెక్షన్354కి తగ్గించండి. అంటెప్టివ్ రేప్ క్రింద చేయడానికి వీలుంది. Prima facie case is made out, no doubt. కల్ప్రిట్స్ ఎవరనేసరికి సిఆర్‌పిఎఫ్ జవాన్లు పేపర్‌కి ఎక్కారు. Under what right they are? గిరిజన మహిళ అత్యాచారానికి గురైనపుడు వేరే ప్రజలెవరూ లేరు. అది జాతర కాదు. బ్లడ్ గ్రూప్ పంపిన 14మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు లేరు. ఎస్ఐని అరెస్టు చేశారు. దీనిలో తాత్సారం చేయడం వల్ల అనేక రకాలుగా మారుతుంది. పిడబ్ల్యుజి వాళ్లు చెబితే ఆ గిరిజన మహిళ చేసిందని, అక్కడ క్యాంప్ ఎత్తివేయాలనే ఆలోచనకూడా ఉందని రకరకాలుగా రూమర్సు వస్తున్నాయి. దీని వల్ల ప్రభుత్వానికి మహిళల యెడల ఉన్న మంచి పేరు పోతుంది. డబ్బులు నల్గొండ బ్యాంకులో ఉన్నాయన్నారు. అసలు గిరిజనులకు బ్యాంకుకు వెళ్లే అలవాటు ఉందా? ఆరోజు జాయింట్ కలెక్టరుగారికి కూడా క్యాష్ ఇవ్వమని స్వయంగా చెప్పాను. గోవర్థన్ రెడ్డిగారు డబ్బులు ఇచ్చే సమయంలో రాలేదు. నేను నిమ్స్‌కు వెళితే అక్కడ ఆమె అమ్మ, అత్తమ్మ ఉన్నారు. డబ్బులు తీసుకొని రాలేదని వారు కూడా చెప్పారు. కాగితం తీసుకొస్తే వారికేమి తెలుస్తుంది? మీరు డబ్బులిచ్చేదుంటే ఖర్చుల వరకు ఇవ్వండి. మిస్ అప్రాప్రియేషన్ అవుతుందంటున్నారు. ఈ రోజు వరకు ఆమె భర్త నిమ్స్‌కు రాలేదు, నల్గొండకు రాలేదు. ఆమె భర్త వల్ల కూడా నెగ్లెక్ట్ చేయబడిందని చెప్పాలి.
ఉ. 11.30

శ్రీ ఇ.దయాకర్ రావు (వర్థన్నపేట)ః అధ్యక్షా కమిటీలో టిడిపి తరపున నేను కూడా ఉన్నాను. మేమందరం కూర్చున్నప్పుడు ఎస్ఐ గారి మీద యాక్షన్ తీసుకోవాలని డిసైడ్ చేయడం జరిగింది. ఆ ప్రకారంగా సోమవారం యాక్షన్ తీసుకుంటామని హోమ్ మంత్రిగారు హామీ ఇచ్చారు. ఆ ప్రకారంగా ఎస్ఐగారి మీద యాక్షన్ తీసుకున్నారు. రు.2లక్షలని, రు.1.5లక్షలని తర్జనభర్జన జరిగింది. చివరకు లక్షా యాభై వేల రూపాయలు అనుకున్నారు. ఒక లక్ష రూపాయల కోసం ముఖ్యమంత్రిగారి దగ్గరకు హోమ్ మంత్రిగారు వెళ్లి అడిగి ఇవ్వాలని డిసైడ్ చేయడం జరిగింది. ఇల్లు, ప్లాట్ కూడా ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఇమ్మీడియట్‌గా ఇప్పించాలని హోమ్ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దోషులను ఇమ్మీడియట్‌గా అరెస్ట్ చేయించాలని మేము హోమ్ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః ఆ కమిటీకి దయాకర్‌రావుగారు, హోమ్ మంత్రిగారు, గోవర్థన్ రెడ్డిగారు, నేను, రాగ్యానాయక్‌గారు వచ్చారు. హోమ్ మంత్రిగారు రు.1.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అని అన్నారు. ఎస్ఐని సస్పెండ్ చేయడం లేదు, రేపు, ఎల్లుండి అంటున్నారు, మేము ఒప్పుకుంటామని, కనీసం రు.2 లక్షలు ఇవ్వమని నేను అన్నాను. మేము రు.5 లక్షలు అడిగాము. గౌరవ హోమ్ మంత్రిగారు మాట్లాడుతూ రు.1.5లక్షలని అంటున్నాను, మీరు రు.2లక్షలంటున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారిని ఒక్క మాట అడిగి డిక్లేర్ చేస్తామన్నారు. అవునో, కాదో చెప్పమనండి. హోమ్ మంత్రిగారు దయచేసి రు.2లక్షలు ఇవ్వాలి. దయచేసి బేరం పెట్టకండి. ఇది కూరగాయల దుకాణం కాదు. ఒక గిరిజన మహిళకు మానభంగం జరిగితే దానికి కూడా బేరమంటే ఎలా అండీ?

శ్రీ డి.రాగ్యానాయక్ (దేవరకొండ) ః అధ్యక్షా, ఆ రోజు మంత్రిగారి దగ్గర కూర్చున్నప్పుడు తక్షణమే యాక్షన్ తీసుకుంటామన్నారు. ఎక్స్‌గ్రేషియా రు.1.5లక్షలన్నారు. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి రు.50వేలు ఏర్పాటు చేస్తామన్నారు. ఐవైలో ఒక ఇల్లు ఇస్తామన్నారు. హోమ్ మంత్రిగారి ఛాంబర్‌లో జరిగిన దానిని తుచ తప్పకుండా అమలు చేస్తామని చెప్పమనండి. డిఎన్ఏ రిపోర్టు అని తప్పు దోవ పట్టించి, గిరిజన మహిళను ఇబ్బందిపాలు చేయవద్దని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్ః అధ్యక్షా, ఈ సబ్జెక్ట్ చాలా బాధాకరమైనది. ఈ కేసులో ప్రత్యేకంగా కొంతమంది సభ్యులు ఎక్స్‌గ్రేషియా పెంచాలని, దయాకర్‌గారు ఇంకొకటి చెబుతున్నారు. మానవ ప్రాణానికి విలువ కట్టడం చాలా అసహ్యంగా ఉంది. మానానికి, ప్రాణానికి విలువ కట్టే రోజు వచ్చిందంటే అందరికీ చాలా సిగ్గుచేటు. ఎక్స్‌గ్రేషియా అమౌంట్ క్రైయిటేరియా కాదు. ఫ్యూచర్‌లో అటువంటి ఇన్‌సిడెంట్సు జరుగకుండా మీరు ఏ రకమైన చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను. Whenever such incidents take place ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి. ఇలాంటి సంఘటన మరొకసారి జరుగకుండా మీ పోలీసులు, అధికారులతో ఉన్నతమైన కమిటీ వేసి పౌరులను కాపాడవలసిన గురుతరమైన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ రకమైన వాదోపవాదాలకు పోవద్దని, ప్రజలు బాధ పడతారని మంత్రిగారిని కోరుతున్నాను. మానం, ప్రాణం పోయింది కాబట్టి మానానికి ఇంత విలువ కట్టినట్లు బాధపడతారు. అలా కాకుండా మీరు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా ఒకేసారి అనౌన్సు చేయండి. అది వారితో చెప్పించుకుంటే మంచిది కాదు.

శ్రీ కె.సత్యనారాయణ (సంగారెడ్డి) ః ఈ సభలో ఒక గిరిజన మహిళకు జరిగిన సామూహిక అత్యాచారానికి సంబంధించి ఇన్ని రకాలుగా చర్చించవలసిన అవసరం లేదు. ఈ విషయాన్ని అర్థం చేసుకొని క్వశ్చన్ రెయిజ్ చేయకుండా సాఫ్ట్‌గా జరిగేలా చూడాలని కోరుతున్నాను. మహిళా లోకం సభ్య సమాజం తలవంచుకునే పరిస్థితి జరిగింది. సిఆర్‌పిఎఫ్ పోలీసులు అత్యాచారానికి పాల్పడ్డారు. వారి మీద యాక్షన్ తీసుకోవాలి. సబ్‌ఇన్‌స్పెక్టరుగారు ఒక దళిత మహిళను తగలపెట్టారని, అతని మీద చర్య తీసుకోవడం జరిగిందని పేపర్‌లో వచ్చింది. మహిళల మీద అత్యాచారం చేసిన వారి మీద యాక్షన్ తీసుకోకపోతే ఇంకొకసారి

జరగడానికి అవకాశాలున్నాయి. కాబట్టి వారి మీద ఇమ్మీడియట్‌గా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం గిరిజనులకు సంబంధించిన చట్టంలో క్లియర్‌గా తెలిపింది. వారి మీద ఏరకమైన అత్యాచారం జరిగినా, ఇమ్మీడియట్‌గా ఫైనాన్షియల్ అసిస్టెన్సు ఇవ్వడమే కాకుండా ఉద్యోగం కల్పించి అన్ని రకాలుగా ఆదుకోవాలని ఉన్నది. దీని మీద మరల చర్చ లేకుండా చేయండి.

(Interruptions)

SRI ASADUDDIN OWAISI: Hon'ble Deputy Speaker Sir, this particular issue was raised by my learned friend and no action is taken even after the lapse of three days. There are reports appearing in the newspaper that after examining the DNA Test, Semen Test, they have come to the conclusion that the tribal woman was not raped at all.

Secondly, the Hon'ble Minister for Home has given assurance of giving some exgratia amount. Now, he disclosed that an amount of Rs.24000/- has been paid, which is not justified. I request the Home Minister to give atleast Rs.1.50 lakhs.

Further, what is the authenticity of the report? The newspaper reports claimed that DNA Test was conducted, Semen Test was conducted and the blood samples collected from the C.R.P.F. personnel is not matching with the semen collected. How far it is true? Why the Government did not arrest the C.R.P.F. people? Let us set an example. Today, the tribal woman is raped, tomorrow any other crime can happen. After such a big crime, why the Government did not arrest them? Is it part of your Vision-2020?

SRI P.GOVARDHAN REDDY (Munugode) : I am not allowed to speak. The incident took place in my constituency.

MR.DEPUTY SPEAKER: There is a limit for every thing. Please resume your seat.

(Interruptions)

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః ఇది చాలా దురదృష్టం . ఇక్కడ ఇటువంటి సంఘటన జరిగినప్పుడు చర్చ ఎక్స్‌గ్రేషియాపై రావడం చాలా దురదృష్టకరం . ఆ విక్టిమ్‌కు ఇమ్మీడియట్‌గా ఉన్న పళంగా డబ్బులు తీసుకొని వెళ్లి ఇవ్వరు. సంఘటన జరిగిన తరువాత వారికి ఏ విధంగా ఉపయోగపడుతుందో జాగ్రత్తగా అధికారులు ఆలోచన చేసి , వారి కుటుంబానికి ఆ విధంగా సహాయం చేయాలని ఉంటుంది. ఈవెన్ ఏ కేసులో అయినా విక్టిమ్‌కు జరగగానే రు.25వేలు ఇస్తారు. Immediately they will give it. That is the usual procedure which will be adopted in any case. ఈ కేసులో కూడా అలాగే రు.25 వేలు చెక్ తీసుకెళ్లారు. చెక్ తీసుకోకపోతే మన నర్సింహులుగారు చెప్పినట్లుగా గిరిజన మహిళకు బ్యాంకులు తెలవదన్నారు. అందుకోసం డబ్బు అడిగి ఉంటారని అన్నారు. ఎమ్ఆర్‌ఒకి చెప్పి క్యాష్ తీసుకువచ్చి, వారికిచ్చే ఏర్పాటు చేస్తామని తెలియచేస్తున్నాను. రిమెయినింగ్ అమౌంట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడమో లేక ఏ విధంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవడమో అడిగి ఆ విధంగా చేస్తారు. ప్రెస్ రిపోర్టులు వస్తున్నాయి. రకరకాల రిపోర్టులు వస్తాయి. సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్ , గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్‌లో చేయిస్తున్నాము. ఎక్కడ పడితే అక్కడ చేయించడం లేదు. ఆ విధంగా రిపోర్టు వచ్చిన తరువాత .. the moment we get the report from the Centre for D.N.A. Finger Printing and Diognistic, which is a Government of India institute I will inform the House.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము (కొనసాగింపు)

శ్రీ కె.విజయరామ రెడ్డిః అధ్యక్షా, మనకు ప్రపంచ బ్యాంకు నిధులతోను, నాబార్డు నిధులతోను ఎన్నో రహదారి పనులు జరుగుతున్నాయి. కొన్ని పనులు అక్కడక్కడ లోపభూయిష్టంగా జరుగుతున్న విషయం పత్రికల ద్వారా ఎన్నో చూశాము. ఈ విధంగా జరగడానికి కారణం సబ్ కాంట్రాక్టు విధానం . ఒక్కొక్క పని వందల కోట్ల రూపాయలతో పని జరుగుతుంటే, దానిలో వందల మంది సబ్‌కాంట్రాక్టర్ల ను పెట్టడం జరుగుతుంది. ఏమాత్రం అనుభవం, ఎక్స్‌పీరియెన్సు లేని వారికి సబ్‌కాంట్రాంక్టులు అప్పచెబుతున్నారు. అది ఎంత ఘోరమంటే స్ట్రక్చర్లు, బ్రిడ్జెస్‌కు కూడా ఏ మాత్రం అనుభవం లేని వారికి అప్పచెబుతున్నారు. రమారమి నాలుగైదు కోట్ల రూపాయలతో జరిగే ఒక్కో బ్రిడ్జి వర్క్‌ను ఈ సబ్ కాంట్రాక్టర్లకు అప్పచెబుతున్నారు. వారికి కనీస అనుభవం కూడా లేదు. గ్రావెల్ అంటే తెలియదు. మెటల్ అంటే తెలియదు. పిటి అంటే తెలియదు. ఏమాత్రం అనుభవం లేని వారికి పనులు అప్పచెబుతున్నారు.

ఉ. 11.40

కొన్ని కొత్త సంస్థలు పనులను తీసుకుని ఈవిధంగా వ్యవహరిస్తున్నాయి. ఈ సబ్‌కాంట్రాక్ట్ వ్యవస్థను ఎంతమేరకు ఎలా చేయాలో అంతవరకే ఎలా చేయాలి ఏమాత్రం ఎక్స్‌పీరియన్స్ లేని వారికి పనులు ఇవ్వడం మంచిది కాదు. చేస్తున్నటువంటి పనులు స్టేట్ వర్క్స్ కాదు, వరల్డ్ బ్యాంకు నుంచి నిధులు తెచ్చుకుని చేసుకుంటున్నాం, క్వాలిటీ కంట్రోల్ తదితర కండిషన్స్‌తో ఈ పనులు టేకప్ చేశాం కాబట్టి ఆ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి . రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పనులన్నీ చేస్తున్నాం. లోపభూయిష్టమైన విధానాలతో కాంట్రాక్టర్లు పనులు చేస్తున్నారు, కాబట్టి దీనిపై ఈ సభలో వున్న మనమంతా కూడా దృష్టిని సారించవలసిన అవసరం వున్నది. రూ.2500కోట్లతో రమారమి 294 నియోజకవర్గాలను కవర్ చేస్తూ పనులను టేకప్ చేయడం జరిగింది. కాబట్టి ఈ పనులు నాణ్యంగా జరిగేలా చూడవలసిన బాధ్యత మన మీద వుంది. రోడ్లను బాగు చేయాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు కొన్ని వందల కోట్ల రూపాయలను అప్పుగా తెచ్చిన విషయాన్ని మనం గుర్తించాలి. ఈ సబ్‌కాంట్రాక్టర్స్‌కు, కాంట్రాక్టర్స్‌కుండే లింక్ ఏమిటో గాని సబ్‌కాంట్రాక్టర్ పనిని కాంట్రాక్టర్ నుంచి తీసుకున్న తర్వాత పూర్తి చేయడం లేదు. కొంత మంది అయితే అసలే చేయడం లేదు. మరి కొంతమంది 20,30శాతం పనులు చేసి తర్వాత దాన్ని వదలిపెడుతున్నారు. రోడ్లు లోపభూయిష్టంగా వుండడానికి ఈ సబ్‌కాంట్రాక్టర్లు ప్రధాన కారకులు అవుతున్నారు. వంద కోట్లతో వర్క్ స్టార్ట్ చేసి, సపోర్టింగ్‌లు చేసి ఆ వర్క్ అయిపోయినట్లు చెప్పి, మరొక రెండు వందల కోట్ల వర్క్ మోబలైజేషన్, మిషనరీ ఎడ్వాన్స్‌మెంట్స్ కోసం వర్క్స్ తీసుకుంటారు. ఆ పనిని సబ్ కాంట్రాక్టర్‌కు వదలేసి మరొక నాలుగు వందల కోట్ల పనులను టేకప్ చేస్తున్నారు కాంట్రాక్టర్లు . ఇటువంటి విధానాలను అవలంబిస్తే రోడ్లను టైమ్‌బౌండులో పూర్తి చేయలేం . ఈ మెయిన్ కాంట్రాక్టర్లు వర్క్ మోబలైజేషన్ తీసుకోవడం, మిషనరీ ఎడ్వాన్స్ తీసుకోవడం, ఆ పనులను సబ్ కాంట్రాక్టర్లకు ఇవ్వడం, అక్కడి నుంచి మరొక పనికి వెళ్లడం , ఈవిధంగా ఒక్కొక్కరు ఏడెనిమిది వందల కోట్లు విలువ చేసే ఏడెనిమిది పనులను టేకప్ చేయడం జరుగుతోంది. దీన్ని మనమంతా గమనించాలి. మిషనరీకి ఎడ్వాన్స్ తీసుకుంటున్నారు, ఒక్క పని మీద మిషనరీ పెట్టి, పది పనులకు సంబంధించి మిషనరీ ఎడ్వాన్స్‌మెంటు తీసుకుంటున్నారు. తగినంత మిషనరీ ఉపయోగించక పోవడం వల్ల టైమ్ బౌండులో పనులు పూర్తి కావడం లేదు. దేన్ని పూర్తి చేయాలి, దేనికి ఖర్చు చేయాలి, ఏవిధంగా అగ్రిమెంట్ వుంది, అగ్రిమెంటులో వున్న స్పెసిఫికేషన్స్ ఏమిటి? మొదలైన వాటిని పట్టించుకోవడం లేదు. అగ్రిమెంటులో వున్న స్టిపులేషన్స్‌కు అనుగుణంగా నడుచుకోవడం లేదు. కాబట్టి అధ్యక్షా, ఈవిషయానికి సంబంధించి మీరు సంబంధిత మంత్రిగారికి డైరెక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను. ఆర్ అండ్ బి పోర్ట్‌ఫోలియోకు సంబంధించి మనకు మంచి మంత్రిగారున్నారు, వారు చాలా సమర్థవంతంగా పని చేస్తున్నారు, వారి టైములో గనుక ఈ పనులు పూర్తి కాకపోతే అవి ఈ జన్మలో కూడా పూర్తి కావు . ఆయన అనేక ప్రాంతాలను విజిట్ చేసినపుడు తన దృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరించారు. ఆయన డిపార్టుమెంటుకు సంబంధించిన విషయం పేపర్లో వస్తే వెంటనే స్పందిస్తారు. అయినా ఎక్కడా క్వాలిటీ కనిపించడం లేదు. ఇన్‌టైములో పనులు

పూర్తి కావడం లేదు. సబ్‌కాంట్రాక్టర్ వ్యవస్థను పరిమితం చేయాలి, కంట్రోల్ చేయాలి. అనుభవం వున్నవారికి, టెక్నికాలిటీస్ తెలిసిన వారికే పనులు ఇవ్వాలి. మనం రికవరీస్ ఇంపోజ్ చేస్తున్నాం . కడప-రేణిగుంట వర్క్ విషయం గురించి పేపర్లో చూశాం, రీ లేయింగ్ కూడా అయిందని చెప్పారు. అదేవిధంగా తిరుపతి-నాయుడుపేట వర్క్ వుంది, తిరుపతికి పోకుండానే పోయినంత పని అవుతుంది, చాలా దారుణంగా వుంది ఆ రోడ్. గంట, గంటన్నర సమయంలో తిరుపతికి చేరవలసి వుంటే రమారమి నాలుగు గంటలు పడుతోంది. కొన్ని చోట్ల మెటల్ వర్క్ చేశారు, మరొక చోట బి.టి. వేశారు, ఇంకొక చోట ఆఫ్‌రోడ్ వేశారు, ఈవిధంగా ఎలాపడితే అలా ఒక పద్ధతి అంటూ లేకుండా వేశారు. ఈవిధంగా పనులు చేయడం మంచిది కాదు. ఎక్స్‌పీరియన్స్ అంటే ఇదేనా? పెద్దపెద్ద కంపెనీలకు ఎక్స్‌పీరియన్స్, ఎలిజిబిలిటీ కోట్ చేసి వందల, వేల కోట్ల పనులు ఇవ్వడమంటే ఇదేనా? ఈ రోడ్డు మీద వెళ్లాలంటేనే చాలా అసహ్యంగా వుంది. సుమారు పది నుంచి పదిహేను వందల కోట్ల రూపాయల విలువ చేసే పనులను గత జన్మభూమి కార్యక్రమంలో లో చేపట్టడం జరిగింది. 294 నియోజకవర్గాల్లో పనులు చేశాం . ఒక్కొక్కటి ఐదు లక్షలు, పది లక్షల రూపాయలు విలువ చేసే పనులను చేశాం . 90 నుంచి 95శాతం వరకు జన్మభూమి కార్యక్రమంలో పనులను చేయడం జరిగింది. ఈపనులు చేసిన వారికి ఎక్స్‌పీరియన్స్ లేదు, టెక్నికాలిటీ లేదు, కాని గ్రామస్తుల సహకారంతో, వర్క్‌ను టేకప్ చేసిన వ్యక్తియొక్క ఇంట్రస్ట్ వల్ల పనులను పూర్తి చేశారు. కాంట్రాక్టర్లు పెద్ద పెద్ద పనులను ఇన్‌టైమ్‌లో, టైంబౌండులో పూర్తి చేయడం లేదు. నాలుగువందల కోట్లు, ఐదు వందల కోట్లు మనం రోడ్ల మీద పెడుతున్నాం . డబుల్‌రోడ్‌కు సంబంధించి ఒక కిలోమీటరుకు కోటి రూపాయలు పెడుతున్నారు . అయితే కేవలం ఇరవై, ముప్పై లక్షలతోటే ఒక కిలోమీటర్ డబుల్ రోడ్ వేయవచ్చు . అదేవిధంగా రోడ్స్‌ను వైడెనింగ్ చేస్తున్నాం . స్పెసిఫికేషన్స్‌లో రకరకాలుగా పెట్టి, కోట్ల రూపాయలతో మనం రోడ్ వేయవలసిన అవసరం లేదు. కొన్ని రోడ్ల మీద మనం పోతుంటే, వాటి మీద గంటకు పది వాహనాలు కూడా ఎదురు రావు. గంటకు పది, పదిహేను వెహికిల్స్ రవాణా లేని రోడ్లకు కూడా కిలోమీటర్‌కు కోటి రూపాయలు పెట్టాం . అంత అవసరం లేదు. విజయవాడ-మద్రాసు, విజయవాడు-హైదరాబాదు, విజయవాడ-విశాఖపట్నం వంటి నేషనల్ హైవేస్‌లో గంటకు వేల వెహికిల్స్ తిరుగుతుంటాయి, ఆవిధంగా ట్రాఫిక్ వుండే ఏరియాల్లో వుండే రోడ్లకు ఖర్చు పెట్టాలి గాని ఇంటీరియర్ రోడ్లకు ఖర్చు పెట్టనవసరం లేదు. అధికారులు ఏవిధంగా, ఏ ఆలోచనతో నిధులన్నీ కూడా ఇటువంటి ఇంటీరియర్ రోడ్లకు పెడుతున్నారో అర్థం కావడం లేదు. రూ.20లక్షలు, రూ.30లక్షలు అయ్యే పనులకు సంబంధించి మరలా రెన్యువల్ చేసుకోవాలంటే చేసుకోవచ్చు, కాని కోట్ల రూపాయలు అయ్యే పనులకు సంబంధించి రెన్యువల్ ఏవిధంగా చేయాలో అర్థం కాని పరిస్థితి . రోడ్లను ఒకటి, ఒకటిన్నర అడుగు లోపల నుంచి వేసుకుంటూ, వాటికి ప్యాచెస్ వేస్తూ కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. కాని నాణ్యత లేకపోవడం వల్ల, వర్షాల మూలంగా, ఇతరత్రా కారణాల వల్ల అవి అరడుగు వరకు గోతులు పడితున్నాయి, అటువంటి సందర్భాల్లో వాటి మెయిన్‌టెయిన్స్ కోసం చాలా ఇబ్బందులు పడవలసివస్తోంది. కావున వీలైనంత వరకు తక్కువ డబ్బులతో ఎక్కువ కిలోమీటర్ల రోడ్లను వేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలి.

ఇకపోతే స్టేట్ హైవేస్ ప్రాజెక్టుల గురించి చెబుతున్నారు. ఈ స్టేట్ హైవేస్ ప్రాజెక్ట్సులో డిపార్ట్‌మెంటల్ క్వాలిటీ కంట్రోల్ లేదని అంటున్నారు. ఒకవేళ లేకపోతే అది వుండేలా చర్యలు తీసుకోవాలి. అయిదు లక్షలు, పది లక్షల రూపాయల పనులకు కూడా క్వాలిటీ కంట్రోల్ వుంటుంది. స్టేట్ హైవేస్‌కు సంబంధించి వీళ్లకు ఏదో క్వాలిటీ కంట్రోల్ కన్సల్టెన్సీ వుందని తెలిసింది. అయిదు లక్షలు, పది లక్షల పనులకు క్వాలిటీ కంట్రోలు వుండడం, నాలుగైదు వందల కోట్ల రూపయల పనులకు డిపార్టుమెంటల్ క్వాలిటీ కంట్రోల్ లేకపోవడం అన్న విషయాన్ని మనం ఈసందర్భంగా గమనించాలి. వందల కోట్ల పనులు జరిగే చోట్ల ఇంజినీర్స్ తక్కువగా వుంటున్నారు. పెద్దపెద్ద స్ట్రక్చర్స్ నిర్మాణం జరుగుతున్న చోట చిన్నస్థాయి ఇంజినీర్లు వుంటున్నారు. మనం ఎక్కువగా టెక్నికాలిటీస్‌ను పెంచుకోవాలి. వేల కోట్ల విలువ చేసే పనులకు సంబంధించి ఉన్నత స్థాయిలో టెక్నికాలిటీస్‌ను పెంచుకోవలసిన అవసరం వుంది. అదేవిధంగా రెండు లక్షలు, అయిదు లక్షల, పది లక్షల పనులకు ఎంత టెక్నికాలిటీస్ అవసరమో అంత ఉపయోగించుకోవాలి. ఆర్ అండ్ బి వారు పదులు, వందల కోట్ల విలువ చేసే పనులు చేస్తున్నా, సాంకేతికి సిబ్బందిన

తగినంతగా ఉపయోగించుకోవడం లేదు. ఈవిధంగా ఉండడం వల్లే పనులు లోపభూయిష్టంగా జరుగుతున్నాయి. కాబట్టి ఈ పనులన్నీ ఇన్‌టైములో పూర్తి కావడానికి మీరందరూ సహకరించాలని కోరుతున్నాను.

కొన్ని ఫారెస్ట్ ఏరియాల్లో ఆర్ అండ్ బి వారు మెటల్ రోడ్లు వేయిస్తున్నారు . అక్కడ లభ్యం అయ్యే గ్రావెల్‌నే వేస్తున్నారు. అంతేగాకుండా కంకరకు బదులు బౌల్డర్స్ అంటే పెద్దపెద్ద గుండ్లలాంటి రాళ్లను బయటకు తీసి రోడ్లమీద వేస్తున్నారు. వాస్తవానికి వాటని బ్లాస్ట్‌చేసి చిన్నచిన్న కంకర రాళ్లుగా చేసి యూజ్ చేయాలి. అగ్రిమెంటులో వుండే కండిషన్స్, పేరామీటర్స్‌ను కాంట్రాక్టర్స్ మీట్ కావడం లేదు.

ఉ.11-50

కాబట్టి అధికారులు, మంత్రి గారు వీరందరూ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఈ రోడ్డు పనులు మంచి క్వాలిటీతో జరగడానికి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఎస్.రఘువీరా రెడ్డిః** అధ్యక్షా, మంత్రి గారు తమ రిప్లైలో వివిధ పద్దుల క్రింద మొత్తం 2,829 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని సెలవిచ్చారు.ఇంతకుముందు మాట్లాడిన విజయరామ రెడ్డి గారు మొత్తం 294 నియోజక వర్గాలలో కూడా ఈ పనులు జరుగుతున్నట్లు చెప్పడం జరిగింది. అయితే నేను మా పార్టీ శాసనసభ్యులతో కూడా నిర్ధారణ చేసుకున్న అనంతరం చెప్పగలిగేది ఏమంటే ఏ నాలుగయిదు కాంగ్రెస్ శాసన సభ్యుల నియోజకవర్గాలలో తప్ప ఇంకెక్కడా ఈ పనులు మంజూరు కాలేదు.

**(అధికార సభ్యుల నుండి అంతరాయం)**

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః** రఘువీరా రెడ్డి గారూ, సబ్జెక్ట్ డీవియేట్ కాకండి.

**శ్రీ ఎస్.రఘువీరా రెడ్డిః** అధ్యక్షా, ఎక్కడ రోడ్లు అవసరమో అక్కడ వేయలేదు. ఇందాక విజయరామరెడ్డి గారు చెప్పినట్లు ఎక్కడయితే ఐదు, పది వెహికల్స్ కూడా పోవడం లేదో అక్కడ ఒక కిలో మీటర్ రోడ్డుకు దాదాపు కోటి రూపాయలు ఖర్చు పెడుతున్న మాట నూటికి నూరుపాళ్లూ వాస్తవం . నేను అధికారులను కలిశాను. సి.ఇ.ప్రభు గారిని కలిశాను. తరువాత నబార్డు వారిని కూడా కలిశాను.వారు చెప్పిందేమంటే ఈ రోడ్లన్నీ ముఖ్యమంత్రి గారు సెలెక్ట్ చేస్తున్నారని చెప్పారు. సంబంధిత ఎమ్మెల్యేలకు ఎక్కడ రోడ్డు అవసరమో, ఎక్కడ ప్రాధాన్యత ఇవ్వాలో తెలుస్తుంది. అటువంటిది ఎమ్మెల్యేలకు కూడా తెలియకుండా రోడ్లను ఏ విధంగా సెలెక్ట్ చేశారు? దానికి పెరామీటర్స్ ఏమిటి? వీటి కోసం ఏదైనా ఒక సైంటిఫిక్ మెథడ్ ఎవాల్వ్ చేశారా? అయితే కనీసం వాటిని సభముందు పెడతారా? మేము ఎన్ని లెటర్స్ రాసినా, చెప్పులూ, కాళ్లూ అరిగేలా తిరిగినా ఒక్క రోడ్డు కూడా శాంక్షన్ కావడం లేదు. మంత్రి గారు చాలా సీనియర్, చాలా పవర్‌ఫుల్, చాలా సిన్సియర్ అనుకుంటున్నాము. కాని దురదృష్టవశాత్తూ ఆయనకు కూడా తెలియకుండా నేరుగా ముఖ్యమంత్రి గారి ఆఫీసు నుండే జరుగుతున్నాయని, ఆయన నిస్సహాయ స్థితిలో ఉన్నారని తెలుస్తున్నది.

**శ్రీ కె.విజయ రామా రావుః** అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్-----నేను జవాబులో ఏ ప్రాతి పదికన రోడ్స్‌ను సెలెక్ట్ చేయడం జరుగుతుందో ఇంతకుముందే చెప్పడం జరిగింది.వారు చెప్పినట్లు జరగడం లేదు. మెరిట్ ప్రకారం సెలెక్ట్ చేయడం జరుగుతుంది.

**శ్రీ ఎస్.రఘువీరా రెడ్డి:** అధ్యక్షా ఈ రోడ్లను సెలెక్ట్ చేయడానికి పెరామీటర్స్ ఏమిటి? మీరు రాష్ట్రంలో ఇంత పెద్దయెత్తున నబార్డు నుండి, ఇతర బ్యాంకుల నుండి, ప్రపంచ బ్యాంకు నుండి ఇన్ని వేల కోట్ల రూపాయలు తెచ్చి ఏ రోడ్స్ వేయాలన్న ప్రయారిటీస్‌ను ఏ విధంగా ఫిక్స్ చేస్తున్నారు? ఏ ప్రాతిపదికన ఆ రోడ్స్‌ను తీసుకుంటున్నారు? ఆ వివరాలన్నీ మీరు సభలో పెట్టండి. మమ్మల్ని కన్విన్స్ చేయండి. ఇంతవరకు జరిగిన రోడ్డు పనుల సెలెక్షన్ అంతా పూర్తిగా రాజకీయంగా జరిగాయి. ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకోకుండా వాళ్ల వాళ్లకు కావలసిన వారికి మాత్రమే జరిగాయని నా నిరసన తెలుపుతున్నాను.కనీసం ఇప్పటికైనా మీరు ప్రాధాన్యత ప్రాతిపదికన రోడ్లను గుర్తించి టేకప్ చేయమని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ విషయమై సిఎం ఆఫీసు నుండి నిర్ణయాలు జరగకుండా మంత్రి గారు నిష్పక్షపాతంగా, ప్రాధాన్యతా ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకుంటారన్న నమ్మకంతో ఆయనకున్న అధికారాలను ఆయన సద్వినియోగం చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఈ ప్రపోజల్స్ కూడా చాలా డిలేగా వెళుతున్నాయి, ఎందువల్ల? లాస్టియర్ రెండు వందల కోట్ల రూపాయల గ్రాంట్స్ ఉండగా వాటిని చాలా ఆలస్యంగా పంపించడం వల్ల 120 కోట్లకు మాత్రమే వచ్చాయి. నబార్డు నుండి ఆలస్యమవుతున్నది. ఎందుకవుతున్నదంటే ముఖ్యమంత్రి గారికిఎన్నో పనులుంటాయి. అందువల్ల ఆలస్యం జరుగుతున్నది. అలా ఆలస్యం కావడం వల్ల మన రాష్ట్రానికి రావలసినవి రాకుండా పోతున్నాయి. ఈ సంవత్సరం కూడా ఆలస్యమై పోయింది. ఇప్పటివరకు పంపారో లేదో తెలియదు. మొన్న నబార్డు వారిని అడిగితే ఇంకా రాలేదన్నారు. ఈ రోడ్డు నిర్వహణ శాఖకు సంబంధించినంతవరకు పనులు చాలా సబ్-స్టాండర్డ్‌గా జరుగుతున్నాయి.గవర్నమెంటు క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి సుబ్బరామి రెడ్డిగారిని ఒ.ఎస్.డి. గా నియమించడం చాల సంతోషించదగిన విషయం . ఆయన అంటేనే కాంట్రాక్టర్లకు వెన్నులో వణుకు పుట్టుకొస్తున్నది.ఆయన క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి ఎన్నో ఇన్స్పెక్షన్స్ చేసి ఇంజనీర్ల మీద, అధికార్ల మీద, కాంట్రాక్టర్ల మీద ఎన్నో రిపోర్టులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం వాటిని బుట్టదాఖలు చేస్తున్నది. ఆయన రిపోర్టుల ప్రకారం ఎంతమంది ఇంజనీర్ల మీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకున్నారు? ఎంతమంది కాంట్రాక్టర్ల నుండి సొమ్ము రికవరీ చేశారు? సుబ్బరామి రెడ్డి లాంటి వారిని నియమించినందుకు గవర్నమెంటు అభినందిస్తున్నాను. కాని ఆయన నివేదికలపై ఏ చర్యా తీసుకోవడం లేదని తెలిసి విచారిస్తున్నాను.ఈ మధ్యనే వార్తాపత్రికల్లో వచ్చింది. నేను ఇంత చేస్తున్నా ఏ చర్యలూ తీసుకోవడం లేదని, గవర్నమెంటులో ఫాలో-అప్ లేదని, తన రిపోర్టులను గవర్నమెంటులో తొక్కిపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఆయన ఏయే విషయాల మీద రిపోర్టులిచ్చారో వాటిని తక్షణం ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను.

రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను కాన్స్టిట్యూట్ చేసి 700 కోట్ల రూపాయలను బాండ్స్ ద్వారా సేకరించాలని పిలిచారు. అయితే ప్రజలకు ప్రభుత్వం మీదున్న అపారమైన నమ్మకంతో కేవలం రు.380 కోట్లు మాత్రమే బాండ్ల ద్వారా వచ్చింది. అయితే ఎంత డబ్బు వసూలైందో అంత డబ్బుకు సరిపడిన పనులు చేపట్టకుండా అంతకంటే ఎక్కువ పనులకు టెండర్లు పిలిచి పనులు చేపట్టడం వల్ల ఆ యా కాంట్రాక్టర్లకు నెలల తరబడి, సంవత్సరాల తరబడి బిల్లులు చెల్లించకుండా ఉన్నందున వాళ్లు బిల్లుల కోసం గవర్నమెంటు చుట్టూ తిరుగుతుంటే దీనికి బాధ్యులైన ఆర్ అండ్ బీ ఈ ఎన్సీ మీద ఏమి చర్య తీసుకున్నారు?
మ. 12.00

ఇఎన్సిగారు ఎవరు అయితే వున్నారో వారిపై ఇంటెలిజెన్సు డిపార్టుమెంటు వారు రెండు రిపోర్టులు ముఖ్యమంత్రిగారికి ఇచ్చింది . రు . 25 కోట్లు అక్రమంగా సంపాధించాడని ఇచ్చింది . ఇతను ప్రాజెక్టు క్లియరెన్సు ఇస్తే ఒక పర్సెంటు, ఎల్‌వసి ఇచ్చినప్పుడు ఒక పర్సెంటు, టెండర్సు కన్‌సిడర్‌చేయడానికి ఒక పర్సెంటు – పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి దాదాపు రు . 25 కోట్లు అతను అక్రమంగా సంపాధించాడని ఇచ్చిన రిపోర్టు మీకు వస్తే మీరు ఏమి చర్య తీసుకున్నారు . మే నెలలో రిటైర్ అవుతున్నారు . అతను ఇంకా ఇంకా సంపాధించుకుని పోతాడు . ఏమి అయినా – నేను మంత్రిగారిని అడుగుతున్నాను . రిపోర్ట్సు ఇచ్చారు అతని మీద – తీసుకున్న చర్య ఏమిటో ఈ సందర్భంగా చెప్పాలని

మనవి చేస్తున్నాను. ఇఎన్‌సి ఎడ్మినిస్ట్రేషన్ నుంచి నాలుగు, అయిదు లెటర్సు వ్రాశారు. వారు వ్రాసిన నోటుకు మీరు ఏమి చెప్పలేది. ఇంకా ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు. ఇది సరైంది కాదు. ఆ ఆ పరంపర జరుగకుండా చేయాలి. దాదాపుగా ఈ రాష్ట్రంలో ఈనాడు కాంట్రాక్టరసకు రు. 500 కోట్లు మీరు ఇవ్వాలి. ఆ కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా. హౌ కెన్ యు ఎక్సుపెక్టు క్వాలిటి –అందుకోసం వారు కూడా మీ విక్‌నెస్ చూసుకుని ఎక్కడ పడితే అక్కడ, చాలా బాడ్ క్వాలిటీతో చేసే పరిస్థితి వుంది. ఇంకొకటి ఈ సైన్ బోర్డులు వున్నాయి. దయచేసి చూడండి? ఒక సైన్ బోర్డుకు ఎంత ఖర్చు చేస్తున్నారు. ఇవాళ రు. 200 – 300 ఖర్చు అయితే రు. 1500 – 2000 ఖర్చుచేసినట్లు డ్రాచేస్తున్నారు. ఏమిటి? ఎక్కడ పోతుంది ఇది? రెండు వందలు కుడా ఖర్చు కాదు. దానికి అయ్యేది కొంత సిమెంటు – బ్రిక్స్, పోతే ఒకరిద్దరు పనిచేస్తే సరిపోతుంది. కాని దానికి రు. 200 0 డ్రా చేస్తున్నారు. ఎందుకు మీరు మోసపోతున్నారు? ఇది మీ దృష్టికి రాలేదా? అప్పు తీసుకుంటున్నాం – వడ్డీ కడుతున్నాము. ఆ డబ్బులు ఎంత దుర్వినియోగం అవుతున్నాయో చూడండి? మీరు ఏమి చేస్తున్నారు. పై యు ఆర్ నాట్ టేకింగ్ ఎక్షన్. ఈ సైన్ బోర్డుకు సంబందించి కూడా టేబుల్ మీద పెట్టండి? వెరిఫై చేయండి? చాలా ఎక్కువగా డ్రా చేస్తున్నారు. దానిపై కంట్రోలు వుండాల్సిన అవసరం వుంది. మంత్రిగారు రాష్ట్రంలో చాలా తిరిగారు – ఐ అప్రిషియేట్ హిం. అనంతపూర్‌కు కుడా వచ్చారు. ఒక పెద్ద వెహికిల్ తీసుకని అధికారులందరిని తీసుకువచ్చారు. వారికి సైన్ బోర్డ్సులో తప్పులు కనిపించాయా? ఎన్ని తప్పులున్నాయో? నా నియోజకవర్గంలో – జిల్లాలో చాలా చోట్ల చూస్తున్నా. ఆ ఏరియా పేరు ఒకటి అయితే వ్రాసేది ఒకటి. కనీసం దానిన రెక్టిఫై చేయాలని లేదా? మీ రోడ్లలో ఇంజనీరుగారు తిరిగారు. ఇవి కనిపించలేదా? అటువంటి తప్పులు వ్రాయడం జరుగుతున్నది. వాటిని రెక్టిఫై చేయలేరా? కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతా వుంది. స్పీడ్ బ్రేక్సు గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. మంత్రిగారు ఎస్యూరెన్సు కూడా ఇచ్చారు. స్పీడ్ బ్రేకర్సు ఇటువంటి హైవేస్‌లో వుండకూడదని సుప్రిం కోర్టు కూడా చెప్పింది. ఎక్కడో విలేజి దగ్గర అయితే మీరు చర్య తీసుకోండి. హైవేస్‌కు సంబంధించి మీరు చాలా స్పష్టంగా వమీ ఇచ్చారు. కాని మంత్రిగారు ఇప్పటివరకు ఒక్క స్పీడ్ బ్రేకరును కూడా తొలగించలేదు. హై వేస్‌లో ఎన్ని స్పీడ్ బ్రేకర్సు ఉన్నాయి? అనంతపూర్, కర్నూలుకు వచ్చారు. స్పీడ్ బ్రేకర్సు కనిపించడం లేది. ఇక్కడ ఇచ్చిన ఎస్యూరెన్సుపై కూడా చర్యలు తీసుకోకుంటే, చాలా బాధగా వుంటుంది. మంత్రిగారు చాలా సమర్థులు, వారిపై చాలా ఎక్స్‌పెక్టెషన్స్ వున్నాయి. కాని, మీ శాఖ కిందిస్థాయిలో ఈవిధంగా జరుగుతా వుంది. మీ అధికారాలను సి.ఎం. గారి ఆఫీసులో ఫణంగా పెట్టారు. కిందిస్థాయిలో జరగడం లేదు. మీ మిషనరి మీద కంట్రోలు లేదు. ఇవన్ని కూడా చెప్పాలి. ఇంత దుర్వినియోగం అవుతోంది. చాలా అక్రమాలు జరుగుతున్నాయి. ఇంజనీర్లు కొంతమంది కోట్ల రూపాయలు సంపాధిస్తున్నారు. వారి మీద ఏమి చర్య తీసుకుంటారు? వీటన్నికి కూడా అప్పుచేస్తున్నాము. కోట్ల రూపాయలు దుర్వినియోగం కాకుండా కాపాడాలి. ఎవరు అయితే దుర్వినియోగానికి పాలుపడ్డారో వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ : అధ్యక్షా, ఈరోజుల్లో భవనాల శాఖ అధికారులు ఎట్లా వున్నారంటె, ఈ రాష్ట్రంలో మిగతా అన్ని డిపార్టుమెంట్లు కంటె, ఈ డిపార్టుమెంటలో అధికారులు ఎవరికి అయినా జవాబుదారీగా లేరు. ఆ ఆలోచన మర్చిపోయి, ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నారు. మంత్రిగారు నా కాన్‌స్టిట్యూయెన్సికి వచ్చినప్పుడు రోడ్లను పరిశీలన చేసి ఆయని ఒక 500 మీటర్ల రోడ్డును ఇమ్మిడియేట్‌గా పూర్తి చేయాలని ఆర్డర్ ఇచ్చినా – నెలలు గడుస్తున్నా, ఇంతవరకు దానిని ఏమీ పూర్తి చేయడం జరగలేదు. ఈ రకంగా నేను జీరో అవర్‌లో నేషనల్ హైవే నెం. 9 మీద మొరం వేయాలని నేను క్వశ్చన్ రేజ్ చేసినప్పుడు ఎస్యూరెన్సు ఇచ్చారు. 10 రోజులు అయినాకూడా ఇంతవరకు పని పూర్తి కాలేదు. ఈరకంగా అధికారులు, మంత్రిగారు చెప్పినప్పుడు, వారు చేయాల్సిన ధర్మం వున్నప్పటికీ దాన్ని పట్టించుకోకుండా చివరకు జవాబుదారీతనం లేని విధంగా వీరు ప్రవర్తిస్తున్నారు. ఈనాడు నాబార్డు ద్వారా , ప్రపంచబ్యాంకు ద్వారా అనేక నిధులు ఇస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఈ నిధులను పూర్తిగా సద్వినియోగం

చేయాల్సిని బాధ్యత ప్రభుత్వంపై వుంది . ఎన్నో వేల కోట్లు రూపాయలు అప్పులు చేసి రోడ్లు వేస్తున్నాము . వేస్తున్నివాటిపై ఒక కలక్టరుచే చెకింగు కూడా పెట్టాలి . అవి నారమ్స్ కు సరిపోయేవిధంగా వేస్తున్నారా – క్వాలిటీ మెయిన్‌టెయిన్ చేస్తున్నారాయని శ్రీ సుబ్బరామిరెడ్డిగారిని నియమించడం జరిగింది . అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను . ఒక మంచి అధికారిగాని, కాంట్రాక్టరుగాని ఆయన పేరు చెప్పగానే భయపడుతున్నారు . అయినప్పటికి ఇది రాష్ట్రం అంతా కంట్రోలు చేసె పరిసితి వుండాయని మనం ఆలోచించాలి . అధికారులు వారి యొక్క సంపాదనే లక్ష్యంగా పెట్టుకుని, ప్రభుత్వం యొక్క లక్ష్యాలను ప్రక్కకు పెట్టి వారి యొక్క ఇష్టారాజ్యంగా రోడ్లను సెలెక్టుచేయడం , పనులు జరిపించడం జరుగుతున్నది . ఇది ప్రజలయొక్క, ప్రభుతం యొక్క ఆశలను, ఆలోచనలను పక్కదారి పట్టించడం జరుగుతున్నది . అనేక రోడ్లలో నాణ్యత లోపించడం జరుగుతోంది . ప్రపంచ బ్యాంకు పాకేజీల్లో ముఖ్యంగా, నక్సలైట్ల ప్రభావం వున్న చోట్ల , పల్లెల్లోగాని, ఎలాంటి సౌకర్యం లేకుండా, వున్న చోట్ల రోడ్లను నిర్మాణం చేయాలనే లక్ష్యంతో లింకు రోడ్లను ఏర్పాటు చేసి ప్రజుకు సౌకర్యం కల్పించవలసిన అవసరం వుంది . ప్రపంచ బ్యాంకు పాకేజీల్లో మిగతా ప్రాంతాలలో త రలించి, వాటినవి అమలు చేయకపోవడం వల్ల ఈ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి జరుగనటువంటి పరిస్థితి ఈనాడు మన రాష్ట్రంలో నెలకొంది . వాటిని దృష్టిలో పెట్టుకుని, చేయాల్సిన అవసరం వుంది . నా కాన్‌స్టిట్యూయెన్సిలో అనేక రోడ్లు అర్ అండ్ బి . వారు పంచాయతిరాజ్ ద్వారా టేకప్‌చేయడం జరిగింది . ఎవరు కూడా ఇంతవరకు పనులు చేపట్టడం లేదు . ఏరకమైన ఆలోచన ప్రభుత్వం చేయడం లేదు . ఈవిషయాలను దృష్టిలో పెట్టుకుని, చేయాలి . గత మూడు ఏళ్లుగా అక్క డ ఆర్ అండ్ బి ద్వారా పనులు చేపట్టలేదు . నా కాన్‌స్టట్యూషన్‌లో నేషనల్ హైవే – 9 కూడా వుంది . బిహెచ్ ఇఎల్ నుంచి జహిరాబాదు వరకు – రాష్ట్ర సరిహద్దు వరకు వుంది .
మ 12.10

కాని నేషనల్ హైవే నెంబర్ 9 ఏమాత్రం అభివృద్ధి పరచడం లేదు. ఈ రోడ్డు చాలా రద్దీగా ఉంటుంది. ప్రజలకు చాలా అవసరమైన రోడ్ – బాంబే హైవే. ఈ హై వే గురించి అధికారులను అడిగినప్పుడు ప్రయారిటీ లేదు అంటున్నారు. దీనికి ప్రయారిటీ ఇస్తారా? దీనిని ప్రయారిటీలో ఎవరు పెట్టాలి? ఇక్కడ ఎన్నో యాక్సిడెంట్స్ అయిన సంగతి సభ దృష్టికి వచ్చింది. ప్రభుత్వం పట్టించుకోకుండా నిద్రపోతున్నది. దీనిని గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదు. 1999–2000 సంవత్సరంలో టోటల్ యాక్సిడెంట్స్ ఆ రోడ్డు మీద 1042 అయ్యాయి. చనిపోయిన వ్యక్తులు 417 మంది. ఇంజూర్డ్ పర్సన్స్ 1641 మంది. అంటే ఈ రకంగా దాదాపు 500 మందిని పొట్టన పెట్టుకున్న ఈ రోడ్‌ను ఏ రకంగా బాగు చేస్తారు? గత సంవత్సరం ఆ రకంగా ఉంది. ఈ సంవత్సరం 2001 జనవరి నుంచి ఫిబ్రవరి వరకు వచ్చిన రిపోర్టు రెండు నెలల లోపు 94 యాక్సిడెంట్స్ అయ్యాయి. 31 మంది చనిపోయారు. 119 మంది యాక్సిడెంట్లకు గురి కావడం జరిగింది. ఇంతమంది చనిపోతున్నా ఆ రోడ్‌ను గురించి ఏ రకమైన ఆలోచన చేయకపోవడం, దానిని అభివృద్ధి పరచకపోవడం చాలా దారుణం. ఈ ఫిగర్స్ నేను గాలికి మాట్లాడడం లేదు. పోలీసు శాఖ ద్వారా తీసుకున్న రిపోర్టు. నూటికి నూరు శాతం నిజమే. ఇంతమంది చనిపోతున్నా ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు పట్టించుకోవడం లేదు అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. 25.1.2001 నాడు పేపర్లలో క్లియర్‌గా వచ్చింది. కేంద్రం నిధులు ఇస్తున్నా కూడా పట్టించుకోకుండా ప్రభుత్వం నిద్రపోతున్నది. రు.240 కోట్లు రోడ్ల కొరకు ఇస్తాము అన్నప్పటికి దానికి వాడుకోలేదు అని క్లియర్‌కట్‌గా రాయడం జరిగింది. ఇకనైనా మంత్రి గారు ఈ విషయంలో దృష్టి పెట్టి ఈ రాష్ట్రంలో అనేక రోడ్లను చేయవలసిన అవసరం ఉంది. అనేక రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. నా కాన్‌స్టిట్యుయన్సీలో సైకిల్ మీద వెళ్లడానికి వీలు లేని పరిస్థితిలో రోడ్లు ఉన్నాయి. ఆ రోడ్లను పూర్తి చేయాలి అని తప్పకుండా అధికారులు సక్రమమైన పద్ధతిలో రోడ్లు వేయడానికి ప్రయత్నం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, వన్ సబ్మిషన్, మనకు ఇంకా బిజినెస్ ఉంది. ఇంకో 304 ఉంది. తరువాత అగ్రికల్చర్ మీద షార్ట్ నోటీస్ డిస్కషన్ చేయవలసి ఉంది. అందుచేత అగ్రికల్చర్ డిమాండ్ రావాలి. ఆల్‌రెడీ 12.15 గంటలు అయింది. త్వరగా ముగిస్తే బాగుంటుంది.

DR.M.V.MYSOORA REDDY (Kamalapuram) :- I am also on point of order Sir. నేను మీ రెస్క్యూకే వస్తున్నాను. Irregularities in laying of State and National Highway Roads takenup with World Bank and NABARD funds. అని ఉంది దానికి సంబంధించి మాట్లాడమనండి. నెక్స్ట్ 304 ఉంది. ఆ 304 ఏముందో చూడండి. ఈ 304 ఇట్లా జరిగితే ఇంకో 304 ఎప్పటికి వస్తుంది? కాల్ అటెన్షన్ ఉంది. ఇంకా బిజినెస్ ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టర్ గారు అదే చెప్పారు. మీరు అదే చెబుతున్నారు.

డా. ఎమ్.వి. మైసూరా రెడి:- అధ్యక్షా నేను ఏమంటున్నానంటే దీనిని కొంచెం బ్రీఫ్‌గా చెప్పమనండి. నేను వారి రెస్క్యూకే వస్తున్నాను. 304 క్రింద పార్టీకి ఒక సభ్యునికి ఇస్తున్నారు. ఎవరు మూవ్ చేస్తే వారికి క్లారిఫికేషన్ కొరకు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ వాళ్లే కదా – ఇందాక రెడ్యానాయక్ గారు గిరిజన మహిళల గురించి రెయిజ్ చేసి 15 నిముషాలు తీసుకున్నారు.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ఏ సభ్యుడు మాట్లాడారు అన్నది కాదు. మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. బిఏసి లో ఒక డెసిషన్ తీసున్నాము. దానికి కట్టుబడి ఉండాలి. దీనికి అడ్డుకట్ట వేయకపోతే చాలా సమస్యలు మిగిలిపోతున్నాయి.

డా. ఎమ్.వి. మైసూరా రెడి:- అధ్యక్షా నేను ఏమంటున్నానంటే దీనిని కొంచెం బ్రీఫ్‌గా చెప్పమనండి. నేను వారి రెస్క్యూకే వస్తున్నాను. 304 క్రింద పార్టీకి ఒక సభ్యునికి ఇస్తున్నారు. ఎవరు మూవ్ చేస్తే వారికి క్లారిఫికేషన్ కొరకు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ వాళ్లే కదా – ఇందాక రెడ్యానాయక్ గారు గిరిజన మహిళల గురించి రెయిజ్ చేసి 15 నిముషాలు తీసుకున్నారు.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ఏ సభ్యుడు మాట్లాడారు అన్నది కాదు. మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. బిఏసి లో ఒక డెసిషన్ తీసున్నాము. దానికి కట్టుబడి ఉండాలి. దీనికి అడ్డుకట్ట వేయకపోతే చాలా సమస్యలు మిగిలిపోతున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ వాళ్లే కదా – ఇందాక రెడ్యానాయక్ గారు గిరిజన మహిళల గురించి రెయిజ్ చేసి 15 నిముషాలు తీసుకున్నారు.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ఏ సభ్యుడు మాట్లాడారు అన్నది కాదు. మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. బిఏసి లో ఒక డెసిషన్ తీసున్నాము. దానికి కట్టుబడి ఉండాలి. దీనికి అడ్డుకట్ట వేయకపోతే చాలా సమస్యలు మిగిలిపోతున్నాయి.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ఏ సభ్యుడు మాట్లాడారు అన్నది కాదు. మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. బిఏసి లో ఒక డెసిషన్ తీసున్నాము. దానికి కట్టుబడి ఉండాలి. దీనికి అడ్డుకట్ట వేయకపోతే చాలా సమస్యలు మిగిలిపోతున్నాయి.

MR. DEPUTY SPEAKER; Let us not waste our time.

శ్రీ వై. రామకృష్ణుడు:- మనకు ఉండే సిస్టం ప్రకారం 304 నోటీసు వచ్చినప్పుడు పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడి మిగతా వారు క్లారిఫికేషన్ అడగవచ్చు. ఆ విధంగా టైమ్ సేవ్ చేసుకోవాలి. సిస్టం ఉంది. ఆ విధంగా చేసుకోవాలని కోరుతున్నాను.

డా.ఎమ్. వి. మైసూరా రెడ్డి:– వారు ఇచ్చే స్పీచ్ జనరల్ బడ్జెటు మీద మాట్లాడినట్లు ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య :– ఇక్కడ ఉన్నటువంటి రిప్లయ్‌కు సంబంధించి స్టేట్ హైవేస్ కాని, నేషనల్ హైవేస్ కాని ప్రత్యేకించి నిర్దేశించినటువంటి అనేక నియమనిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ప్రాథమిక దశలోనే పాటించకుండా పోతున్న పరిస్థితి ఉంది. ఉదాహరణకు స్పిక్ సంస్థ రూపొందించిన ప్రమాణాల ప్రకారం రోడ్ పై భాగాన వేసే ఆస్మాలిటిక్ కాంక్రీట్ జీవిత కాలం 5 సంవత్సరాలు. దాని అడుగున ఉండే క్రాడ్రక్ జీవిత కాలం 10 సంవత్సరాలు. అంటే ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి పై భాగంలో ఆస్మాలిటిక్ కవర్ వేసుకుంటే రోడ్డు కొన్ని దశాబ్దాల పాటు ఉంటుంది అన్నది వాస్తవం. ఏదైనా కాని ఇప్పుడు తమరి ద్వారా గౌరవ ఆర్ అండ్ బి మంత్రి గారిని కాని, ముఖ్యమంత్రి గారిని కాని ఆలోచించమని కోరుతున్నాను. వేస్తున్న రోడ్లు వేసిన కొద్ది రోజులకే అవి పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. దీనకి కారణం ఏమంటే మొట్టమొదట అంచనా వేసేటప్పుడే దానిలో ఎంతో కొంత కాంట్రాక్టర్ లాభం వచ్చేట్లు చేసుకుంటాడు. దానిని ఎవరైతే పరిశీలించాలో, లేకపోతే పర్యవేక్షిస్తారో దానిని సక్రమంగా పర్యవేక్షించకపోవడం వల్లనే ఇదంతా జరుగుతున్నది. ఇక్కడ ఒకటి మాత్రం స్పష్టం. ఇప్పుడు దానిని నియంత్రించే అధికారులు, పర్యవేక్షించే అధికారులు, సూపర్‌వైజ్ చేస్తున్న వారు కాని ఆర్ అండ్ బి వారికి సంబంధించి ప్రత్యేకించి చెప్పవలసిన పని లేదు. ఎవరిది వారికి ఉంటుంది అన్నది. ఇక్కడ ఊళ్లల్లో ఒక నానుడి ఉంది. "చచ్చినా గోదానం – బ్రతికినా గోదానం " అని – ఎందుకటే పురోహితుడు వైద్యం చేస్తే బ్రతికినందుకు ఒక ఆవుని ఇస్తారు. చచ్చినా అతని కర్మకు వారి కుమారుడు ఒక ఆవుని ఇస్తాడు. ఆ రకంగా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి. దానికి సంబంధించి రాజకీయ నాయకులు సరయిన పద్ధతిలో సోషల్ ఆడిట్ చేస్తే ఎంతో ఉపయోగం జరుగుతుంది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో రు.1600 కోట్లు ప్రపంచ బ్యాంకు వద్ద తీసుకు వచ్చిన రుణాలకు సంబంధించి ఇప్పుడు మన దగ్గర ఉన్న స్థానిక పరిస్థితులలో జనసాంద్రత వాహనాల రద్దీ ఇవన్ని పరిగణనలోకి తీసుకుని స్టేట్ హైవేస్ లేక ఇవన్ని నిర్మాణం చేస్తే బాగుంటుంది. అద్దంకి నుంచి నార్కట్‌పల్లి దాకా మొత్తం ఉన్న బిటి రోడ్‌ను మంచిగా ఉన్న దానిని తవ్వి తీసుకు వెళ్లి మళ్లీ ఆస్ట్రేలియన్ రోడ్ అని వేశారు. నేను చెప్పాను. "నాదన్నా నాకివ్వు రాజన్న దేవుడా " అన్నట్లు ఉన్న రోడ్డు ఎందుకు తవ్వాలి? పక్కన వేస్తే సరిపోతుంది కదా? అంటే ఆస్ట్రేలియా అంటారు. మీరు రు.1600 కోట్లలో రు.100 కన్సల్టన్సీ సంస్థకు ఇచ్చారు. అంటే ఇది ఏ రకంగా లాభం లేదు అన్నది ఆలోచించాలి. ఇది ఎవరికో లాభం చేకూర్చి పెడుతున్నది. ఈ రకంగా రు.100 కోట్లు ఇచ్చిన పరిస్థతి ఉంది. ఈ కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న దానిలో మొత్తం ప్రపంచ బ్యాంకు నుంచి తెస్తున్న డబ్బు. ఇది ఉత్పాదక ఏ మేరకు దానిని సద్వినియోగం చేస్తున్నామో మనం అర్థం చేసుకోవచ్చు. దీనిని కూడా ప్రైవేట్ సంస్థలకు, ప్రైవేటు వ్యక్తులకు, కొంతమంది జేబులలోకి వెళ్లడం వల్ల ప్రజలకు మిగిలేది భారం తప్ప మరొకటి కాదు అన్నది వాస్తవం. ఈ పరిస్థితులను ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఏదైనా సరే ఈ రోడ్లను సక్రమమైన పద్ధతిలో నడపడం కోసం జరిగిన వాటిని ఆలోచించి కొంతమంది కంట్రాక్టర్ల అవసరాలకు వారి పనుల కోసం ఇవ్వకుండా అక్కడ ఉన్నటువంటి స్థానిక పరిస్థితులను చూడాలి. ఈ రోడ్ల మంజూరు విషయంలో మొత్తం కాన్సన్‌ట్రేషన్ ఇక్కడ ప్రాసెస్ అంతా అయిపోయిన తరువాత ముఖ్యమంత్రి గారి వద్ద ఉంటుంది. ఫైనల్ చెకప్ వారి దగ్గర అవుతుంది. అందుచేత ప్రజాప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదులు వారు చెప్పిన గ్రీవెన్సెస్, ఇబ్బంది ఉన్న రోడ్లు కాకుండా పైరవీ కారులు చెప్పినవి లేకపోతే పాలక వర్గం చెప్పినవి వస్తున్నాయి. అలా కాకుండా చూస్తే ఉపయోగం జరుగుతుంది అని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

మ 12.20

శ్రీ కె. విజయరామా రావు:– అధ్యక్షా, 304 క్రింద గౌరవ సభ్యులు ఇచ్చిన నేషనల్ హైవేస్, స్టేట్ హైవేస్ తరువాత ఈ వరల్డ్ బ్యాంక్, నాబార్డ్ వాటి క్రింద తీసుకున్నటువంటి పనులలో నాణ్యత లోపించినట్లు అందులో ఎక్కువ అవకతవకలు జరుగుతున్నట్లు గా ఇచ్చిన ఈ 304 మోషన్‌కి గౌరవ సభ్యులు విజయరామిరెడ్డిగారు, రఘువీరా రెడ్డి గారు, సత్యనారాయణ

గారు నర్సింహయ్య గారు చాలా విషయాలు ఈ సభ దృష్టికి తేవడం జరిగింది. నేను వారు చెప్పిన విషయాలను, ఇందులో ఉన్న అంశాలను పరిశీలించినప్పుడు సభ్యులకు కొంత అవగాహన కొన్ని ఫ్యాక్ట్స్ చెప్పవలసిన అవసరం ఉంది.

ఈ ప్రాజెక్టుల గురించి నా జవాబు ముఖ్యంగా 3 భాగాలుగా క్లుప్తంగా చెప్పాలి. 1. స్టేట్ హైవే ప్రాజెక్టుల గురించి 2. ఎపిఇఆర్‌పి క్రింద తీసుకున్న రోడ్ల గురించి 3. నాబార్డ్ రోడ్ల క్రింద ఒఇసిఎఫ్ ద్వారా వచ్చిన డబ్బుతో చేసిన రోడ్ల గురించి కొన్ని ఫ్యాక్ట్స్ నేను ముఖ్యంగా అందరి ముందు సభ ముందు గౌరవ సభ్యుల ముందు ఉంచదలచుకున్నాను. రెండవ భాగంలో గౌరవ సభ్యులు ప్రస్తావనకు తెచ్చిన విషయాలను కూడా క్లుప్తంగా మనవి చేస్తాను. వాటిని గురించి ఎక్కువ టైమ్ తీసుకోను. తరువాత సభ్యులు ఇచ్చిన సమాచారం ప్రకారం మనకు ఉన్న ఫ్యాక్ట్స్‌ని దృష్టిలో పెట్టుకుని ఇంకా ఈ రోడ్ల నిర్మాణం ఇంకా ఎంతో సమర్థవంతం చేయాలి. తీసుకున్నటువంటి చర్యలు మీ ముందు ఉంచుతానని చెప్పి మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రంలో ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులు, ఇంకా స్టేట్ హైవే ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో రెండు భాగాలు ఉన్నాయి. ఒకటి స్ట్రెంగ్తనింగ్ అండ్ వైడనింగ్. అది మొదటి భాగం. సుమారు 1400 కి. మీ పైగా ఉంటుంది. రెండవది – బ్యాక్‌లాగ్ మెయిన్‌టెనెన్స్ ఎన్నో రోజుల నుంచి నిర్వహణకు నోచుకోక, రెన్యువల్స్‌కు నోచుకోక, ట్రాఫిక్ రద్దీ పెరిగి గుంటల పడి సర్వ నాశనం అయిన వాటిని మళ్లీ పునర్నిర్మించడం. రెండవ బ్యాక్‌లాగ్ హెవీ బ్యాక్‌లాగ్ మెయిన్‌టెనెన్స్ ఉంటుంది. ఇది కాక ఎపిఇఆర్‌పి క్రింద కొంత కొన్ని కోట్ల వరకు వైడనింగ్ స్ట్రెంగ్త్ ఏదైతే స్టేట్ హైవేస్‌గా ఉన్నాయో వాటిని మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్‌ను సరిజేసుకోవడం – అది ఒక భాగం. ఇవి కాకుండా 1996 లో మనకు తుఫాను వచ్చినప్పుడు రోడ్లు చాలా చోట్ల దెబ్బ తిన్నాయి. బిల్డింగ్స్ చాలా చోట్ల దెబ్బ తిన్నాయి. ఆ రోడ్లను సరిజేసుకోవాలన్న అభిప్రాయంతో హజార్డ్ మిటిగేషన్ క్రింద చేపట్టిన రోడ్లు కొన్ని ఉన్నాయి. ఇవి కాక నాబార్డ్ అసిస్టెన్స్‌తో రూరల్ రోడ్లు మాత్రం ఇవి స్టేట్ హైవేకు సంబంధించి లేవు. రూరల్ రోడ్లు మటుకు టేకప్ చేసి క్రమేపీ అన్ని రోడ్లను ఒక పర్టిక్యులర్ స్టాండర్డ్‌కి తీసుకు రావాలి అన్నది మూడవ ప్రాజెక్టు. ఇది కూడా కాకుండా ఒఇసిఎఫ్ ఫండ్స్‌తో ---

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- 304 క్రింద ఈ ఎ.పి.స్టేట్ హైవే రోడ్లలో జరిగిన ఇర్రెగ్యులారిటీస్ గురించి సభ్యులు ప్రస్తావించారు. దాని గురించి చెప్పాలి. ఆర్ అండ్ బి డిమాండ్ లాగా ఉంది కాని ఇర్రెగ్యులారిటీస్ జరిగాయా లేవా అన్నది స్పష్టంగా వాస్తవాలు చెప్పాలి. సబ్ కంట్రాక్టర్లకు ఇస్తున్నారు అన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆర్ అండ్ బి డిమాండ్ కాదు. 304 కి సంబంధించి చెబుతున్నారు.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ఆర్ అండ్ బి డిమాండ్ లాగా చేసుకుంటే నాకు అభ్యంతరం లేదు. నేను ఇర్రెగ్యులారిటీస్ మీద చెప్పమని మంత్రి గారిని అడుగుతున్నాను. డిమాండ్ పైన చెప్పినట్లు చెబితే ఎలా?

శ్రీ కె. విజయరామా రావు:- అధ్యక్షా, నేను వారు అడిగిన దాని పైన చెబుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- ఆర్ అండ్ బి డిమాండ్ లాగా చేసుకుంటే నాకు అభ్యంతరం లేదు. నేను ఇర్రెగ్యులారిటీస్ మీద చెప్పమని మంత్రి గారిని అడుగుతున్నాను. డిమాండ్ పైన చెప్పినట్లు చెబితే ఎలా?

శ్రీ కె. విజయరామా రావు:- అధ్యక్షా, నేను వారు అడిగిన దాని పైన చెబుతున్నాను.

శ్రీ కె. విజయరామా రావు:- అధ్యక్షా, నేను వారు అడిగిన దాని పైన చెబుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:- 304 మొదటి నుంచి ఫాలో అవుతున్న తీరు చూస్తుంటే సభ్యులకు ఆపర్చ్యునిటీ వచ్చినపడు ఎక్కువ టైమ్ తీసుకుని వారు అన్ని విషయాలు మాట్లాడారు. దానికి ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. 304 కి మినిస్టరు గారు సమాధానం అందరూ మాట్లాడినదానికి చెబుతున్నారు. ఎక్స్ట్రాగా చెప్పడం లేదు. ఇక ముందు వచ్చే 304 కి పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడి మిగతా వారు ఎవరైనా క్లారిఫికేషన్ అడగవచ్చు. ఆల్రెడీ మెంబర్స్ అందరూ మాట్లాడారు కాబట్టి దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- స్పీకర్ సర్. వినండి.

MR. DEPUTY SPEAKER:- We are unnecessarily losing time. Under the pretext of saving time, we are losing time. Let the Minister speak.

శ్రీ కె. విజయరామా రావు:- నేను డిమాండ్ మీద మాట్లాడడం లేదు. గౌరవ సభ్యులు ఏ ప్రాజెక్టుపైన 304 వేశారో దానిని గురించే మాట్లాడుతున్నాను. ఒఇసిఎఫ్ ఫండ్స్ గురించి నేషనల్ హైవే చిలకలూరిపేట నుంచి గుంటూరు దాకా నేషనల్ హైవే పైన చేపట్టిన కార్యక్రమం. ఒఇసిఎఫ్ కి సంబంధించి మిగతా నేషనల్ హైవేస్ గురించి మాట్లాడదలచుకున్నాను. ఎంతవరకు 304 ఉందో అంతవరకే మాట్లాడుతున్నాను. ఈ ప్రాజెక్టుల క్రింద రాష్ట్రంలో హైవే ప్రాజెక్టుల క్రింద 429 కి.మీ మెయిన్టెనెన్స్ కాంపొనెంట్ క్రింద 1696 కి.మీ, ఇఆర్పి క్రింద 1266 కి. మీ హజార్డ్ మిటిగేషన్ క్రింద 788 కి.మీ, 41 బ్రిడ్జిలు నాబార్డ్ క్రింద 2400 కి. మీ 130 బ్రిడ్జిలు ఉన్నాయి. వీటి గురించి, వీటి నిర్వహణ గురించి, వాటి కన్స్ట్రక్షన్ గురించి గాని, క్వాలిటీ గురించి కాని ఈ రోజు గౌరవ సభ్యులు చాలా విషయాలు సభ దృష్టికి తీసుకు రావడం జరిగింది. వారు సభ దృష్టికి తెచ్చిన విషయాలలో ముఖ్యమైన విషయం సరయిన క్వాలిటీతో నిర్మించడం లేదు అని చెప్పారు. చాలా చోట్ల రోడ్లు వేసిన వెంటనే పాడైపోతున్నాయి అని చెప్పడం జరిగింది. మన స్టేట్ హైవే ప్రాజెక్టు క్వాలిటీ కోసం క్వారీలో మెటీరియల్ మొదలు పెట్టి మెటీరియల్ తీసుకు వచ్చి ఎక్కడైతే రోడ్డు వేస్తున్నారో అక్కడ రోడ్డు వేసేంత వరకు మళ్లీ వాటిని వేరే మెటీరియల్స్తో కలిపి రోడ్డు మీద పోసే వరకు కూడా క్వాలిటీ చెక్ కొరకు ప్రతి స్టేజ్లో ఎక్కడికి అక్కడే ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పి తెలియజేస్తున్నాను. అదే కాకుండా ఈ రోజు స్టేట్ హైవే ప్రాజెక్టులలో ఒక కొత్త టెక్నాలజీని టేకప్ చేస్తున్నాము. చాలా కాస్ట్తో తెస్తున్నాము అంటున్నారు. దీనికి 83 నుంచి 90 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. కోటి రూపాయలు ఖర్చు కావడం లేదు.

రెండవది - 10 మీటర్ల వెడల్పు రోడ్డు నాబార్డ్లో కాని రూరల్ రోడ్లకు కాని రు.10, 12 లక్షలు 12 కి. మీ కు అవుతుంది. దానిని కాదనడం లేదు. ఇది 10 మీ వెడల్పు రోడ్డు రెండు పక్కలా రెండు, మూడు మీటర్లు హార్డ్ బోల్డర్స్ ఉంటుంది. మొత్తం కొత్త రోడ్డు నిర్మాణం ఉంది. ఇదే స్టాండర్డ్స్ మన కన్వెన్షనల్ టెక్నాలజీతో రోడ్లు వేసుకుంటే 30 శాతం ఎక్కువ అవుతుంది. అదే విడ్త్తో అదే లోడ్ బేరింగ్ రోడ్ వేయాలి అంటే అంత ఖర్చు అవుతుంది అని తెలియజేస్తున్నాను.
మ.12.30

ఉదాహరణకు నేషనల్ హైవేలో మనం నందిగామ వరకు యిదే రోడ్డు వేస్తున్నాము. కిలోమీటరు మనకు ఆ రోడ్డు వేయడానికి ఒక కోటీ ఇరవై లక్షల రూపాయల నుండి ఒక కోటి ముప్పది లక్షల రూపాయల వరకు ఖర్చయింది. కొత్త టెక్నాలజీ వల్ల తక్కువ ఖర్చు అవుతున్నప్పుడు , ఎక్కువ కిలోమీటర్ల రోడ్డును నిర్మించుకోవాలనే వుద్దేశంతో ఈ టెక్నాలజీని మనం మొదటిసారిగా మన రాష్ట్రంలో , మిగతా వారు భయపడుతున్నాకూడా, మన ఇంజనీర్స్తో కలిసి బాగా ఆలోచించి , పరిశీలించి కొత్త టెక్నాలజీని వాడడం జరిగింది. నేను ఇంజనీర్ను కాకపోయినా వారికి వినే ఓపిక వుంటే టెక్నాలజీ గురించి చెబుతాను. కన్వెన్షనల్ టెక్నాలజీతో రోడ్డు

వేయాలంటే కోటీ యిరవై లక్షల నుండి కోటి ముప్పది లక్షల రూపాయల దాకా అవుతుంది. మనం కొత్తగా ఎడాప్ట్ చేసిన క్రష్డ్ రాక్ బేస్డ్ టెక్నాలజీతో రు. 80 లక్షల నుండి రు. 90 లక్షల వరకు ఖర్చవుతుంది . ఇది చక్కటి టెక్నాలజీ. ప్రపంచంలోని చాలా దేశాల వారు దీన్ని వాడుతున్నారు. మిగతా రాష్ట్రాల వారు దీన్ని చూసి భయపడి ఎడాప్ట్ చేయలేదు. మనం ధైర్యంగా ఈ టెక్నాలజీని ఛూజ్ చేసుకొని, రోడ్లు వేస్తున్నాము. మొదట్లో యిబ్బందులున్న మాట వాస్తవమే. కానీ ఈ రెండు, మూడేళ్లలో వాటిని అధిగమించాము. వేరే రాష్ట్రాల నుండి వచ్చిన వారు కూడా ఈ టెక్నాలజీతో వేసిన రోడ్లు ఎలా వున్నాయో అని చూసి వెడుతున్నారు. వీరు కూడా వస్తే చూపుతాను, నాకు అభ్యంతరం లేదు. ఈ రోడ్లు బాగున్నాయని, తక్కువ ఖర్చుతో నిర్మాణం అవుతున్నాయని మనందరికీ తెలుసు. కిలోమీటర్‌కు కోటి రూపాయలు ఖర్చు చేయవలసిన అవసరం ఏమిటి అనేమాట మనం వింటూ వుంటాము. రోడ్డును బట్టి, రోడ్డు వెడల్పుబట్టి, డెన్సిటీనిబట్టి, రోడ్డును డిజైన్ చేయడం జరుగుతుంది. విలేజ్ రోడ్స్ వేసినట్లుగా హైవేస్ వేయడానికి వీలులేదు. అందువల్ల కాస్ట్‌లో డిఫరెన్స్ వస్తుంది. నేషనల్ హైవేకి ఫోర్ లేయర్స్ రోడ్డు వేయవలసి వుంటుంది. తడ టు ఇచ్ఛాపురం 970 కిలోమీటర్లు రు. 5000 కోట్లతో నేషనల్ హైవే తీసుకోబోతున్నాము. కిలోమీటర్‌కు రు. 5 కోట్లు ఖర్చవుతుంది. ఎందుకంటే ఫోర్ లేయర్స్, కన్వెన్షనల్ టెక్నాలజీతో వుంటుంది. గ్రేడ్ సపరేటర్స్ వేయాలి. రోడ్డు మీద ఓవర్ బ్రిడ్జెస్ కట్టాలి. విలేజ్ రోడ్స్‌కు ఒక్క లేయర్ వుంటే సరిపోతుంది. దాన్ని ట్రాఫిక్ కోసం డిజైన్ చేసిన రోడ్డుతో కంపేర్ చేయడం కరెక్టు కాదు. క్వాలిటీ చెక్స్ కూడా వుంటాయి. గత సంవత్సరం రోడ్స్ గురించి పేపర్లలో చదివాము. అద్దంకి నుండి నార్కెట్‌పల్లి వరకు వేసిన రోడ్డు పోయిన వర్షాకాలం చాలాచోట్ల పాడైపోయింది. ఒక చోట రోడ్డు కంప్లీట్ అయినాక గుంటలు పడింది. అదంతా కరెక్టే, నేను కూడా వెళ్లి చూసి వచ్చాను. స్టేట్ హైవే క్రింద తీసుకున్న రోడ్డుకు సంబంధించిన పాకెట్స్ 12లో 10 పాకెట్స్ ఎండ్ టు ఎండ్ తిరిగి వచ్చాను యింజనీర్స్‌తో కలిసి. కాంట్రాక్టర్లు తొందరపడడం వల్ల, ఎప్పుడు వేయాలో అప్పుడు వేయకుండా అటూ యిటూగా వేయడంవల్ల, వర్షాలు ముందుగా రావడం వల్ల, క్రష్డ్ రాక్ బేస్ ఎంతవుందో అంతమటుకు త్వరగా పూర్తి చేద్దామనే వుద్దేశంతో వేయడం వల్ల 15 నుండి 20 కిలోమీటర్ల వరకు రోడ్డు సర్ఫేస్ నాశనం అయిన మాట నిజమే. మనం అందరం ఆందోళన చెందిన మాట నిజమే అని మనవిచేస్తున్నాను. కాంట్రాక్ట్ టెరమ్స్ ప్రకారం కన్సల్టెంట్ అడ్వయిజ్ వినకుండా తొందరపడి రోడ్డు వేసినందున, కంట్రాక్టర్‌తో అతని ఖర్చుతో రోడ్డును రి లే చేయించడం జరిగింది. ఇంతే కాకుండా క్వాలిటీ చెక్ చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యం లేదని వారన్నారు. ఇది కరెక్ట్ కాదు. ఎందుకంటే కన్సల్టెంట్‌ను మనం పెట్టుకోవాలి. కన్సల్టెంట్‌ను ఓపెన్ బిడ్డింగ్ దృష్టితో, ట్రాన్స్‌పరెంట్ బిడ్డింగ్ దృష్టితో సెలెక్ట్ చేయడం జరిగింది. వారిని సెలెక్ట్ చేసిన తరువాత వరల్డ్ బ్యాంక్ అప్రూవ్డ్ కాంట్రాక్ట్ టెరమ్స్‌తో కాంట్రాక్టర్స్‌ను వఅపాయింట్ చేయడం జరిగింది. అందులో పెనాల్టీస్ కూడా వున్నాయి. క్వాలిటీ చెక్స్ వున్నాయి. అన్ని వివరాలు నిర్దిష్టంగా పొందుపర్చడం జరిగింది. ప్రతి కాంట్రాక్టర్ ఫీల్డ్‌లో అనుభవం వున్న ఫారిన్ కొలాబరేటర్స్‌తో అగ్రిమెంట్ వున్నవారే. ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఎందుకంటే డబ్బు బారో చేస్తున్నాము, తిరిగి రిపే చేయాలి. నేను అన్ని వివరాలు యివ్వడానికి సిద్ధంగా వున్నాను. అంతే కాకుండా రోడ్ల నిర్మాణంలో ఆలస్యం జరుగుతున్న విషయం గురించి సభ్యులు చెప్పారు. ఇప్పటివరకు దగ్గరదగ్గర 250 కిలోమీటర్లు ఒకచోట, 300 కిలోమీటర్లు ఒక చోట పూర్తి చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. మనకు ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి 2003 సంవత్సరం వరకు టైమ్ వుంది. ఇప్పుడు 2001 సంవత్సరంలో వున్నాము. ప్రొపోర్షనేట్‌గా , మైల్ స్టోన్స్ ప్రకారం చాలావరకు ఇందులో చేయవలసిన కార్యక్రమాలు పూర్తయినాయి. ఉదాహరణకు రాయపట్నం టు కరీంనగర్ రోడ్డు, కరీంనగర్ టు వరంగల్, మంగపట్నం, కడప , తాడిపత్రి, ఈ రోడ్స్ కంప్లీట్ అయినాయి. నల్గొండ నుండి కృష్ణానది వరకు , నల్గొండ టు నార్కెట్‌పల్లి వరకు రోడ్డు పూర్తయింది. ఇక్కడ నుండి విజయవాడ వెళ్లే హైవే కంటే యిది బెటర్‌గా వుందని ఆ రోడ్డులో ప్రయాణం చేస్తే తెలుస్తుంది. రోడ్లను ఏ బేసిస్ మీద సెలెక్ట్ చేశారు , ఏవయినా పెరామీటర్స్ వున్నాయా అని సభ్యులు అడిగారు. నాలుగేళ్ల క్రితం ముఖ్యమంత్రి రాష్ట్రంలో యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ కావాలంటే రోడ్స్, పోర్ట్స్ అవసరమని చెప్పడం జరిగింది. అప్పుడే గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్ పెరుగుతుంది. రాష్ట్రాభివృద్ధికి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కంట్రిబ్యూషన్ చాలా అవసరం . స్ట్రాటజిక్ ఆప్షన్ స్టడీ అని మన రాష్ట్రంలో వున్నటువంటి అన్ని స్టేట్ హైవేస్‌కు , అన్ని యండిఆర్స్‌కు , అన్ని నేషనల్ హైవేస్‌కు స్ట్రాటజిక్ ఆప్షన్స్ స్టడీ చేయించడం, తద్వారా వాటి ప్రాధాన్యతను నిర్ణయించడం, ఏ రోడ్డుకు ఏమి చేయాలనే విషయం నిర్ణయించి కొన్ని హైవే ప్రాజెక్ట్

క్రింద, కొన్ని ఎపిఇఆర్‌పి క్రింద, కొన్ని ఆర్‌డిసి  క్రింద , ఈ విధంగా ముఖ్యమైన రోడ్స్‌ను  తీసుకోవడం జరిగింది.  అధ్యక్షా, స్ట్రాటజిక్ ఆప్షన్ స్టడీలో మనం చూసినటువంటివి ఏమంటే, ట్రాఫిక్ గ్రోత్ ఎలా వుంటుంది, ఇప్పుడు ట్రాఫిక్ గ్రోత్ ఎలా వుంది, దీనివల్ల ప్రధాన నగరాల మధ్య డిస్టెన్స్ తగ్గుతుందా, లేదా, మూమెంటం గూడ్స్, మూమెంటం పాసింజర్స్ గ్రోత్ ఎలా వుంటుంది, వీటన్నింటి గురించి పరిశీలించి రోడ్స్‌ను నిర్ణయించడం జరిగింది.  ఉదాహరణకు మనం నార్కెట్‌పల్లి నుండి అద్దంకి వరకు వేసే రోడ్డు  వల్ల హైదరాబాదు నుండి  మద్రాసుకు 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.  ఇప్పటికే, అది పూర్తి కాకపోయినా, సగమే పూర్తయినా ఇప్పటికే విజయవాడ మీదుగా పోయే ట్రాఫిక్  గుంటూరు నుండి, అద్దంకి నుండి వెడుతోంది.  ఈ విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను.  ఏవయినా పొరబాట్లు జరుగుతే ఏమి చర్యలు తీసుకుంటున్నారని సభ్యులు అడిగారు.  చాలామందిపై డిపార్ట్‌మెంటల్ యాక్షన్ తీసుకోవడం జరిగింది.  సుబ్బరామరెడ్డి రిపోర్టును పక్కకు పెట్టలేదు.  ఇంకా పర్సనల్‌గా చెక్ చేసి, పొరబాటు జరిగిన చోట్లకు ఆఫీసర్స్ టీమ్స్‌ను పంపించి , కాంట్రాక్ట్ టరమ్స్ ప్రకారం రికవరీ చేస్తున్నాము.  మరలా వారి ఖర్చుతోనే రోడ్లు వేయించే ఏర్పాటు చేయడం జరిగింది.  అధికారుల పైన డిపార్ట్‌మెంట్‌పరంగా తీసుకున్న చర్యల వివరాలను  టేబుల్‌పైన పెడతాను.  అవన్నీ సరిగా చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

మ. 12.40

ఒఇసియఫ్  క్రింద చిలకలూరి పేట టు గుంటూరు రోడ్డు మీద బ్రిడ్జ్ చెడిపోయింది.  దాన్ని మార్చ్ నెలాఖరు నాటికి గాని, జూలై లోపల గాని పూర్తి చేస్తామని నేను తమ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.  ఈ విషయాలన్నీ మీ ముందు వుంచుతున్నాను.  గౌరవసభ్యులు చేసిన  సూచనలను నేను తప్పకుండా పరిగణనలోనికి తీసుకొంటాను.  ఒక విషయం క్లారిఫై చేయవలసి వుంది.   అన్నీ ముఖ్యమంత్రిగారే డిసైడ్ చేస్తారు, మంత్రుల పాత్ర ఏమీ వుండదు అని రఘువీరారెడ్డి గారు అన్నారు.  అది నిజం కాదని తెలియజేస్తున్నాను.  ముఖ్యమంత్రిగారు పూర్తి స్వాతంత్ర్యం యిచ్చారు.  ఇందులో ఏదయినా తప్పుంటే మా బాధ్యత వుంటుందని అందరికీ మనవి చేస్తున్నాను.  అంతే కాకుండా  లక్ష్మీనారాయణ గారు యాక్సిడెంట్స్ గురించి అడిగారు.  ఇక్కడ యాక్సిడెంట్స్ గురించి కొంచెం వివరించాలి .  కేవలం రోడ్స్ మూలానే యాక్సిడెంట్స్ కావు.  రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు వుండే చాలా చాలా కారణాల వల్ల యాక్సిడెంట్స్ అవుతాయి.  రోడ్డు బాగా వున్న చోట్ల కూడా ర్యాష్‌గా , నిర్లక్ష్యంగా పోకుండా నియంత్రించడం కోసం  చాలా ఏర్పాట్లు చేయవలసి వుంటుంది.  అవి కూడా చేయడానికి మేము సిద్ధంగా వున్నాము అధ్యక్షా.  రోడ్ల మీద స్పీడ్ బ్రేకర్స్ గురించి సూచించారు.  వీటి గురించి డిమాండ్స్ సందర్భంగా చర్చిస్తే మంచిది.  కొందరు కావాలంటారు, కొందరు వద్దంటారు.  కొన్ని చోట్ల మేము వద్దన్నా, విలేజర్స్ వారే స్పీడ్ బ్రేకర్స్ వేసుకుంటున్నారు.  ఒక విషయం తెలియచేయదలచుకున్నాను.  స్టేట్ హైవే ప్రాజెక్ట్స్, వరల్డ్ బ్యాంక్ నిధులతో చేపట్టే ప్రాజెక్టులు ఏవయితే వున్నాయో, వాటి నిర్మాణంలో గాని, నిర్వహణలో గాని, క్వాలిటీలో గాని ఎలాంటి అవకతవకలు జరగకుండా చూస్తామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.  అంత ధైర్యంగా పొరబాటు చేసే ధైర్యం ఎవరికీ లేదు.  వారిని ఊరికే వదలిపెట్టం అని మనవి చేస్తున్నాను. సభ్యులకు ఒక ఆఫర్.  ఈ రోడ్లను మనం చూద్దాము.  ఏమి ప్రయోజనం కలుగుతుందనేది చూస్తే తెలుస్తుంది.  ఇంకా నిర్మాణం జరుగుతోంది కాబట్టి కొంచెం యిబ్బందులు వున్నాయి.  వాటిని సరిచేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

( డా.ఎం . వి.  కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

శ్రీ పి . గోవర్ధన రెడ్డి: అధ్యక్షా, ఆస్ట్రేలియన్ టెక్నాలజీరోడ్లపైన గౌరవ మంత్రివర్యులతో బాటు వెళ్లి  దాదాపు గంటకంటే ఎక్కువ సేపు వారితో తిరిగి, వారితో మాట్లాడడం జరిగింది.  తరువాత హైదరాబాదు టు నాగార్జునసాగర్ రోడ్డు గురించి కూడా చర్చ చేయడం జరిగింది.  తరువాత నేషనల్  హైవేస్ గురించి చర్చించడం జరిగింది.  కరీంనగర్ రోడ్డు  మీద రాజీవ్ హైవే వుంది.  ఓల్డ్ టెక్నాలజీతో దాన్ని నిర్మించారు.  అంతే కాకుండా నాగార్జునసాగర్ రోడ్డును ఓల్డ్  టెక్నాలజీతో పక్కాగా రిపెయిర్

చేయిస్తున్నారు.  అదే విధంగా నేషనల్ హైవే రిపెయిర్స్ కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.  వారు నార్కెట్ పల్లి టు అద్దంకి రోడ్డు గురించి చెప్పారు.  ఆ రోడ్డుకు సంబంధించి టెక్నాలజీతో పొరబాటు వున్న విషయం మంత్రిగారితో చెప్పాను.  పాత రోడ్డును తవ్వి కొత్త రోడ్డు వేశారు.  నాగార్జునసాగర్ రోడ్డుకు సంబంధించి కిలోమీటర్‌కు రు. 20 లక్షల ఖర్చుతో  పాత రోడ్డుకే రిపెయిర్స్ చేశారు.  చాలా పకడ్బందీగా చేశారు.  రాజీవ్ రహదారి రిపెయిర్స్ చేసి ఎంత కాలం అయింది?  అద్దంకి రోడ్డు వేసి ఎంత కాలం అయింది?  నల్గొండ వరకు వున్న అద్దంకి రోడ్డు  ప్యాచెస్ పడింది.  నల్గొండ టు మిర్యాల గూడా వేసిన రోడ్డు గుంతలుపడింది.  కానీ ఓల్డ్ టెక్నాలజీతో రిపెయిర్స్ చేసిన రాజీవ్ రహదారి , నాగార్జునసాగర్  రహదారి యిప్పుడు ఆస్ట్రేలియన్ టెక్నాలజీతో వేస్తున్న రోడ్ల కంటే  చాలా పక్కాగా వున్నాయి.  మంత్రిగారు ప్రిస్టేజ్‌కి పోకుండా  వుండాలి.  ఉన్న రోడ్డు త్రవ్వి కొత్త రోడ్డు వేసిన సంవత్సరం లోపలే రోడ్డంతా ప్యాచెస్ అయింది.  ఐ రెక్వెస్ట్ ది మినిస్టర్  టు కం ఎలాంగ్ విత్ అజ్  టు కరీంనగర్ రోడ్, నాగార్జునసాగర్ రోడ్ అండ్  హైవే అండ్ అద్దంకి హైవే.  ఈ రోడ్లలో ఏ రోడ్డు బాగుందో ఆలోచన చేయమనండి. ఇంజనీర్స్ చెప్పిన మాటలు విని కిలోమీటర్‌కు కోటి రూపాయలు ఖర్చు చేసి పనులు చేస్తున్నారు.  ఇప్పుడు అటువంటి కాంట్రాక్టర్స్‌ను బేర్ చేయము అని అంటున్నారు.  ఆ రోడ్లు ఉపయోగకరంగా లేవు.  ప్రపంచబ్యాంక్ నుండి తెచ్చిన రు. 220 కోట్లతో 200 కిలోమీటర్ల రోడ్డు వేసే విధానం చాలా లోపభూయిష్టంగా వుంది.  అది పనికి రాదు.  అందువల్ల ఆ రోడ్లను వెంటనే ఆపు చేసి పాత టెక్నాలజీతో నిర్మాణం చేయవలసిందిగా  కోరుతున్నాను.  అప్పుడే రోడ్లు బాగుంటాయి.

డా. డి. శివరాం  (కందుకూరు)  : అధ్యక్షా, ఒక స్పెసిఫిక్ క్లారిఫికేషన్ తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.  హైలెవెల్‌లో బిడ్డింగ్ పెట్టినప్పుడు వరల్డ్ బ్యాంక్ కాంట్రాక్ట్స్ యిచ్చినప్పుడు కానీ, నాబార్డ్ కాంట్రాక్ట్స్ యిచ్చినప్పుడు కానీ , స్పెసిఫిక్ క్వాలిఫికేషన్స్ వున్న కాంట్రాక్టర్లకే యిస్తారు.  కానీ జరుగుతున్నది ఏమంటే ఆ కాంట్రాక్టర్స్ కాంట్రాక్ట్ తీసుకున్న తరువాత సబ్ కాంట్రాక్ట్‌కు యిస్తున్నారు.  సబ్ కాంట్రాక్టర్‌కు స్పెసిఫిక్ క్వాలిఫికేషన్స్ వుండడం లేదు.  డిపార్ట్‌మెంట్ వారు ఫలానా క్వాలిఫికేషన్స్ వుంటేనే చేయగలరని నార్మ్స్ ఫిక్స్ చేస్తున్నారు.  సబ్ కాంట్రాక్టర్స్‌కు మెషినరీ వుండదు, కావలసిన క్వాలిఫికేషన్స్ వుండవు.  ఎక్స్‌పీరియన్స్ కూడా వుండదు.  అంత హై లెవెల్‌లో చేసేప్పుడు సబ్ కాంట్రాక్టర్స్‌కు యివ్వడం వల్ల, అదంతా చూస్తూ మనం ఊరుకోవడం వల్ల మనకు కావలసిన హై స్టాండర్డ్‌లో రోడ్స్ రావడం లేదు.  సబ్ కాంట్రాక్టర్స్‌ను కట్ చేసి, బిడ్స్ తీసుకున్న క్వాలిఫైడ్ కాంట్రాక్టర్స్‌తో పని చేయించే విధంగా ఈ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకుంటుందా?  అద్దంకి టు నార్కెట్ పల్లి రోడ్డు గురించి చెబుతున్నారు.  గత నాలుగైదు సంవత్సరాలుగా చూస్తున్నాము అధ్యక్షా.  ఎప్పటికి, ఎప్పుడు, ఎలా పూర్తవుతుంది?  ఆ విషయం కూడా మంత్రిగారు చెబితే బాగుంటుంది.

శ్రీ యం . ధర్మారావు  (హన్మకొండ): అధ్యక్షా, ఈయొక్క నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించి, రెండు, మూడు ప్రశ్నలకు స్పెసిఫిక్‌గా సమాధానం కావాలని మంత్రిగారిని కోరుతున్నాను.  నేషనల్  హైవే నంబర్ 202 , హైదరాబాద్ టు వెంకటాపురం, హైదరాబాద్  టు  ములుగు, వెంకటాపురం పోయే రోడ్డులో వరంగల్ పట్టణం చేరుకున్న తరువాత కాజీపేట నుండి  హనుమకొండ సిటీ నుండి పోయే హైవే డైవర్సిఫికేషన్ కొరకు ప్రపోజల్ పంపడం జరిగింది. ఇది కాకతీయ యూనివర్సిటీ నుండి రీజనల్ ఇంజనీరింగ్ కాలేజ్ వరకు  వుండే డైవర్సిఫికేషన్ 6.2 కిలోమీటర్స్ టేకప్ చేయాలని ప్రపోజల్ పెట్టడం జరిగింది.  అందువల్ల హెవీ లోడ్స్  బైఫర్‌కేషన్ చేయడం వల్ల  అది సాధ్యమవుతుందని మంత్రిగారికి స్వయంగా  వరంగల్ విజిట్ చేసినప్పుడు చెప్పాము.  దాన్ని తక్షణమే నేషనల్ హైవే ప్రాజెక్ట్ క్రింద కన్‌వర్ట్ చేస్తూ ప్రకటిస్తే  బాగుంటుంది.  వరంగల్ సిటీలో వున్న హనుమకొండ 026 కిలోమీటర్స్ రోడ్డు ఏదయితే వుందో దాన్ని హసన్‌పర్తి ఎపిఆర్‌పి ప్రాజెక్ట్ క్రింద ఇంతవరకు టేకప్ చేయలేదు.  మునిసిపల్ ఏరియాలో వున్న పైప్ లైన్‌ను షిఫ్ట్ చేసే పరిస్థితి లేదు.  రు. 50 లక్షలు  లేనందున ఈ రోడ్డు మొత్తం చెడిపోతున్నది.  అనేక ప్రమాదాలకు కారణమవుతున్నది కాబట్టి  తక్షణమే రు. 50 లక్షలు ఇఆర్‌పి ప్రాజెక్టు క్రింద కేటాయింపు చేసి  మునిసిపల్ పైప్ లైన్ షిఫ్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.  062 కిలోమీటర్స్ రోడ్డు డెవర్ట్ చేస్తే బాగుంటుందని, మంత్రిగారు సమాధానం యివ్వాలని కోరుతున్నాను.

మ.12.50

శ్రీ జి.ఎస్.రావు (కొవ్వూరు): అధ్యక్షా, గోదావరి రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి ఇటు పశ్చిమ గోదావరి జిల్లాలోని నా నియోజకవర్గం అయిన కొవ్వూరు, అటు తూర్పు గోదావరి జిల్లాలోని రాజమండ్రిని లింక్ చేస్తుంది. ఈ బ్రిడ్జి మీద ఉన్న టోల్‌గేట్ వద్ద గత ఆరు సంవత్సరాలుగా టోల్ వసూలు చేస్తూ ఉన్నారు. అయితే కొవ్వూరు నుండి పంగిడి వరకు 2 కోట్ల రూ.ల వ్యయంతో మరో బ్రిడ్జి కట్టారు. దీనిని బి.ఓ.టి.ఆపరేటర్ నిర్వహిస్తున్నాడు. ఇది గోదావరి రోడ్ కమ్ రైల్ బ్రిడ్జికి 13 కి.మీ .దూరంలోనే ఉంది. ఈ బ్రిడ్జి మీద కూడ మరో టోల్‌గేట్ పెట్టి టోల్ వసూలు చేస్తున్నారు. ఈ విధంగా కేవలం 13 కి.మీ.దూరంలోనే రెండుసార్లు టోల్ వసూలు చేయడం వల్ల ఒక్కొక్క లారీ ఓనర్ రెండు చోట్ల కలిపి 100 రూ.ల టోల్ కట్టవలసి వస్తున్నది. దాని వల్ల లారీ ఓనర్స్, అదే విధంగా చిన్న, చిన్న వాహనాలు మీద వెళ్లే సామాన్య ప్రజలు కూడ రెండేసిసార్లు టోల్ చెల్లించవలసి వస్తున్నది. ఇది చాల అసౌకర్యంగా ఉంది. కాబట్టి వెంటనే ఒక టోల్‌గేట్ ఎత్తివేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా గోదావరి రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి మీద గత ఆరు సంవత్సరాల నుండి టోల్ వసూలు చేస్తున్నారు. ఆ డబ్బు అంతా ఎప్పుడో రికవరీ అయిపోయింది. కాబట్టి వెంటనే ఆ టోల్ గేటును క్లోజ్ చేయమని మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు : అధ్యక్షా, ఇది 304 specifically related to the quality of construction of State High Way projects. I wold inform the Hon'ble Members that I can answer everything. But the question is I will confine myself only to the State High Ways project స్టేట్ హైవేస్ గురించి చెప్పారు...

శ్రీ వి. వేణుగోపాల్‌రెడ్డి (కావలి): అధ్యక్షా, మంత్రిగారు రోడ్స్ విషయంలో చాల విషయాలు చెప్పారు. అయితే నేను స్పెసిఫిక్‌గా ఒకటే విషయం అడగదలచుకున్నాను. ఈ మధ్య రోడ్స్ వేసే విషయంలో మోడ్రన్ టెక్నాలజీ వచ్చిందని అంటున్నారు. ఆ టెక్నాలజీ ఉపయోగించి రోడ్స్ వేసే పనిని ఎగ్జిక్యూటివ్ చేసే ఇంజనీర్లకు ఈ విషయం బాగా తెలుసునా? తెలియకపోతే వారు రోడ్స్ ఏ విధంగా ఎగ్జిక్యూటివ్ చేసే అవకాశం ఉంది? ఈ టెక్నాలజీ ఉపయోగించి వేసే రోడ్స్ ఎన్ని సంవత్సరాల వరకు వాటి డ్యూరబిలిటీ ఉంటుంది? లేదా హైదరాబాద్‌లో వేసినట్లుగా సంవత్సరానికే వేసిన రోడ్ల మీదనే రోడ్లు వేస్తారా? లేదా కనీసం అయిదారు సంవత్సరాలైనా డ్యూరబిలిటీ ఉంటుందా?

శ్రీ డి.నాగేందర్ : సర్, నేషనల్ హైవేస్ విషయంలో మంత్రిగారు స్టేట్‌మెంట్ చూసిన తరువాత కొంచెం ఆశ్చర్యం అనిపిస్తున్నది. మంత్రిగారు చాల ఉన్నతమైన పదవి నిర్వహించి వచ్చారు. వారిని ప్రత్యేకంగా రెండు, మూడు విషయాలు అడగదలచుకున్నాను. నేను ఇంతకు ముందు కూడ మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాను. Corruption is taking place everywhere in the department. For your kind information, I am telling you. I think you are aware of this. మీ డిపార్టుమెంట్‌లో ఇ.ఇ. మొదలుపెడితే పై అధికారి వరకు ప్రతి టేబుల్ దగ్గర డబ్బులు పెడితే కాని పనులు కావు.

(శ్రీ ఇ.దయాకర్‌రావు నుండి అంతరాయం)

దయాకర్‌రావూ, it is none of your business. గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకొంటారు ఎందుకు? నా ఉద్దేశ్యం ఒకటే. హైదరాబాద్ సిటీలో ఇంటర్నల్ రోడ్స్ కాకుండా ఎక్స్‌టర్నల్ రోడ్స్‌ను కూడ ఆర్ అండ్ బి వాళ్లు మేయిన్‌టేయిన్ చేస్తున్నారు. దీంట్లో కూడ సబ్ స్టాండర్డ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఇంకొక విషయం తమరి ద్వారా గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను. కడప–రాజంపేట రోడ్డు, రేణిగుంట–తిరుపతి రోడ్డు మీద మీరు ప్రయాణించారో లేదో నాకు తెలియదు. It is also one of the National High Ways. ఆ రోడ్డు పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉంది. హైదరాబాద్ సిటీలో ఏమో ఎక్స్‌టర్నల్ రోడ్సు మీద వేసిన దాని మీదే వేస్తున్నారు. డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు. ఆ విధంగా వేసిన రోడ్ల మీదనే ఎన్నిసార్లు రోడ్లు

వేశారు? దాని మీద మీరేమి చర్య తీసుకున్నారు. అందుకు గల కారణాల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నం చేశారా? ఆ కారణాలు తెలుసుకొని, వాటిని సభ ముందు పెడతారా?

దయాకర్‌రావూ, it is none of your business. గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకొంటారు ఎందుకు? నా ఉద్దేశ్యం ఒకటే. హైదరాబాద్ సిటీలో ఇంటర్నల్ రోడ్స్ కాకుండా ఎక్స్‌టర్నల్ రోడ్స్‌ను కూడ ఆర్ అండ్ బి వాళ్లు మేయిన్‌టేయిన్ చేస్తున్నారు. దీంట్లో కూడ సబ్ స్టాండర్డ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఇంకొక విషయం తమరి ద్వారా గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను. కడప-రాజంపేట రోడ్డు, రేణిగుంట-తిరుపతి రోడ్డు మీద మీరు ప్రయణించారో లేదో నాకు తెలియదు. It is also one of the National High Ways. ఆ రోడ్డు పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉంది. హైదరాబాద్ సిటీలో ఏమో ఎక్స్‌టర్నల్ రోడ్సు మీద వేసిన దాని మీదే వేస్తున్నారు. డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు. ఆ విధంగా వేసిన రోడ్ల మీదనే ఎన్నిసార్లు రోడ్లు వేశారు? దాని మీద మీరేమి చర్య తీసుకున్నారు. అందుకు గల కారణాల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నం చేశారా? ఆ కారణాలు తెలుసుకొని, వాటిని సభ ముందు పెడతారా?

శ్రీ కె.మోహన్‌రావు (ప్రత్తిపాడు): అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లా అల్లామ్‌బత్తిన రోడ్డును వేయడానికి గాను 1998 లో నాబార్డు నుండి 78 లక్షల రూ.లు శాంక్షన్ అయింది. వర్క్ ప్రారంభమయింది. అయితే ఇప్పటి వరకు పూర్తి కాలేదు. నాబార్డ్‌కు చెందిన సి.ఇ. వచ్చి వర్క్ చూసి వెళ్లారు. అయినా ఇంతవరకు ఆ రోడ్ వర్క్ పూర్తి కాలేదు. కేవలం ఇంకొక రెండు కిలో మీటర్లు వేస్తే సరిపోతుంది. ఆ రెండు కి.మీ.లు వేయకపోవడం వల్ల వేసిన రెండు కిలో మీటర్ల రోడ్డు కూడ ఈ లోపల పాడైపోతున్నది. ఈ రోడ్ వర్క్ ఎందుకు ఇంతవరకు పూర్తి చేయలేదు, దీనికి బాధ్యుడు అయిన కంట్రాక్టరు మీద ఏమి చర్యలు తీసుకున్నారు? గౌరవ మంత్రిగారు సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా నా నియోజకవర్గానికి సంబంధించి, గొట్టా బ్యారేజి నుండి జులిమిలేరు వయా నివగాం, దీనినే జి.ఎన్.రోడ్ అని కూడ అంటారు, రోడ్డు పూర్తిగా పాడైపోయింది. ఇంతవరకు రిపేర్స్ చేయలేదు. నాబార్డు నిధులతో రోడ్స్ కనుక వేస్తే, అవి సంవత్సరం లోపలే పోతే, వెంటనే రిపేర్స్ చేయాలని నిబంధనలున్నాయి. ఆ రోడ్డుకు ఇంతవరకు ఎందుకు రిపేర్స్ చేయించలేదు?

మ.1.00

అదే విధంగా1998 నుంచి 2001 వరకూ హలికాంబత్తిన రోడ్డు కు నాబార్డు నిధులు రూ.78 లక్షలిచ్చారు. ఆ రోడ్డు పనులు పూర్తి కాలేదు. తమ ద్వారా గౌరవ మంత్రి గారికి ఈ విషయం తెలియజేస్తున్నాను. దయచేసి తప్పనిసరిగా యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను. ఆ రోడ్డు పని పూర్తి కాలేదు.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి :- అధ్యక్షా, మా దగ్గర నర్సాపూర్ నియోజకవర్గంలో వైలాల్ వయా ఆందోల్ ఆర్. అండ్ బి .రోడ్డు క్వాలిటీ బాగాలేదని విజిలెన్సు చెప్పినప్పటికీ వారిపైన ఎటువంటి యాక్షనూ తీసుకోలేదు. నర్సాపూర్ నుంచి సంగారెడ్డి వరకూ హజార్డ్ మిటిగేషన్ కింద రోడ్డు వైడెనింగు కోసం టెండర్సు పిలిచి దాదాపు 2 సంవత్సరాలు అయినప్పటికీ ఆ కార్యక్రమం పూర్తి కాలేదు. అది సింగిల్ రోడ్డు కావడం వల్ల ఎదురుగా వచ్చే వెహికిల్సు పాస్ కావడానికి అవకాశం లేదు. అక్కడ ట్రాఫిక్ జామ్ అయి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ రోడ్డును వెంటనే కంప్లీట్ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా నర్సాపూర్ టు మెదక్ రోడ్డు వైడెనింగ్ కోసం మెటలింగ్ చేసి నాలుగున్నర సంవత్సరాలైనందు వల్ల క్వాలిటీ కరెక్టుగా లేకపోవడం వల్ల డిస్టర్బ్ అయి పాసింజర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. టెండర్సు పిలిచినప్పటికీ పని పూర్తి చేయడం లేదు. వెంటనే పూర్తి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

డా.ఎం.ఎస్. పార్థసారథి ః– అధ్యక్షా, ఈ మధ్యనే స్టార్టు అయిన ఎన్‌హెచ్ 205 అనంతపూరు–పలమనేరు రోడ్డు, రోడ్డు రోలర్సు 'వెయిట్' లేని కారణంగా క్వాలిటీ లేదని ఇన్‌ఫర్మేషను వచ్చింది. అయితే దీని మీద ఎలాంటి ఎంక్వయిరీ గాని, చర్యలు గానీ చేపట్టలేదు. రోడ్డు బాగానే ఉంది గానీ బరువు తక్కువ ఉన్న రోడ్డు రోలర్సును ఉపయోగించిన కారణంగా సమస్య వస్తోంది. కాబట్టి వెంటనే ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

అలాగే స్పీడ్ బ్రేకర్సు విషయంలో రఘువీరారెడ్డి గారు చెప్పారు గానీ, ప్రతి రోడ్డుకి గ్రామాలలో స్పీడ్ బ్రేకర్సు వేయని పక్షంలో గ్రామస్తులే 'డిగ్' చేసే పరిస్థితి ఉంది. వాస్తవం గ్రహించాలి. ఎక్కువ హైట్ లేకుండా కాస్త వెడల్పుగా వేస్తే కొంచెం స్పీడ్ తగ్గించే అవకాశం ఉంది. అటువంటి స్పీడ్ బ్రేకర్సును ప్లాన్ చేయాలని కోరుతున్నాను. అలాగే ఇప్పుడు వచ్చిన నేషనల్ హైవేలో డీప్ కర్వ్సులో స్పీడ్ బ్రేకర్సు లేకపోవడం వల్ల నాలుగైదు యాక్సిడెంట్సు జరిగేయి. కాబట్టి డీప్ కర్వ్సులో స్పీడ్ బ్రేకర్సును వేయించవలసిందిగా కోరుతున్నాను. ఎన్‌హెచ్ 205లో 2 చిన్న బ్రిడ్జీలు ఉన్నాయి. అక్కడ యాక్సిడెంట్సు జరిగే ప్రమాదం ఉంది. కాబట్టి ఆ బ్రిడ్జీలను టేకప్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– మేడమ్ ..

మేడమ్ స్పీకర్ ః–ప్లీజ్. సెకండ్ 304 టేకప్ చేయాలి.

శ్రీ కె. విజయరామారావు ః– అధ్యక్షా, ఈరోజు 304 పైన కొన్ని వివరణలు అడిగారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– అధ్యక్షా,

మేడమ్ స్పీకర్ ః– డిమాండ్సులో మాట్లాడండి.

శ్రీ కె. విజయరామారావు ః– డిమాండ్సులో అడగమనండి జవాబు చెబుతాను. అధ్యక్షా, కొత్త టెక్నాలజీలో క్రింది అధికారులకు శిక్షణ ఇస్తున్నారా లేదా అని గౌరవ సభ్యులు అడిగేరు. ఎవరినైతే ఈ ప్రాజెక్టు మీద పెట్టడం జరిగిందో వారికి మొదటే శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వారికి టెక్నాలజీలో మన రాష్ట్రంలో శిక్షణ తరగతులు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. రెండవది, గౌరవ సభ్యులు గోవర్ధనరెడ్డి గారడిగేరు.

( అంతరాయం)

టెక్నాలజీ గురించి మరొకసారి ఆలోచించమని అన్నారు. వారు చెప్పినది, ట్రెడిషనల్ టెక్నాలజీ బాగుందని, ఇప్పటికైనా పునరాలోచించి, మార్చుకుంటే బాగుంటుందని. నేను వారితో కలిసి ఆ రోడ్డు అంతా తిరిగి రావడానికి నాకు అభ్యంతరం లేదు. వారే ఆఫర్ చేశారు. వారిని నేను కన్విన్సు చేయగలననే నమ్మకం నాకుంది. ప్రభుత్వానికి క్లోజ్డ్ మైండ్ ఉండదు. ఓపెన్ మైండ్‌తో ఉంటాము. ఏదైనా టెక్నాలజీలో లోపం ఉంటే తప్పకుండా మార్చుకుంటాము. We take your suggestions. తర్వాత, సబ్ కాంట్రాక్టర్ల గురించి చెప్పారు. ఈ వరల్డుబ్యాంకు ప్రాజెక్ట్సులో సబ్ కాంట్రాక్టర్సును పర్మిషను తీసుకుంటే తప్ప పెట్టడానికి వీలు లేదు. ఒకవేళ పెట్టినప్పటికీ వారికి కొన్ని అర్హతలు ఉండవలసి వస్తుంది. ఆ విధంగా 5 మంది సబ్ కాంట్రాక్టర్సు ఉన్నా, రూల్సు

ప్రకారం పర్మిషను తీసుకుని ఉన్నారు. ఇవి గాక లేబర్ కాంట్రాక్టుకు, చిన్న చిన్న పనులకు అనగా మెటీరియల్ షిఫ్టింగ్‌కు పర్మిషను లేకుండా సబ్ కాంట్రాక్టర్సును పెట్టుకోవచ్చునని ఉంది. అందులో మెషినరీ, క్వాలిటీ కంట్రోల్ వంటివి మెయిన్ కాంట్రాక్టరు బాధ్యత. ఎటువంటి అవకతవకలు జరిగినా వారిని క్షమించేది లేదు. ఎప్పటికప్పుడు రివోక్ చేయడం జరుగుతుంది. ఇక కరప్షను గురించి ...

శ్రీ డి. నాగేందర్ ః– అధ్యక్షా, అవినీతి గురించి చెబుతున్నారు. ఒక క్లారిఫికేషన్.

SRI K.VIJAYA RAMA RAO: Please listen to me. You cannot go on interrupting me. మీరు వినండి పూర్తిగా. కొన్ని పరిస్థితులలో సబ్ కాంట్రాక్టర్సును ఎలవ్ చేయవచ్చునని కండిషన్సులో ఉంది. ఆ విధంగా కాకుండా దానిని అధిగమించి చేసినట్లయితే, వారి మీద చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. రెండవది, పర్మిషను తీసుకున్న సబ్ కాంట్రాక్టర్సు మీద చర్య తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. పర్మిషను లేకుండా చేయడానికి కొన్ని పనులు నిర్దేశించబడతాయి for example collection of material and giving labour contract.. వీటికి పర్మిషను అక్కర లేదు. ఇవి కాకుండా ఇంకా సమాచారం నిబంధనలకు విరుద్ధంగా వుంటే తప్పకుండా సీరియస్ యాక్షను తీసుకుంటున్నాము. తీసుకుంటాము కూడా.

SRI D.NAGENDER: Madam, a small clarification.

(Interruptions from Sri J.C.Diwakar Reddy, Sri K.R.Suresh Reddy and Sri N.Raghuveera Reddy)

మేడమ్ స్పీకర్ ః– మీరడిగేరు. వారు రిప్లయి చెప్పడం జరిగింది. కావాలంటే డిమాండ్స్ వచ్చినపుడు అడగండి. డిమాండ్సున్నాయి. వాటిలో మాట్లాడండి రిప్లయి ఇస్తారు. కావలసిన టైముంటుంది. ప్లీజ్, కూర్చోండి.

SRI D.NAGENDER: Madam, I want to bring to the notice of the Hon'ble Minister one important point.

మేడమ్ స్పీకర్ ః– అందరు సభ్యులకు అవకాశం వచ్చింది. కూర్చోండి. Let us go to second 304.

శ్రీ డి. నాగేందర్ ః– ఒక ఇన్‌ఫర్మేషను ఇస్తాను. యాక్షను తీసుకోమనండి.

మేడమ్ స్పీకర్ ః– పంపించండి.

శ్రీ డి. నాగేందర్ ః– రికార్డుల్లోకి పోవాలి. Only one clarification. I will not ask more than one point, Madam. Through you I would like to know from the Hon'ble Minister.

మ . 1 . 10

మేడమ్ స్పీకర్ ః మీరు అడిగిన దానికి అవకాశం ఇచ్చాను కదా ?

SRI D.NAGENDER: I will not ask more than one point, Madam. Through you I would like to ask the Hon'ble Minister.. ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎవరయితే వున్నారో ఆయన రామరాజుగారు 6 సంవత్సరాల నుండీ అక్కడే వుంటున్నారు . అదే కామన్‌మ్యాన్ అయితే రెండు సంవత్సరాల కంటే ఉండరు . Is it the way? He is misusing the Department. It is not his own property. For the last six years he has been continuing there.

శ్రీ కె . విజయ రామారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు కొంతమంది పేర్లుచెప్పి వారిమీద కరప్షన చార్జెస్ ఉన్నాయని అంటున్నారు . ఇది డిమాండ్ల మీద డిస్కషన్ కాదు . అయినా కూడా మీరు మెన్షన్ చేశారు కాబట్టి, రఘువీరా రెడ్డిగారు చెప్పారు . మీ సమాచారాన్ని తీసుకుని ......

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : మీ దగ్గర ఇంటెలిజెన్స్ రిపోర్టులు ఉన్నాయి . మంత్రిగారు వాటిని తొక్కిపెడుతున్నారు . మీరు సిబి ఐ డైరెక్టరుగా ఉండి, మీ పొజిషన్ చాలా పిటీగా వుంది .

శ్రీ కె . విజయ రామారావు : నన్ను మాట్లాడనిస్తే జవాబు చెబుతాను అధ్యక్షా, I am confident that I can give you a satisfactory reply. I request you to please listen to me. నా దృష్టికి ఇప్పుడే ~~ఈ~~ సభాముఖంగా తెచ్చారు .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : నాలుగురోజుల క్రిందటే సభలో ప్రస్తావించడం జరిగింది .

శ్రీ కె . విజయ రామారావు : మా దృష్టికి వస్తే నా దగ్గర వుంటుంది . మీరు ఇచ్చిన సమాచారం సభలో చెప్పారు కాబట్టి వెంటనే పరిశీలించి ....

SRI D.NAGENDER: How is he continuing since last six years?

SRI K.VIJAYA RAMA RAO: You cannot punish him without enquiry. I am saying that we will enquire into the matter. What do you mean by saying that he should not continue? ప్రభుత్వం ఉంది . ప్రొసీజర్స్ ఉన్నాయి . I know how to deal with an act of corruption. I don't need any lessons from you. అధ్యక్షా, ఒక అధికారి పైన కొన్ని ఎలిగేషన్స్ చేస్తున్నారు . నేను అది ఎంక్వయిరీ చేసి దానిమీద ఏమి చర్య తీసుకోవాలో తీసుకుంటానని చెబుతున్నాను . We will enquire into it and take action, Madam.
నాకు ఇప్పుడే తెలిసింది .

( ఇంటరప్షన్స్ )

MADAM SPEAKER: Now let us go to second 304. "Losses suffered by AP GENCO and AP TRANSCO due to purchase of power at higher cost from Naphtha based IPPs in the State"... I will not allow anybody.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : 25 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము ఒక అధికారి తింటే వూరుకుంటారా ? సిబిఐ డైరెక్టరుగా వున్న మీరు యాక్షన్ తీసుకోకపోతే ఎట్లా ?

MADAM SPEAKER: Now let us go to 304. Please take your seats. సప్లిమెంటరీ అడిగారు, మీకు అవకాశం ఇచ్చాను . మంత్రిగారు రిప్లయి ఇచ్చారు . ఇంకా మీరు మాట్లాడాలంటే డిమాండ్ల మీద మాట్లాడండి . వినండి .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : ఇర్రెగ్యులారిటీస్‌కు సంబంధించి మీరు అవకాశం ఇవ్వడం జరిగింది . మంత్రిగారిని ఈ విషయం చెప్పమనండి ఏమి యాక్షన్ తీసుకోబోతున్నారు ? ఇప్పటికి 2 ఇంటెలిజెన్స్ రిపోర్టులు వస్తే ఎందుకు తొక్కిపెట్టారు ?

మేడమ్ స్పీకర్ : సప్లిమెంటరీ అడగడానికి అవకాశం ఇచ్చాను . మంత్రిగారు రిప్లయి ఇచ్చారు . ఇంకా మీకు సమాచారం కావాలంటే డిమాండ్ల మీద మాట్లాడండి . .. నో ఏమిటి ? మీకు నచ్చితే యస్ లేకపోతే నో అనా ఏమిటి ? అసెంబ్లీ కూడా మీ ఇష్టం వచ్చినట్లు నడపాలా ? మీరు అనుకున్నది జరగాలి . మీపార్టీకి సంబంధించి అవకాశం ఇచ్చాను . ప్రతి ఇండివిడ్యుయల్‌కు ఇవ్వడం కాదు . మీపార్టీలో మిగిలిన సభ్యులకు ఇవ్వడం జరిగింది . ప్రతి ఇష్యూ మీద 295 మందికి ఇవ్వడం జరుగుతుందా ?

శ్రీ కె . విజయ రామారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు ఒక ఆఫీసర్‌పైన ఎలిగేషన్స్ చేశారు . ఇంటెలిజెన్స్ రిపోర్టు అని చెప్పారు . మీ దగ్గర వుందో లేదో తెలియదా అని గౌరవసభ్యులు ఇంద్రసేనా రెడ్డిగారు మెన్షన్ చేశారు .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మొన్న నా బడ్జెట్ స్పీచ్‌లో చెప్పాను .

శ్రీ కె . విజయ రామారావు : మీరు చెప్పారు . ఒక వ్యక్తిపైన, ఒక ఆఫీసర్ పైన ఎలిగేషన్స్ ఈ సభదృష్టికి తేవడం జరిగింది . ఈరోజు 304 లో మనం ఫ్లైవే ప్రాజెక్టుకు సంబంధించిన విషయం సభలో డిస్కస్ చేయడం జరిగింది . ఇది స్టేట్ ఫ్లైవే ప్రాజెక్టుకు సంబంధించిన విషయం . అన్నింటికీ సంబంధించింది కాదు మన ముందు డిమాండ్లు వున్నాయి . నేను ఈ ఇష్యూను దాటవేయడానికి ప్రయత్నం చేయడంలేదు . ఎవరిపైన ఎలిగేషన్స్ చేశారో ఆ విషయం కనుక్కొని దానిపై ఎంక్వయిరీ చేయించి సరైన చర్య తీసుకుంటామంటే కూడా సభ్యులు నా మాట పైన గౌరవం ఉంటే తరువాత చర్చకు పోవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అసెంబ్లీలో చర్చకు వచ్చింది యాక్షన్ ఇనీషియేట్ చేస్తారని అనుకుంటే ఎందుకండీ ఇట్లా ?

MADAM SPEAKER: Now let us go to 304. I will not allow anybody.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : ఒక సిబి ఐ డైరెక్టరుగా వుండి నిస్సహాయత వ్యక్తం చేస్తుంటే చాలా బాధగా వుంది . ఇంత బాధ్యతా రహితంగా మంత్రులు వుంటే ఎట్లాగండీ ?

మేడమ్ స్పీకర్ : సఫిషియంట్ టైం ఇచ్చాను .

శ్రీ డి . నాగేందర్ : ఆ ఇ -ఎన్ - సి అశోక్ గజపతి రాజుగారి బంధువు . అందుకే ప్రొటెక్ట్ చేస్తున్నారు .

శ్రీ పై రామకృష్ణుడు ః మొదటి 304 కు చాలా సమయం తీసుకున్నారు . ఇంకొ క 304 తీసుకోవలసి ఉంది . దానిమీద మాట్లాడాల్సిన అవసరం ఉంది . కాబట్టి దీనిని ఆపుచేసి తరువాత 304 తీసుకోవాలని కోరుతున్నాను . అలా కాకుండా ఇదే పట్టుకుని ... రేపు ఆర్ అండ్ బి డిమాండ్లు వుంటాయి ఏమన్నా వుంటే పెట్టుకోండి తప్ప 304 పట్టుకుని టైం వృధా చేయడం మంచిది కాదు .

మ.1.20

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. I will not allow anybody. మీకు క్లారిఫికేషన్స్‌కు సఫిషియంట్ టైమ్ ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః మంత్రిగారికి విషయాలు తెలియకపోయినట్లయితే నేను చెబుతాను. వరదరాజుల రెడ్డిగారు, ఎస్.వి.సుబ్బారెడ్డిగారు మంత్రిగా వున్నపుడు కూడా ఇదే విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

శ్రీ కె.విజయ రామారావు ః నేను గౌరవ సభ్యులకు చెప్పాను, ఒక ఆఫీసర్‌పై ఎలిగేషన్స్ వచ్చినపుడు అది ఎంక్వైరీ చేయాలని చెప్పాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః అసలు ఈ విషయం మీ దృష్టికి ఎప్పుడు వచ్చింది?

SRI K.VIJAYA RAMA RAO: Madam, I want to assure the Hon'ble Members that this Government will not protect any corrupt officer. We will not protect. తరువాత మీరు చెప్పిన విషయం ఏదైతే వుందో, we should enquire into that matter. We will follow the due procedure. I understand your anger and anxiety as Hon'ble Members. When some information has come to you that somebody is corrup you are justified in being angry. But we all are responsible people's representatives. We know the procedure as to how an officer should be dealt with. Please allow me to go through that procedure. I request you and I appeal to you not to press this. In the House we do not decide who should be suspended. Please allow me to go through the procedure and come back to you.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః మా పార్టీ తరపున ఒక స్పెసిఫిక్ డిమాండ్.

MADAM SPEAKER: I will not allow anybody. I will go to second matter under rule 304.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః మీరు సెకండ్ 304కు వెళ్లే ముందు నేను ఒక్కటే స్పెసిఫిక్‌గా అడుగుతాను.

మేడమ్ స్పీకర్ ః నేను సఫిషియంట్ టైమ్ ఇవ్వడం జరిగింది, ఐ విల్ నాట్ అలౌ యు..............

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : స్పీకర్ గారూ, ఈ మొదటి 304 లో ఒక స్పెసిఫిక్ డిమాండ్ మాత్రమే చేస్తున్నాము. ఇంజనీర్-ఇన్-చీఫ్ (రోడ్స్) పైన, ఇంతకు ముందు ఎస్.వి.సుబ్బారెడ్డిగారు ఆర్ అండ్ బి మినిస్టర్‌గా వున్నప్పటి నుంచీ కూడా చాలా రకాల ఎలిగేషన్స్ వున్నాయి, ఇప్పటికీ వస్తున్నాయి. There are lot of intelligence reports. కోట్లాది రూపాయలు మిస్-అప్రాప్రియేట్ అయ్యాయి, అవినీతి ఛార్జెస్ వున్నాయని అంటున్నారు. కాబట్టి, ఇన్ని రకాల ఇర్రెగ్యులారిటీస్ వున్నాయి కాబట్టి హౌజ్ కమిటీని వేయమనండి. Let the Government come forward to agree for the appointment of House Committee. Please look at the mood of the House. All the opposition parties including B.J.P., C.P.M. and M.I.M. and also some of the Telugu Desam members are for the appointment of House Committee. Ultimately truth has to come out.

MADAM SPEAKER: Minister for Roads and Buildings, do you want to say anything?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఎలిగేషన్స్ వచ్చింది ఈ రోజు కాదు. 2 సంవత్సరాల క్రితమే వచ్చాయి. రెండు సంవత్సరాల క్రితం ఇదే హౌజ్‌లో మా శాసన సభ్యులు వరదరాజుల రెడ్డిగారు, ఎస్.వి.సుబ్బారెడ్డిగారు ఆర్ అండ్ బి మినిస్టర్‌గా వున్నపుడు ఎలిగేషన్స్ గురించి మాట్లాడడం జరిగింది. 2 సంవత్సరాలైనా కూడా ఈ ప్రభుత్వం ఎంక్వైరీ చేయించడానికి సిద్ధంగా వున్నట్లు కనిపించడం లేదు. బి.జె.పి. నాయకులు ఇంద్రసేనా రెడ్డిగారు స్పెసిఫిక్‌గా మాట్లాడడం జరిగింది. ఒక్క రామరాజు గారి గురించనే కాకుండా కొన్ని వేల కోట్ల రూపాయలు --కనీసం రు.3,000.00 కోట్లు అప్పులు తీసుకోస్తే .....

SRI D.NAGENDER: Is he related to any Minister, Madam?

SRI K.VIJAYA RAMA RAO: I request the Hon'ble Leader of the Opposition to understand that nobody is here trying to defend the corrupt officer wherever he may be and whoever he may be. There are certain procedures to be adopted. There are certain allegations which have been made in this House or earlier brought to our notice. They will be enquired into. Then where is the need for the House Committee? If you find that we have enquired into the matter and if you are not satisfied with it, then you can discuss it. There are lot of members who can discuss it. The issue of appointment of House Committee will come at a time when you are not satisfied with the enquiry. Let the enquiry be made first. If you are not satisfied with it, we will discuss and take a decision at that time. I appeal to the Hon'ble Leader of the Opposition to understand this situation. We have to give opportunity to the officer who is not a member of this House. I request you to understand the position of rules and procedure. If you are not satisfied, you can always raise it in the House.

Thank you, Madam.

MADAM SPEAKER: Let us now go to second 304.

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి (పత్తికొండ) : మేడమ్ స్పీకర్, నేను ఆర్ అండ్ బి మినిస్టర్‌గా వున్నపుడు ఈ హౌజ్‌లో ఇంజనీర్ ఇన్ చీఫ్ మీద ఎటువంటి ఎలిగేషన్స్ రాలేదు. ఒకవేళ వచ్చి వుంటే అప్పుడే యాక్షన్ తీసుకుని వుండేవారం. తప్పు చేసిన ఆఫీసర్ మీద యాక్షన్ తీసుకోకుండా ప్రొటెక్ట్ చేసే విధానం తెలుగుదేశం పార్టీలో లేదు, వుండదు. There have never been allegations made against him.

SRI Y.RAMAKRISHNUDU: Once again I am requesting the Hon'ble Speaker to shift to the second 304 which is a very imnportant one. We are ready to discuss it. చూస్తుంటే, ఇదేదో స్ట్రాటజీలాగ కనపడుతోంది. సెకండ్ 304 డిస్కషన్‌కు రాకుండా వారు కావాలని డిలే చేసుకుంటూ వస్తున్నారు.

MADAM SPEAKER: Now let us go to second 304.

DR. Y.S.RAJASEKHARA REDDY: Madam Speaker, let me also bring the record straight. నాకు అనుమానం వస్తోంది అసలు ఈ హౌజ్‌ను నడిపిస్తోంది చెయిరా, లేకపోతే తెలుగుదేశం పార్టీ వారా? ఇది క్లారిఫై కావలసిందే. ఇంతకు ముందు 304 లో మంత్రిగారు సమాధానం చెబుతూ, కావాలని డిమాండ్స్‌కు సమాధానం చెప్పినట్లుగా చెబుతూ వచ్చారు, అసలైన దానికి సమాధానం చెప్పడం మానేసారు. ఏ విధంగా రాష్ట్రంలో రోడ్లు వున్నాయని చెప్పారు.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I am on a point of order. The Leader of the Opposition has casted reflections on the Chair. The Chair is the repository of this august House. It is not only a point of order, but contempt of the House. In your generosity allowing a person led to transgression of all decency resulting in a long debate. Madam, you have to protect the rules. You have to protect every member's rights. Every member's rights should be protected by the Chair. Even the Leader of the Opposition or the Leader of the House or the Legislative Affairs Minister or anyone, however high he may be, cannot cast reflections on the Chair of this august House. You are the repository of this House. This is the fundamantal parliamentary rule. I requesst you to please act and instruct and direct the Leader of the Opposition not to continue with any snide remarks whatsoever. All the snide remarks made by him may be expunged from the proceedings of the House and he may be directed to apologize to this august House for his indecent behaviour.

MADAM SPEAKER: This is not first time for you to say something about the Speaker or about the Chair. Every time I am asking you and I am requsting you, but you are not listening to me. It is not correct and is not fair. It is not good to attribute motives to the Chair.

DR.Y.S.RAJASEKHARA REDDY: I only hope that the Chair will definitely protect the interests of all of us.

మ. 1.30

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః గౌరవ సభ్యుల యొక్క హక్కులు పరిరక్షించవలసిన భాధ్యత నాపైన ఛెయిర్ పైన ఉంది. కాని అజెండా ప్రకారంగా వెళ్లే భాధ్యత కూడా ఉంది. రాజశేఖరరెడ్డిగారూ, Please listen. This is not the first time that you are saying something about the Chair. మీరు వినడం లేదు. ఇప్పటికయినా ఒక పార్టీనో, ఇంకెవరో రూల్ చేస్తున్నారు ఈ ఛెయిర్ పైన అనేది This is not correct. మీరు ఏదయినా ఉన్నట్లయితే, ప్రభుత్వాన్ని అడగండి, వారు క్లారిఫై చెయాలంటే చేస్తారు. అందుకని మీకు నోటీస్ మాత్రం స్పీకర్‌పైన, ఛెయిర్‌పైన ఎక్సిబిట్ చేయవద్దని చాలాసార్లు చెప్పాను. చాలా సార్లు చెప్పాను. మళ్లీ రీయిట్రేట్ చేస్తున్నాను........ It is not a fact.

( INTERRUPTIONS )

DR. Y.S. RAJASEKHAR REDDY: I only hope that the Chair will definitely protect the interests of all of us. Le the Chair be impartial. ..............

మేడమ్ స్పీకర్ః పదే పదే చెబుతున్నాను. .........

( అంతరాయం )

I will allow him to discuss. Now, let us go to second 304.

SRI J.C. DIWAKER REDDY: Madam Speaker, you cannot start an important subject after 1.30 p.m.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః అధ్యక్షా......

( INTERRUPTIONS )

MADAM SPEAKER: I will give you an opportunity. Let us go to second 304. .........

( INTERRUPTIONS )

How can you say like that. Please resume your seats.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఈ రోజు మొత్తం మన పరిస్థితిన రాష్ట్రంలోని ప్రతిఒక్కరూ చూస్తున్నారు. గడచిన రెండు గంటలుగా ఈ 304 జరుగుతూ ఉంటే, ఏదో ఒక విధంగా ప్రభుత్వ పక్షం ఇంతకుముందు జరుగుతున్న 304ని అదే విధంగా కంటిన్యూ చేయాలి రెండవ మా 304 అయిన నాఫ్తా బేజ్డ్ పవర్ ప్రాజెక్ట్‌లో అత్యధిక రేట్లు ఇస్తున్న దాని మీద ఉన్న చర్చకు పూర్తిగా సమయం లేకుండా చేయాలని చాలా గట్టిగా ప్రయత్నం చేశారు. తమరు అప్పుడ ఛెయిర్‌లో లేరు. వారంతా డెఫనెట్‌గా ప్రయత్నం చేశారు. మా గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు చాలా క్లియర్‌గా ఒకటిన్నర గంటల క్రితమే చెప్పారు. ఈ విధంగా ప్రయత్నం జరుగుతోంది. ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు ఏ మాత్రమూ సంబంధం లేని డిమాండ్స్‌కి జవాబు చెప్పే పద్ధతిలో జవాబు చెప్పడం జరిగింది. వారు వీలయినంతవరకూ ఎక్కువ టైమ్ తీసుకోవడానికి ప్రయత్నం చేశారు. సమయం చాలడం లేదని అదే పనిగా విప్........

మేడమ్ స్పీకర్ః దయచేసి కూర్చోండి, సెకండ్ 304.....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఇప్పుడు ఎలా వీలవుతుంది. ఒకటిన్నర అయ్యింది. ఈ రోజు కాదు....

మేడమ్ స్పీకర్ః నేను అలా చేస్తాను. వినండి ప్లీజ్...

( అంతరాయం)

అన్ని సంధర్భాలలోనూ మీరు చెప్పిందే నేను వినాలి నేను చెప్పింది లేదు అంటే ఎలా? మనం చాలా సంధర్భాలలో ఒకటిన్నర దాటిన తరువాత కూడా డిస్కస్ చేసాము. ఇప్పుడు సెకండ్ 304కి వెళదాము. ఇది చాలా ముఖ్యమయినదని లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ చెబుతున్నారు. లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ చెబుతున్నారు. ఈ సెకండ్ 304 చాలా ముఖ్యమయినది. నేనూ

కూర్చుంటాను, మనం డిస్కస్ చేద్దాము. మాట్లాడండి. రెండవ 304కి వెళదాము. మనం చాలా సంధర్భాలలో ఒకటిన్నర దాటాక కూడా మాట్లాడాము. మూడు, నాలుగు గంటల వరకూ కూర్చున్న సంధర్భాలు ఉన్నాయి....... రెండవ 304కి వెళదాము, మొదటి 304 అయిపోయింది.....

( అంతరాయం )

డా. ఎం .వి. మైసూరారెడ్డిః నేను ఫస్ట్ 304 జరిగేటప్పుడు రెండు సార్లు ఛెయిర్ దృష్టికి తీసుకువచ్చాను. 304కి చాలా సమయం కేటాయిస్తున్నారు, మాది సెకండ్ 304 ఉందని చెప్పాను. షుమారు 11.15, 11.30 కి ప్రారంభమయ్యింది. మీరు ఛెయిర్‌లో లేరు. 12 గంటలకు ముందే చెప్పాను. అప్పుడు మంత్రిగారు రిప్లయి కూడా డిమాండ్ మీద ఇస్తారని నేను అనడం జరిగింది. నా ప్రొటెస్ట్ క్లియర్‌గా చెప్పాను. అయినప్పటికీ.....

( అంతరాయం )

I am not yielding........మ.1.15 వరకూ కంటిన్యూ చేశారు. నిద్రపోతే కెమోరాలో పడతామనిచెప్పి చెవులు మూసుకుని కూర్చున్నాము. సబ్జక్ట్ వచ్చి ఇరిగేషన్. కానీ డిమాండ్స్ మీద చర్చ జరిగినట్లుగా చర్య జరిపారు. నేను మీ ఛెయిర్ మీద ఆస్పర్షన్స్ చేయను. నాకు హైఎస్ట్ రెస్పెక్ట్ ఉంది. ముఖ్యమంత్రిగారి నుండి ఆదేశాలు వచ్చిన తరువాత......

MADAM SPEAKER: No, it is not correct. Let us go to second 304, regarding irregularities in laying of state and national highway raods taken up with World Bank and NABARD funds.

(INTERRUPTIONS)

No, I will not allow anybody.

డా. ఎం .వి. మైసూరారెడ్డిః కరెక్ట్.. నేను లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారి ప్రక్కన కూర్చున్న తరువాత స్పీకర్‌గారికి సైగ చేశారు ఇక ముగించండని. అది తప్పయితే నేను రాజీనామా ఇచ్చి పోతాను.....

( అంతరాయం )

మళ్లీ ఆర్ అండ్ బి మినిస్టర్ వచ్చి ముగించమన్నారు. ఈ రోజు వాస్తవాలు మాట్లాడుకోవాలి. ఆర్ అండ్ బి మినిస్టర్ వచ్చి అప్పుడు ముగించమన్నారు. తరువాత సభ్యులు కూడా చాలించమన్నారు. కేవలం రెండవ 304కి సమయం కేటాయించకుండా చేశారు.

మేడమ్ స్పీకర్ః మీరు కూర్చోండి.

SRI Y. RAMAKRISHNUDU: ఫస్ట్ 304 జరిగేటప్పుడు మొట్టమొదటగా, రైజ్ చేసింది 12 గంటలకు నేను. ఈ 304 ఇలా కంటిన్యూ చేస్తే రెండవ 304 రాకుండా ఉంటుంది. అజెండాకి అనుకూలంగా అది పూర్తి చేయాలన్నాను. అప్పుడు ఛైర్‌లో డెప్యూటీ స్పీకర్ చంద్రశేఖరరావుగారు ఉన్నారు. ఇలా రైజ్ చేసిన తరువాత, మైసూరారెడ్డిగారు రైజ్ చేశారు. మనం రూల్ ప్రకారంగా ఉన్న అజెండాను పూర్తి చేసుకోవలసిన అవసరం ఉంది. ఒకే 304ని పట్టుకొని గంటల తరబడి మాట్లాడడం మంచిది

కాదు. 304లో పార్టీకి ఒక్కరినే మాట్లాడనివ్వండి. మిగతా వారాకి క్లారిఫికేషన్ ఇవ్వండని అన్నాను. పార్టీకి నలుగురైదుగురు 304లో మాట్లాడడం మంచి సాంప్రదాయం కాదంటే, నేను చెప్పిన స్టాండ్ మైసూరారెడ్డిగారు సపోర్ట్ చేశారు. మేము అడిగింది ఇది. 12 గంటల నుండి రెండవ 304 రావాలని పదే పదే అడుగుతున్నాము. మైసూరారెడ్డిగారు ఇక్కడికి వచ్చారు. సురేష్‌రెడ్డిగారు రెండవ 304 పోస్ట్‌పోన్‌మెంట్ గురించి అడగడం జరిగింది. మా లీడర్‌గారిని అడిగి నేను చెబుతానని అన్నాను. మైసూరారెడ్డిగారు నా పక్కనే కూర్చొని మాట్లాడేటప్పుడు, మా చీఫ్‌విప్ వచ్చి మా లీడర్ ఉన్నారు. 304 ఎట్టి పరిస్థితుల్లో అయినా తీసుకోవాలని చెప్పినదానికి , 304 పోస్ట్‌పోన్‌మెంట్ ఇష్టం లేదు. 304 ఈ రోజే తీసుకుందామనే కబురు ఛెయిర్‌కి పంపించడం జరిగింది. that is what had happened and that cannot be wrongly interpreted in a wrong way.

MADAM SPEAKER: Let us take up second 304.

DR. Y.S. RAJASHEKHAR REDDY: Madam Speaker, I am on a Point of Procedure and precedents. అప్పుడప్పుడూ ఒక సబ్జక్ట్ ఒకటిన్నరకన్నా ముందు జరుగుతూ ఉంటే తరువాత 2,3,4,5,6 గంటల వరకూ కంటిన్యూ అయిన పరిస్థితులు నేనూ చూశాను. ఈ హౌస్ నాకు కొత్త కాదు. గడచిన 23, 24 సంవత్సరాల పార్లమెంటరీ ప్రాక్టీసెస్ తెలిసినవాడిని. ఒకటిన్నర తరువాత ఇప్పుడు కొత్తగా సబ్జక్ట్ తీసుకునే ఆనవాయితీ ఉన్నదా?

( అంతరాయం )

మేము అడగలేదు. .....

MADAM SPEAKER: This is very important.

DR. Y.S. RAJASHEKHAR REDDY: We are not for it today. You please postpone it.

MADAM SPEAKER: Minister for Legislative Affairs, do you want to say anything because they want postponement of the subject.

మ. 1.40

SRI Y. RAKAMRISHNUDU: Madam Speaker, you kindly take the opinion of all the Floor Leaders.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, నిన్న మనం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశములో చర్చించాము.

మేడమ్ స్పీకర్ :- అక్కడ బాగానే ఉంటుంది. ఇక్కడికి వచ్చాకే సమస్య వస్తుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అక్కడ ఏమి డెసిషన్ తీసుకొన్నామో చెప్పనీయడం లేదు. 304 నిబంధన క్రింద గానీ, రూల్ 74 క్రిందగానీ, ఏమైనా అంశాలు ఉంటే, ఆ అంశాలపై చర్చ గం.12.30 ని.ల లోపు పూర్తి కాకపోతే, వాటిని పోస్ట్‌పోన్ చేసి మిగతా డిమాండ్స్ తీసుకోవాలని స్పష్టముగా అనుకొన్నాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ విషయంలో ఏది పడితే అది తీసుకువచ్చి కాలయాపన చేయవద్దని, 24 గంటల్లోపు ముఖ్యమైన అంశం ఏదైనా ఉంటే అది తీసుకోవాలని నా అభిప్రాయం గా చెప్పాను. అక్కడ మాట్లాడిన వాటిని యింప్లిమెంట్ చేయాల్సి ఉన్నా, సభలో చేయడం లేదు. కాబట్టి అధ్యక్ష స్థానము నుండి ఆ రకమైన రూలింగ్ వస్తే.....

మేడమ్ స్పీకర్ :- ప్రతిసారీ రూలింగ్ ఇవ్వాలంటే ఎట్లా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- రూలింగ్ ఇచ్చే సభని నడపాలన్నది నా కోరిక. మీరేదైనా నార్మ్స్ ఫిక్స్ చేయండి. భవిష్యత్ రోజుల్లోనైనా ఆ నార్మ్స్‌ని సభ్యులందరూ పాటించాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I request you to kindly postpone the subject which has given under the Rule 304, because in the BAC meeting, Sri P. Ashokgajapathi Raju said that he did not like to loose his afternoon's sleep. Therefore, please consider his request.

MADAM SPEAKER: No, he did not say like that.

SRI ASADUDDIN OWAISI: He has used the word "afternoon's siasta"

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇప్పటికే చాలా కాలయాపన జరిగింది. దీనిని ఇంకా కొనసాగించకుండా వాయిదా వేయాలని మా పార్టీ తరఫున చెపుతున్నాను. లేకపోతే, వర్కింగ్ లంచ్ ఏర్పాటు చేయండి. రాత్రి వరకు డిస్కస్ చేద్దాము.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, my siasta should not be a subject matter of this august House. మన దురదృష్టం అధ్యక్షా. ఈ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి మొత్తం రూల్స్‌లో ఏ ఇష్యూనైనా లేవనెత్తే అధికారము ఉన్నప్పటికీ, పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో ఎస్టాబ్లిష్ నార్మ్స్ ఉన్నప్పటికీ కూడా అవి పాటించకుండా, ప్రివలెజ్ ఇష్యూగా, నా నిద్రతో సహా ఇక్కడ లేవనెత్తడం బాధాకరంగా ఉంది. I have been a Legislator from the VI Assembly onwards. I have never found this type of behaviour. This type of behaviour is subverting the democratic processes totally. Even in to-day's agenda, if you look at, there are so many important subjects which have to be discussed. They can be discussed in a civilised way, in a responsive way and in ways which will be helpful to the people at large. అది జరగడం లేదు. జరిపించాలని ప్రయత్నం చేసే వారిపైన అభాండాలు వేయడం, తమరు విశాల హృదయముతో ఉన్నారు కాబట్టి, They are taking full advantage of it. తమరిపై ఆస్పర్షన్స్ చేయడం చాలా బాధాకరంగా ఉంది. Please give them enough sense to behave in a good manner.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, బి.ఎ.సి. లో అనుకొన్న మాటల ప్రకారంగా మనమందరం కట్టుబడి ఉండాలి. దాంట్లో అనుమానము లేదు. క్వశ్చన్ అవర్‌ని డ్రాగాన్ చేస్తున్నారు. ఆ విధంగా ఉన్న సబ్జక్ట్స్ అన్నీ డ్రాగాన్ చేస్తే, మెంబర్స్ ఇచ్చిన బిజినెస్, ప్రభుత్వ బిజినెస్ మూవ్ కాకుండా పోయే ప్రమాదము ఉంది. మనం మొత్తం ఎజండాను దృష్టిలో పెట్టుకొని, ఆ ఎజండా ప్రకారముగా సమయాన్ని కేటాయించుకొన్నట్లయితే అన్ని అంశాలను చర్చించవచ్చు. ఈ రోజు మొదటగా 304 నిబంధన క్రింద ఉన్న అంశాన్ని చర్చకు తీసుకొని మ. 1.30 గంటల వరకు చర్చించితే ఎట్లా ? ప్రతి అంశం పై నిర్ణీత సమయాన్ని కేటాయించుకొని డిస్కస్ చేయండి. It is left to the Chair to decide the issue.

MADAM SPEAKER: The second subject mentioned under the Rule 304 is postponed and the remaining subjects are also postponed.

Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on Friday, the 03rd March, 2001.

(The House then adjourned at 1.45 p.m. to meet again at 8.30 a.m. tomorrow i.e. on Friday, the 03rd March, 2001. )

-----